పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 41 | మంగళవారం 12-5-2026 | పేజీలు 12 | వెల 5/-

## నెల రోజులపాటు టీఆర్ఎస్ జెండా పండుగ: కవిత



**హైదరాబాద్, మే 11 : మీడియా టుడే**
తెలంగాణ రక్షణ సేన(టీఆర్ఎస్) పార్టీ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ఈ నెల 20 నుంచి జూన్ 20 వరకు నెల రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా 'జెండా పండుగ' నిర్వహించాలని పార్టీ శ్రేణులకు అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రాష్ట్ర రాజధానితోపాటు జిల్లా కేంద్రాలు, మండల, గ్రామస్థాయి వరకు ప్రతివార్డులో జెండాలు ఎగుర వేసి, పార్టీ ప్రకటించిన పాంచజన్య సిద్ధాంతాలను ప్రజలకు వివరించాలని ఆదేశించారు. రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు గడిచినా నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో తెలంగాణ మళ్లీ వంచనకు గురవుతోందని, వలస పాలన నాటి దుష్పరిణామాలను మళ్లీ ఎదుర్కొంటున్నామని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే తెలంగాణ పునర్నిర్మాణం కోసం తెలంగాణ రక్షణ సేన బాధ్యత తీసుకొని ఉద్యమిస్తుందని తెలిపారు. స్వరాష్ట్ర సాధనకు అవిశ్రాంతంగా ఉద్యమించిన మనమంతా కూడా ఇప్పుడు తెలంగాణ పునర్నిర్మాణం, సబ్బండ వర్గాల వికాసం కోసం మళ్లీ ఉద్యమించాల్సిన సమయం వచ్చిందన్నారు. అందులో భాగంగానే తెలంగాణ రక్షణ సేన జెండాను ప్రతి వాడకు, పార్టీ సిద్ధాంతాలను ప్రతి గడపకు తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

## కేసు విచారణ బాధ్యతలు రితిరాజ్‌కు



**హైదరాబాద్ సిటీ, మే 11 మీడియా టుడే**
కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసు విచారణకు సైబరాబాద్ సీపీ ఎం.రమేశ్ ఆదేశాలు జారీ చేశారు. డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశాల మేరకు విచారణ పర్యవేక్షణ బాధ్యతలను కూకట్‌పల్లి జోన్ డీసీపీ రితిరాజ్‌కు సైబరాబాద్ సీపీ అప్పగించారు. విచారణ పురోగతిని ప్రతిరోజూ తనకు నివేదించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీంతో డీసీపీ రితిరాజ్ వెంటనే రంగంలోకి దిగారు. సోమవారం సాయంత్రం పేట్‌బషీరాబాద్ పోల?సస్టేషన్‌కు చేరుకొని కేసు వివరాలు తెలుసుకున్నారు. బాధితురాలితో మరోసారి మాట్లాడతానని, ఆధారాలు సేకరించి చర్యలు తీసుకుంటామని అన్నారు. చట్టప్రకారం బాధితులకు ఎలాంటి న్యాయం చేయాలో చేస్తామని చెప్పారు.

# ఒత్తిడితో భారత్‌ను లొంగదీసుకోలేరు!

### ప్రపంచంలో ఆ శక్తి ఎవరికీ లేదు: ప్రధాని మోదీ

**1951 మే 11న సోమనాథ్ ఆలయ పునఃప్రతిష్ఠ**
**పోఖ్రాన్‌లో అణుపరీక్షలు జరిపిందీ మే 11నే**
**దేశానికే తొలి ప్రాధాన్యమని అప్పుడే చాటాం**
**సోమనాథ్ అమృత్ మహోత్సవ్‌లో మోదీ వెల్లడి**
**ఆలయంలో మహాపూజ, జలాభిషేకం**





**సోమనాథ్(గుజరాత్), మే 11: మీడియా టుడే**
ఒత్తిళ్లు తెచ్చి భారత్‌ను లొంగదీసుకునే శక్తి ప్రపంచంలో ఎవరికీ లేదని ప్రధాని మోదీ స్పష్టంచేశారు. అమెరికా ఎంత ఒత్తిడి తెచ్చినా.. వాజపేయి ప్రభుత్వ హయాంలో పోఖ్రాన్‌లో జరిపిన అణుపరీక్షల గురించి ఈ సందర్భంగా గుర్తుచేశారు. సోమనాథ్ ఆలయ పునరుద్ధరణ జరిగి 75 ఏళ్లయిన సందర్భంగా సోమవారం నిర్వహించిన సోమనాథ్ అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. జాతి ఆత్మగౌరవాన్ని కాదని.. బుజ్జగింపు రాజకీయాలకు ప్రాధాన్యమిచ్చే శక్తులు దేశంలో ఉన్నాయన్నారు. అయోధ్యలో రామాలయ నిర్మాణాన్ని ఇదే మనస్తత్వంతో వ్యతిరేకించారని ఆక్షేపించారు. '1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా.. 1951 మే 11న సోమనాథ్ ఆలయ ప్రాణప్రతిష్ఠ.. సిసలైన స్వాతంత్ర్యానికి ప్రతీకగా నిలిచింది. ఈ అమృత మహోత్సవ్ గతాన్ని నెమరువేసుకునే సందర్భం మాత్రమే కాదు.. వచ్చే వెయ్యేళ్ల వరకు భారత్‌కు స్ఫూర్తిగా నిలుస్తుంది. మే 11 ఎంతో కీలకమైన రోజు. 1951లో ఇదే రోజు సోమనాథ్ ఆలయ ప్రతిష్ఠ జరిగింది. మళ్లీ 1998లో ఇదే రోజున భారత్ అణుపరీక్షలు నిర్వహించింది. మన శాస్త్రవేత్తలు భారత సత్తా, సామర్థ్యాన్ని యావత్ ప్రపంచానికి చాటారని నాటి ప్రధాని వాజపేయి ప్రకటించారు. ప్రపంచవ్యాప్తంగా ప్రకంపనలు రేగాయి. పలు దేశాలు ఆగ్రహం వ్యక్తంచేశాయి. ఆంక్షలు, ఆర్థిక ఒత్తిళ్లతో భారత్‌ను ఒంటరిని చేసేందుకు అగ్రరాజ్యాలు ప్రయత్నించాయి. మన ఆర్థిక పురోగతికి అడ్డంకులు సృష్టించాయి. ఇలాంటి పరిస్థితులు వస్తే చాలా దేశాలు లొంగిపోతాయి. కానీ భారత్ దృఢంగా నిలిచింది. అంతర్జాతీయంగా ఒత్తిళ్లు వచ్చినా.. రెండ్రోజులకే అంటే మే 13న మరో రెండు అణు పరీక్షలు నిర్వహించింది. భారత రాజకీయ సంకల్పాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది' అని తెలిపారు. దేశానికే తొలి ప్రాధాన్యమని వాజపేయి నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం తేల్చిచెప్పిందన్నారు. పదే పదే దండయాత్రలతో సోమనాథ్ వైభవాన్ని తుడిచిపెట్టేయాలని దురాక్రమణదారులు భావించారని.. ఆలయాన్ని ఎన్ని సార్లు ధ్వంసం చేసినా పునర్నిర్మాణం జరిగిందని చెప్పారు. జాతి ఆత్మగౌరవానికి సంబంధించిన అంశాలనూ మన దేశంలో రాజకీయం చేస్తారని, సోమనాథ్ దీనికి నిదర్శనమని అన్నారు. ఈ ఆలయ నిర్మాణం కోసం సర్దార్ పటేల్, ప్రథమ రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్ అపారమైన కృషిచేశారని.. ప్రథమ ప్రధాని నెహ్రూ ఎంతో వ్యతిరేకించారని తెలిపారు. తొలుత ప్రధాని హెలిప్యాడ్ నుంచి వీర్ హమీర్‌జీ సర్కిల్ వరకు ఒకటిన్నర కిలోమీటర్లు రోడ్‌షోలో పాల్గొన్నారు. ప్రజలు జెండాలు ఊపుతూ నినాదాలు చేస్తూ స్వాగతం పలికారు. దారిపొడవునా పశ్చిమ బెంగాల్ సహా దేశంలోని వివిధ ప్రాంతాల కళాకారులు సంప్రదాయ నృత్యాలు ప్రదర్శించారు. తర్వాత ఆయన ఆలయంలో ప్రవేశించి మహాపూజ, శివలింగానికి జలాభిషేకం నిర్వహించారు. దేశంలోని వివిధ పుణ్యక్షేత్రాల నుంచి తీసుకొచ్చిన పవిత్ర జలాలను క్రేన్ ద్వారా ఆలయ శిఖరంపై చల్లుతూ జరిపిన కుంభాభిషేకాన్ని వీక్షించారు. గగనతలంలో భారత వాయుసేనకు చెందిన సూర్యకిరణ్ ఏరోబిక్స్ టీం 'ఎయిర్‌షో'ను సైతం తిలకించారు. సూర్యకిరణ్ యుద్ధవిమానాల నుంచి వదిలిన త్రివర్ణాల పొగ ఆకాశంలో భారత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించింది. ఆలయ ప్రతిష్ఠ జరిగి 75 ఏళ్లయిన సందర్భాన్ని పురస్కరించుకుని.. ప్రధాని ప్రత్యేక స్టాంపును కూడా విడుదల చేశారు. ఈ కార్యక్రమాల్లో గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, డిప్యూటీ సీఎం హర్ష్ సంఘవి సైతం పాల్గొన్నారు.

# కలవమంది కేంద్రంతోనే!


**మోదీ చెప్పింది రాష్ట్రాభివృద్ధి గురించే.. అందులో రాజకీయాలకు తావులేదు**
**వేరేగా అనుకుంటే అవగాహన లోపమే**
**బీజేపీ ప్రజల్ని విభజించి పాలించే పార్టీ**
**కలిసిరాకుంటే ఖతం చేయడం వారి విధానం**
**మోదీ.. గాలి తిని బతకమంటున్నారు**
**తెలంగాణలో గెలుస్తామని భ్రమ పడుతున్నారు**
**బీజేపీ తిరిగి రెండు సీట్ల పార్టీగా మారుతుంది**
**మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి**




**హైదరాబాద్, మే 11 మీడియా టుడే**
ప్రధాని నరేంద్ర మోదీ తనను కలవమని చెప్పింది కేంద్ర ప్రభుత్వంతో మాత్రమేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అది కూడా రాష్ట్ర అభివృద్ధి కోసమేనని తేల్చిచెప్పారు. దాన్ని వేరేవిధంగా అర్థం చేసుకున్నారంటే అది వారి అవగాహన లోపమని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు సహకరించాలని తాను కోరానని గుర్తు చేశారు. ప్రధాని కూడా అదే ఉద్దేశంతో స్పందిస్తూ, కేంద్రంతో కలవాలని ఆహ్వానించారని, అందులో ఎలాంటి రాజకీయాలకు తావులేదని స్పష్టం చేశారు. అభివృద్ధి ఒక్కరితోనే సాధ్యం కాదని, కేంద్రంతో కలిసి పని చేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్న భావనతోనే మోదీ అలా అన్నారని తెలిపారు. ఆదివారం హెచ్ఐసీసీలో ఏర్పాటు చేసింది అధికారిక కార్యక్రమం అని చెప్పారు. అభివృద్ధి-సంక్షేమంలో కేంద్రంతో కలిసి వెళ్లేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. సోమవారం రేవంత్‌రెడ్డి తన నివాసంలో మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. కేంద్రం నుంచి ఆశించిన స్థాయిలో సహకారం లేదని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన పలు ప్రాజెక్టులకు ఆమోదం రావడం లేదని చెప్పారు. గత పదేళ్లలో కేసీఆర్ కేంద్రాన్ని ఏమీ అడగలేదని, పైగా మీ నిధులు వద్దని, ప్రేమ చాలంటూ మెదక్ సభలో మోదీతో కేసీఆర్ అన్నారని గుర్తు చేశారు. దేశ ప్రజలు ఏడాది పాటు బంగారం కొనొద్దని, పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించాలని, విమానం ఎక్కొద్దంటూ మోదీ పిలుపునివ్వడాన్ని రేవంత్ తీవ్రంగా తప్పుబట్టారు. కేంద్రం వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి ప్రజలపై నిషేధం విధిస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్షోభం పీకల మీదకు వచ్చాక మోదీ ప్రజలకు పొదుపు మంత్రం ఉపదేశిస్తున్నారని మండిపడ్డారు. విదేశాంగ విధానంలో ప్రతిపక్షాల సూచనలను తీసుకోకుండా అహంకారంతో వ్యవహరించి దేశాన్ని సంక్షోభంలోకి నెట్టారన్నారు. తెలంగాణ ప్రజలను గాలి తిని గాల్లో బతకమని మోదీ చెప్పి వెళ్లారని ఎద్దేవా చేశారు. బీజేపీకి సంక్షోభాలు సృష్టించడమే తప్ప మేనేజ్ చేయడం చేతకాదన్నారు. రాహుల్‌గాంధీ గత ఆర్నెల్లుగా చెబుతున్న విషయాన్నే ఇప్పుడు కేంద్రం చెబుతోందని వ్యాఖ్యానించారు. ఈ ఏడాది నుంచి పాఠశాల దరఖాస్తుల్లో యాంటీ డ్రగ్ అనే కాలమ్ పెట్టామని రేవంత్ తెలిపారు. మూసీ మొదటి దశకు రూ.7,500కోట్లు అవసరమని తేలిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం రీజినల్ రింగు రోడ్డు దక్షిణభాగం, మెట్రో రెండో దశ సహా పలు అంశాలపై జాప్యం చేస్తోందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగం, మామునూరు విమానాశ్రయం, ఎలివేటెడ్ కారిడార్లకు రక్షణ శాఖ భూములు, మూసీకి ఏడీబీ నుంచి రుణం, బుల్లెట్ రైళ్లు లాంటి కొన్నింటినే ఇచ్చిందని తెలిపారు. అవి కూడా ఎప్పుడో రావాల్సినవని, గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఇన్నాళ్లు పెండింగ్‌లో పడ్డాయని చెప్పారు.

# ఏపీ పిలుస్తోంది..

**22 నెలల్లో 22 లక్షల కోట్ల పెట్టుబడులు: సీఎం చంద్రబాబు**
**ఇదే లక్ష్యంతో ప్రణాళికాబద్ధ కార్యాచరణ.. టెక్నాలజీ ఇంటిగ్రేటెడ్ సిటీగా అమరావతి**
**విశాఖకు గూగుల్.. త్వరలో రిలయన్స్ కూడా.. పెట్టుబడులతో ఆంధ్రప్రదేశ్‌కు రండి..**
**సీఐఐ సదస్సులో పారిశ్రామికవేత్తలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహ్వానం**



**న్యూఢిల్లీ, మే 11 మీడియా టుడే**
శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్, పారిశ్రామికవేత్తలను సాదరంగా ఆహ్వానిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. 2047 నాటికి ఏపీ రెండు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా మారేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. సోమవారం ఢిల్లీలో జరిగిన సీఐఐ వార్షిక వ్యాపార సదస్సులో సీఎం మాట్లాడారు. గడచిన 22 నెలల్లో రూ. 22 లక్షల కోట్ల పెట్టుబడులు, 24 లక్షల ఉద్యోగాలను తీసుకురాగలిగామన్నారు. భారత గ్రీన్ ఎనర్జీ లక్ష్యంలో భాగంగా 160 గిగావాట్లను ఏపీలోనే ఉత్పత్తి చేసేలా ప్రణాళికలు రచిస్తున్నామని తెలిపారు. "ప్రధానమంత్రి నరేంద్రమోదీ సారథ్యంలో భారతదేశంలో పురోగతి నిరాఘాటంగా, ఎవరూ అడ్డుకోని విధంగా సాగుతోంది. దేశానికి సరైన సమయంలో సరైన నాయకుడు లభించారు. ప్రస్తుత అంతర్జాతీయ సవాళ్లను ఎదుర్కోడానికి మోదీ హైదరాబాద్ లో సూచించిన కీలక చర్యలను అందరూ పాటించాలి. బంగారం కొనుగోళ్లను వాయిదా వేసుకోవడం, ఇంధనాన్ని పొదుపుగా వాడుకోవడం, పబ్లిక్ రవాణాను ఉపయోగించడం, ఇంటినుంచే పనిచేసే సంస్కృతిని అవలంబించడం, ఎరువుల వినియోగం తగ్గించడం వంటి చర్యల్ని మోదీ సూచించారు. విదేశీ నిల్వలను పటిష్ఠం చేసే ఆ సూచనలకు, ఆయన మిషన్‌కు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడవాలి. దీనివల్ల వనరులను కాపాడుకోవడమేగాక, స్వయం సమృద్ధిని సాధించగలం. మోదీ నేతృత్వంలో దేశం అగ్రస్థానానికి చేరుకోవడం, అంతర్జాతీయ శక్తిగా మారడం ఖాయం. ప్రతి సవాలునూ అవకాశంగా మార్చుకోవడమే ధ్యేయం. పరిశ్రమలు తమ విద్యుత్ ను తామే ఉత్పత్తి చేసుకోవాలి. ప్రతి కుటుంబం, ప్రతివారు బయటి వనరులపై ఇంధనం కోసం ఆధారపడడం తగ్గించాలి. యుద్ధంలో నేరుగా పాల్గొననివారు కూడా, దాని పర్యవసానాలను ఎదుర్కోవాల్సి వస్తోంది." అని తెలిపారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. "సీఐఐతో నాకు సుదీర్ఘ అనుబంధం ఉంది. సీఐఐ సహకారంతో నేను పెట్టుబడులను ఆకర్షించాను. దేశ ప్రయోజనాలు, రాష్ట్ర ప్రయోజనాలే నాకు ఎజెండా. పరిజ్ఞానం, టెక్నాలజీ, వేగం అనే అంశాలపైనే ప్రపంచ పోటీ నడుస్తోంది. క్వాంటం, ఏఐ, మ్యానుఫ్యాక్చరింగ్, ఇంటలిజెంట్ లాజిస్టిక్స్ రంగాలను అందిపుచ్చుకునేలా పనిచేస్తున్నాం. టెలికమ్ డీ రెగ్యులేషన్, ఓపెన్ స్కై విధానం, విద్యుత్ సంస్కరణలు, రహదారులు తదితర రంగాల్లో జరిగిన విప్లవాత్మక మార్పుల్లో భాగస్వామిని కావడం సంతోషంగా ఉంది." "దేశంలో సుస్థిరమైన ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయి. పశ్చిమబెంగాల్ లో కూడా మంచి ఫలితాలు లభించి సుస్థిర ప్రభుత్వం ఏర్పడింది. ఆ రాష్ట్రంలో గత కొంతకాలంగా అభివృద్ధి అనేది ఏమాత్రం జరగలేదు. గ్రీన్ ఎనర్జీ, బయోగ్యాస్, ఇథనాల్, ఈవీ, వికేంద్రీకృత ఇంధన వ్యవస్థలు ప్రస్తుతం మనకు అవసరం. మైక్రో గ్రిడ్ వ్యవస్థల ద్వారా విద్యుత్ పంపిణీ నష్టాలను ఎదుర్కొంటున్నాం. ఏపీలో 20 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం జరుగుతోంది. నేను 1990వ దశకంలో విద్యుత్ సంస్కరణలను ప్రవేశపెట్టి చెప్పుకొదగ్గ ఫలితాలు సాధించాను. అయితే దాని వల్ల రాజకీయంగా నష్టపోయి 2004లో ఓడిపోయాను." అని చంద్రబాబు వివరించారు. "భవిష్యత్ అవసరాల కోసం విద్యా సంస్థలు, ప్రభుత్వం, పారిశ్రామిక రంగం కలిసి కృషి చేయాలి. పరిశ్రమలకు అవసరమైన నిపుణులను విద్యాసంస్థలు అందించాలి. ప్ర భుత్వం పెట్టుబడులను ప్రోత్సహిస్తే, విద్యారంగం మానవ వనరులను అందిస్తుంది. ఉపాధికి అర్హత అనేది జాతీయ మిషన్‌గా మార్చుకోవాల్సిన అవసరం ఉంది. పరిశోధన, స్కిల్లింగ్, స్టార్టప్, మ్యానుఫ్యాక్చరింగ్, గవర్నెన్స్, ఇన్నొవేషన్ లాంటి సమీకృత విధానాలపైనే దేశాభివృద్ధి ఆధారపడి ఉంది." అని సీఎం చంద్రబాబు వివరించారు.

# అన్నాడీఎంకేలో సంక్షోభం..

**పళనిని శాసనసభా పక్షనేతగా ఎన్నుకున్న 17 మంది ఎమ్మెల్యేలు**
**వేలుమణికి మద్దతుగా 30 మంది**
**టీవీకేతో పొత్తుకు మణి వర్గం సిద్ధం**



**చెన్నై, మే 11: మీడియా టుడే**
తమిళనాడు ప్రతిపక్ష హోదా కూడా కోల్పోయిన అన్నాడీఎంకే పార్టీలో సంక్షోభం నెలకొంది. అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి, మాజీ సీఎం ఎడప్పాడి పళనిస్వామి ని శాసనసభా నేతగా ఎన్నుకుంటూ 17 మంది ఎమ్మెల్యేలు ప్రొటెం స్పీకర్ కరుప్ప య్యకు లేఖ రాశారు. అదేసమయంలో సీని యర్ నేత ఎస్పీ వేలుమణిని శాసనస భానేతగా, సీవీ షణ్ముగంను డిప్యూటీ ఫ్లోర్‌లీడర్‌గా ఎన్ను కుంటూ మరో 30 మంది ఎమ్మెల్యేలు సంత కాలు చేశారు. దీంతో అన్నాడీఎంకేలో చీలిక ఏర్పడడం ఖాయమని తెలుస్తోంది. అదేసమ యంలో చీలిక వర్గం అధికార టీవీకేకు మద్దతు ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. వాస్తవానికి ఎన్నికలకు ముందే పలువురు నేతలు బీజేపీతో పొత్తును వ్యతిరేకించి, టీవీకేతో పొత్తు పెట్టుకోవాలని ఈపీఎ?సకు చెప్పారు. అయితే, ఢిల్లీ నుంచి వచ్చిన ఒత్తిళ్లు, టీవీకే నుంచి ఎదురైన డిమాండ్ల నేపథ్యంలో ఈపీఎస్ బీజేపీతో పొత్తుకే మొగ్గు చూపారు. కానీ, ఇప్పుడు విజయ్ పార్టీ అధికారంలోకి రావడంతో అసమ్మతి ఎమ్మెల్యేలు ఎస్పీ వేలు మణి, సీవీ షణ్ముగం, సి. భాస్కర్ తదితరుల నేతృత్వంలో ఆదివారం రాత్రి భేటీ అయ్యారు. సోమవారం ఉదయం అసెంబ్లీకి ప్రత్యేకంగా వచ్చారు. అంతేకాదు, అన్నా డీఎంకే ఎమ్మెల్యేలతో కాకుండా వేరుగా కూర్చు న్నారు. ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసే ముందుగానీ, ఆ తర్వాత గానీ తమ అధినేత ఈపీఎస్ వైపు కనీసం కన్నెత్తి చూడలేదు. అదేసమయంలో వారంతా విజయ్‌కు నమస్క రించడం గమనార్హం. తర్వాత కొద్దిసేపటికి సోమవారం మధ్యాహ్నం 17 మంది అన్నాడీ ఎంకే ఎమ్మెల్యేలు తమ శాసనసభాపక్ష నేతగా ఈపీఎసను ఎన్నుకుంటున్నట్లు ప్రొటెం స్పీకర్‌కు లేఖ అందించారు. కానీ, సాయంత్రా నికి 30 మంది ఎమ్మెల్యేలు అన్నాడీఎంకే శాసనసభా పక్ష నేతగా ఎస్పీ వేలుమణిని, ఉపనేతగా సీవీ షణ్ముగంను ఎన్నుకున్నట్లు లేఖ అందించారు. 47 మంది ఎమ్మెల్యేలున్న అన్నాడీఎంకేలో 30 మంది తిరుగుబాటు చేస్తే వారిపై ఫిరాయింపుల చట్టం కింద చర్యలు తీసుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది.

# రేవంత్ రెడ్డి-బండి సంజయ్‌తో లాలూచీపడ్డాడు

**పిసిసి ఏం చేస్తుంది - మహేష్ గౌడ్ ఎందుకు స్పందించడం లేదు**

**కేంద్ర ప్రభుత్వ ఇంటిలిజెన్స్ విభాగం పూర్తిగా విఫలం**

**కుటుంబాన్ని క్రమశిక్షణలో పెట్టని వాళ్లు.. దేశాన్ని క్రమశిక్షణలో ఎలా పెడతారు**

**రాజకీయ నాయకుల జీవితం తెరిచిన పుస్తకంలో ఉండాలి**

**బాధిత బాలికకు బిఆర్ఎస్ అండగా ఉంటుంది**

**మైనర్ బాలికపై హనీ ట్రాప్ ఎలా పెడతారు**



**జగిత్యాల మీడియా టుడే- మే11**

.జగిత్యాల పట్టణంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మైనర్ బాలికపై అత్యాచారం చేసిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ ను వెంటనే అరెస్ట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందో తెలియడం లేదని అన్నారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద హోమ్ శాఖ ఉంది..రాష్ట్రంలో శాంతిభద్రతలు పర్యవేక్షించాల్సిన బాధ్యత హోం శాఖ మంత్రి కి ఉంటుందిబండి భగీరథ చేసిన నేరాలకు 20 సంవత్సరాల శిక్ష ఉంది..ఆయన ఏబీవీపీకి కి అనుబంధం గా పని చేస్తున్నాడో లేదో బండి సంజయ్ చెప్పాలి..బండి సంజయ్ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి గా శాంతి భద్రత లు ఏవిధముగా గా ఉన్నాయి కేంద్రానికి నివేదించి అవసరం అయితే.. రాష్ట్రపతి పాలన విధించాలని సూచించాలి.. కానీ ఇక్కడ ముఖ్యమంత్రి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి ఇద్దరు కుమ్మక్కయ్యారు..నేరస్తుల పై చట్టపరం గా చర్యలు తీసుకోవాలి అని కేంద్ర ప్రభుత్వం కు నివేదించలేదు.ఆయన మంత్రి పదవి కి అనర్హుడు వెంటనే బండి సంజయ్ రాజీనామా చేయాలి.మోడీ కిడ్నాప్ కు 10 సంవత్సరాల శిక్ష గా చట్టం లో చేర్పించారు..క్రమశిక్షణ గల కార్యకర్తగా ఎదిగి వచ్చిన అంటున్న బండి సంజయ్ కుటుంబం లో క్రమశికలేదు.. దేశానికి ఏం చేస్తావ్..కేంద్ర ప్రభుత్వం భేటీ బచావో భేటీ పడవో అని అంటె ఇదేనా..ఒక ఆడబిడ్డ కు జరిగిన అన్యాయం పై చెప్పుకోవడానికి సాహసించరు..బండి సంజయ్ నీకు నైతికత ఉంటే రాజీనామా చేయు..నీ కొడుకు తెలిసి చేసిన తెలియక చేసిన నేరం అవుతుంది..పెట్ బషీరాబాద్ పోలీసులు నమోదు అయిన కేసు పై చర్యలు చేపట్టాలి...పోలీస్ అధికారులు ఎందుకు చర్యలు..ఉన్నది మాట్లాడితే బండి సంజయ్ కరీంనగర్ ఎమ్మెల్యే నివాసం పై దాడి చేయించారు..రేవంత్ - బండి సంజయ్ లది ఫెవికాల్ బంధం..రేవంత్ లాలూచీ పడితే పడొచ్చు..కానీ పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ ఎం చేస్తున్నది...సోనియా గాంధీ నాయకత్వంలో పనిచేస్తున్నామంటారుప్రియాంక గాంధీ నీ ఆదర్శం గా తీసుకొనే ఎఐసిసిపిసిసినీఎఐసిసి ఎందుకు ప్రశ్నిస్తలేదు...ఈ విషయం పై.కాంగ్రెస్ కేంద్రం లో బీజేపీ పై పోరాడితే...మైనర్ బాలిక పై హానీ ట్రాప్ నేరం ఎలా పెడతారుమోడీ మీ ప్రభుత్వం, మీ కేంద్ర ఇంటలిజెన్స్ ఎం చేస్తుంది..మంత్రి కుమారుణ్ణి రక్షించే విధంగా గా కాకుండా అడ్డబిడ్డా కు న్యాయం చేసేవిధం గా ఉండాలి..ప్రజాక్షేత్రంలో ఉన్నవారు ఆదర్శవంతం గా ఉన్నది.సెక్షన్ 87దీచీూ కింద కేసు నమోదు చేయాలి...ఒక్కపుడు కరీంనగర్ ఉద్యమలకు కేంద్రం..ఇప్పుడు నేరాలకు నిలయం.అని అన్నారు.. విలేకరుల సమావేశంలో జిల్లా బి ఆర్ ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జడ్పీ మాజీ చైర్ పర్సన్ దావా వసంత, హరిచరణ్ రావు, శీలం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# మెదక్‌లో కేంద్రీయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలి

**పట్టణంలో పలు సమస్యలను పరిష్కరించండి - మెదక్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు కొండల్ రెడ్డి**



**మెదక్ జిల్లా (మీడియా టుడే మే 11**

మెదక్ లో కేంద్రీయ విద్యాలయాన్ని ప్రారంభించాలని ఈ విద్యాలయం ద్వారా నిరుపేద విద్యార్థులకు సీబీసీ సిలబస్ తోపాటు మంచి విద్యను అందించాలని అలాగే మెదక్ పట్టణంలో వివిధ సమస్యల ను పరిష్కరించాలని కోరుతూ మెదక్ సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణిలో కలెక్టర్ ప్రతిమ సింగ్ కు వినతి పత్రములు సమర్పించడం జరిగిందని మెదక్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు కొండల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ లో కేంద్రీయ విద్యాలయ పాఠశాలను ప్రారంభించాలని, స్టేడియంలో తాగునీటి సౌకర్యం, మూత్రశాలలను ఏర్పాటు చేయాలని, మెదక్ పట్టణంలో డిగ్రీ కళాశాల, ధ్యాన్ చంద్ చౌరస్తా, చిల్డ్రన్స్ పార్క్ , నర్సాపూర్ చౌరస్తా , మెడికల్ కళాశాల , మాత శిశు సంరక్షణ కేంద్రాల వద్ద బస్ షెల్టర్లను నిర్మించాలని మరియు మెదక్ పట్టణంలో గల మల్లెం చెరువు, గో సముద్రం, పిట్లం చెరువు ఎఫ్ టి ఎల్ ను నిర్ధారించి ఆక్రమణలను తొలగించాలని, రాయిన్ పల్లి చెరువు నుండి మెదక్ పట్టణంలో గల చెరువులకు వచ్చే నీటిపారుదల కాలువలకు సిమెంట్ లైనింగ్ చేయాలని, కాళేశ్వరం లో భాగంగా శంకరంపేట మండలంలోని కాలువలను పూర్తి చేసి చెరువులను నింపేటటువంటి ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ కి తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ సిటిజన్ ఫోరం సభ్యులు పి.డీ. ఆనందం, బాలేష్ గౌడ్ ,కానుగు రాజశేఖర్ , రామ్ కిషన్, డి. జీవరత్నములు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- సంగారెడ్డి రూరల్ ఎస్సై మధుసూదన్ రెడ్డి**

**సంగారెడ్డి, మే 11:**

జిల్లాలో ఇటీవల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని మధుసూదన్ రెడ్డి సూచించారు. సంగారెడ్డి పరిధిలో రహదారులపై భద్రతా చర్యలను కఠినంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కార్లు మరియు ఇతర నాలుగు చక్రాల వాహనాలు నడిపేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవడం తప్పనిసరి అని చెప్పారు. ముఖ్యంగా యువత అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ఇది కుటుంబాలకు తీరని నష్టం కలిగిస్తున్నదని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సిగ్నల్స్‌ను పట్టించుకోకపోవడం వంటి నిర్లక్ష్యపు చర్యలు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా గుర్తించామని తెలిపారు. రాత్రి వేళల్లో వాహనాలు నడిపేటప్పుడు హెడ్‌లైట్లు సరిగ్గా ఉపయోగించడం, ఓవర్‌టేక్ చేసే సమయంలో జాగ్రత్తలు పాటించడం అత్యంత అవసరమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ట్రాక్టర్లు, ఆటోలు, లోడింగ్ వాహనాలు అధికంగా ప్రయాణిస్తున్న నేపథ్యంలో డ్రైవర్లు రహదారిపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పాదచారులు కూడా జీబ్రా క్రాసింగ్‌లను ఉపయోగించి రహదారి దాటాలని, చిన్నారులు మరియు వృద్ధుల భద్రతపై కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటామని, జరిమానాలు విధించడంతో పాటు అవసరమైతే కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రజల సహకారంతోనే రోడ్డు ప్రమాదాలను తగ్గించగలమని, "సేఫ్టీ ఫస్ట్" అనే భావన ప్రతి ఒక్కరిలో పెంపొందాలని తెలిపారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజలు పోలీసులకు సహకరించి సురక్షితమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఎస్సై మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట**



**భద్రాచలం, మే 11( మీడియా టుడే):** డివిజన్ పరిధిలోని మండలాల ప్రజల సౌకర్యార్థం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట అధికారులను ఆదేశించారు.సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారుల సమక్షంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపిస్తూ అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజావాణిలో ముఖ్యంగా రెవెన్యూ సమస్యలు, పింఛన్లు, వివిధ సంక్షేమ పథకాలు మరియు ఇతర ప్రజా సమస్యలపై వినతిపత్రాలు అందినట్లు తెలిపారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తును పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేసి సంబంధిత డివిజన్ అధికారులకు పంపిస్తున్నామని పేర్కొన్నారు.ప్రతి ఫిర్యాదుపై శాఖాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ నిర్వహించి నిర్ణీత గడువులో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి పెండింగ్‌లు లేకుండా చూడాలని సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, ఇన్చార్జి ఎంపీడీవో శ్రీనివాస్, డీఏవో రాజేంద్రనాథ్, భద్రాచలం డివిజన్ పరిధిలోని వివిధ శాఖల డివిజనల్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాలిసెట్-2026కు సర్వం సిద్ధం

**పరీక్షకు గంట ముందే కేంద్రాలకు చేరుకోవాలి**

**- కోఆర్డినేటర్ డా. జాన్ మిల్టన్**

**భద్రాచలం, మే 11( మీడియా టుడే):**

పాలిసెట్ 2026 ఈనెల 13వ తేదీన నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ భద్రాచలం ప్రిన్సిపాల్, కో ఆర్డినేటర్ డా.. కే జాన్ మిల్టన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నందు రెండు సెంటర్లలో 746 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు.ఈ కేంద్రాలకు ఒక గంట ముందుగానే అభ్యర్థులు చేరుకోవాల్సిందిగా సూచించారు.ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 నిమిషాల వరకు పరీక్ష నిర్వహించబడుతుందని,10 గంటల నుంచి సెంటర్ లోకి అనుమతి ఇస్తామని, పరీక్ష సమయానికి ఒక్క నిమిషం ఆలస్యమైన సెంటర్ లోనికి



అనుమతి ఉండదని స్పష్టం చేశారు. హాల్ టికెట్, హెచ్. బి. పెన్సిల్, బ్లాక్/ బ్లూ బాల్ పాయింట్ పెన్ మాత్రమే అనుమతించబడుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి క్యాలిక్యులేటర్, వాచ్, మొబైల్స్, పర్సులు,షూస్, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించేది లేదని చెప్పారు. హాల్ టికెట్ పై ఫోటోలు స్పష్టంగా లేని అభ్యర్థులు తమ వెంట పాస్ ఫొటో, ఆధార్ కార్డును తెచ్చుకోవాలని, వారి వివరాలను ముందుగానే నమోదు చేసుకొని తమ ఫోటోలను ధ్రువీకరించుకోవాలని ఆయన తెలిపారు.

# చిన్నారుల ముఖాల్లో చిరునవ్వులు

**సంగారెడ్డిలో 50 మంది పిల్లలకు జగ్గారెడ్డి సైకిళ్ల పంపిణీ**

**ఇప్పటికే 320 సైకిళ్లు పంపిణీ పూర్తి.. మరో 600కు ఏర్పాట్లు**



**సంగారెడ్డిజిల్లా, మీడియా టుడే ప్రతినిధి:మే 11.**

జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని చిన్నారులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతోంది. సోమవారం 50 మంది చిన్నారులకు సైకిళ్లు అందజేశారు. సైకిళ్లు అందుకున్న చిన్నారులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. వేసవి సెలవుల్లో పిల్లలు ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. అధిక ఎండలో సైకిళ్లు తొక్కకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తమ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకున్న చిన్నారులకు విడతల వారీగా సైకిళ్ల పంపిణీ కొనసాగుతుందని తెలిపారు.ఇప్పటికే 320 సైకిళ్ల పంపిణీ పూర్తయిందని, మరో 600 సైకిళ్ల పంపిణీకి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జార్జ్, చిద్రుప్ప రఘు గౌడ్, కూన సంతోష్, కిరణ్ గౌడ్, మహేష్ ముదిరాజ్, శ్రీకాంత్ గౌడ్, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ పాత పోస్ట్ ఆఫీస్ స్థలంలో భవన నిర్మాణం చేపట్టాలి

**పోస్ట్ ఆఫీస్ భవన నిర్మాణ సాధన కమిటీ విజ్ఞాపన**



**కోదాడ, మే 11 (మీడియా టుడే)-:** కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని పాత పోస్ట్ ఆఫీస్ స్థలంలో కొత్త పోస్ట్ ఆఫీస్ భవన నిర్మాణం చేయాలని పోస్ట్ ఆఫీస్ భవన నిర్మాణ సాధన కమిటీ కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి గారికి విజ్ఞాపన పత్రం అందజేశారు. ఇట్టి విషయంపై ఎమ్మెల్యే గారు స్పందిస్తూ ఆ స్థలంలో పోస్ట్ ఆఫీస్ భవననిర్మాణం జరిగేటట్టు చూస్తానని తెలియజేశారు. విజ్ఞాపన పత్రం అందజేసిన వారిలో ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, సాధన కమిటీ కన్వీనర్ గంధం బంగారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ రెడ్డి, సాధన కమిటీ సభ్యులు రాయపూడి చిన్ని , ముత్తవరపు రామా రావు, కుదరవెల్లి బసవయ్య, ఉప్పగండ్ల సరోజ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వినతులు స్వీకరించిన ఎస్పీ

**ఫిర్యాదులకు త్వరితగతిన పరిష్కారం చూపాలి**

**బాధితులకు న్యాయం చేయడమే పోలీసుల లక్ష్యం**

**ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్**



**మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 11**

మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్‌కు వినిపించారు. ఈ సందర్భంగా ప్రతి ఫిర్యాదుదారునితో ఎస్పీ స్వయంగా మాట్లాడి సమస్యల వివరాలు తెలుసుకున్నారు. అందిన ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత సీఐలు, ఎస్ఐలకు ఆదేశాలు జారీ చేశారు. కొన్ని ఫిర్యాదులపై సంబంధిత ఎస్‌హెచ్‌వోలతో ఫోన్‌లో మాట్లాడి వేగంగా స్పందించాలని సూచించారు.ప్రజలకు న్యాయం చేయడంలో పోలీస్ శాఖ ఎప్పుడూ ముందుంటుందని ఎస్పీ తెలిపారు. ఎలాంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలని సూచించారు. చట్ట ప్రకారం ప్రతి ఫిర్యాదును పరిశీలించి బాధితులకు న్యాయం అందిస్తామని పేర్కొన్నారు.ప్రజావాణి కార్యక్రమం ద్వారా అనేక సమస్యలు పరిష్కారమవుతున్నాయని, ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం పెరుగుతోందని ఎస్పీ తెలిపారు.

# తాత్కాలిక చైర్మన్‌గా శ్రీమతి నాగిరెడ్డి సంధ్య లింగారెడ్డి



**నడిగూడెం, మే 11(మీడియా టుడే):-** కాగిత రామ చంద్రపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రస్తుత చైర్మన్ శ్రీ గోసుల రాజేష్ చెన్నకేశవపురం గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలిచినందున శ్రీమతి నాగిరెడ్డి సంధ్య లింగారెడ్డి తాత్కాలిక చైర్మన్గ గా నియమించడం జరిగినది ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు తుమ్మేటి వెంకటరామిరెడ్డి , గార్లపాటి చంద్రశేఖర్ రెడ్డి , బందారపు మల్లికార్జున , శ్రీమతి మొగలి ఎల్లమ్మ, రణబోతు విశ్వనాథ్ రెడ్డి , గార్లపాటి కమల్ రెడ్డి మేకల గోవర్ధన్, ఆన్ తోటి కృపా బాయ్ ములుగురి గురవయ్య మరియు సంఘ కార్యదర్శి చిట్టిమల శ్రీనివాసరావు సంఘ సిబ్బంది పాల్గొన జరిగినది

# డ్రైనేజీలపై నిర్మించిన అక్రమ కట్టడాలను తొలిగించాలని తీర్మానం

**నడిగూడెం,మే 11( మీడియా టుడే);-**



రామాపురంలో డ్రైనేజీలపై నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించాలని గ్రామ పాలకవర్గం నిర్ణయించింది. సోమవారం సర్పంచ్ వెంకట రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేసినట్లు పంచాయతీ కార్యదర్శి నర్సింహారావు వెల్లడించారు. మురుగునీటి పారుదలకు ఆటంకం కలిగించే నిర్మాణాలను తక్షణమే తొలగిస్తామన్నారు. గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ సమావేశం లో ఉప సర్పంచ్ నాగార్జున, వార్డు మెంబెర్స్ శ్రీను, వీరభద్రం వంశీ, గోపి, దీపిక, లింగమ్మ, తదితరులు పాల్గొన్నారు

# సౌరశక్తితో వ్యవసాయం చేస్తూ ఖర్చులను తగ్గించుకోని

### అదనంగా ఆదాయం పొందవచ్చు - ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి



**కుల్కచర్ల, మే11(మీడియా టుడే)**

సౌరశక్తితో వ్యవసాయం చేస్తూ ఖర్చులను తగ్గించుకోనిఅదనంగా ఆదాయం పొందవచ్చు అని పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు మండల పరిధిలోని కామునిపల్లి గ్రామంలో పిఎమ్ - కె యు ఎస్ ఎమ్ (ప్రధానమంత్రి కిసాన్ ఊర్జా సురక్ష ఏవం ఉత్థాన్ మహాభియాన్)పథకం కింద కొకట్ వెంకట్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో రూ.7.50 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మి సోలార్ పవర్ ప్లాంట్‌ను నాయకులు,ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. రైతులకు విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నాయని తెలిపారు. పిఎమ్ - కె యు ఎస్ ఎమ్ పథకం ద్వారా రైతులు సౌరశక్తిని వినియోగించుకొని వ్యవసాయ ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు అదనపు ఆదాయం కూడా పొందే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదు దారుల నుండి 06 ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా**

ఈ రోజు నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ డా.సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ప్రజావాణి కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరిం చాల్సిందిగా సంబందిత అధికారులకు సూచనలు చేశారు. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి వచ్చిన 06 అర్జీలలో భూమికి సంబంధించిన అర్జీలు 01, తగు న్యాయం సంబంధించిన అర్జీలు 05 స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ మరియు సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని తెలియపరిచి పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ సేవల్ని వినియోగించుకుంటూ,వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ తెలియజేశారు.

## విద్యార్థినుల భవిష్యత్తుకు మెరుగైన వసతులు కల్పిస్తాం

### కలెక్టర్ కె హరిత




**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే11( మీడియా టుడే )**

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతులకు కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ కె హరిత అన్నారు సోమవారం రెబ్బెన మండలంలోని గంగాపూర్ గ్రామంలోని కస్తూరి గాంధీ బాలికల విద్యాల యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా విద్యా వారోత్సవలలో భాగంగా ఏర్పాటు చేసిన అదనపు తరగతుల గదుల నిర్మాణనికి బాలికలకు ప్రత్యేక టాయిలెట్లు నిర్మాణం పనులను ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మితో కలిసి కలెక్టర్ కె హరిత భూమి పూజ నిర్వహించారు అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమములో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు అందరికీ విద్యను అందించడం మే ప్రధాన కర్తవ్యమని అన్నారు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యనుగుణంగా అదనపు తరగతీ గదుల నిర్మాణనికి చర్యలు తీసుకుంటూన్నమన్నారు నీతి అయోగ్ ఆద్వర్యములో కేంద్ర ప్రభుత్వం ప్రతి పాఠశాలలో బాలికల కొరకు ప్రత్యేక టాయిలెట్ గదుల నిర్మాణం చేపట్టడనికి చర్యలు తీసుకుంటున్నామన్నారు సి ఎస్ ఆర్ , ఉపాధి హామీ, సర్వ శిక్ష అభియాన్ నిధులతో జిల్లాలోని ప్రతి పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు పాఠశాలలో సరైన స్థలం లేనిచోట ప్రి పాబ్రిక్ టాయిలెట్ గదులను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు కస్తూరి గాంధీ భాలిక విద్యాలయంలో విద్యార్థినిలకు వేసవి శిబిరాలను ఏర్పాటు చేయడం ద్వారా క్రీడలు డ్రాయింగ్ చిత్రలేఖనం వంటి వాటిపై శిక్షణ ద్వారా మేలుకువలు సాధించవచ్చు అన్నారు పదవ తరగతి, ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు కోచింగ్ వసతులను కల్పించడం జరిగిందన్నారు విద్యార్థలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఎమ్మెల్యే కోవా లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో చదివి విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు అనంతరం మండలంలోని తుంగేడ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రి పాబ్రిక్ టాయిలెట్ గదిని ప్రారంభించారు అనంతరం సర్పంచ్ తో ఎన్నికైనతరం గ్రామంలో ఏం పనులు చేపట్టారని సమస్యలను అడిగి తెలుసుకున్నారు గ్రామానికి తన వంతు కృషి చేస్తానని కలెక్టర్ పేర్కొన్నారు ఈ కార్యక్రములో సర్పంచులు పిఎసిఎస్ అధ్యక్షులు కర్నాథం సంజీవ్ తాసిల్దార్ సూర్యప్రకాష్ ఎంపీడీవో శంకరమ్మ ఉపాధ్యక్షులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# రోడ్లపై ధాన్యం ఆరబోస్తే కఠిన చర్యలు

### ప్రమాదాలకు కారణమైతే కేసులు తప్పవు

### రైతులు నిర్దిష్ట కల్లాల్లోనే ధాన్యం ఆరబోసుకోవాలి:- ఎస్పీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే ప్రతినిధి,మే 11.**


పరితోష్ పంకాజ్ రహదారులపై ధాన్యం ఆరబోయడం వల్ల ఘోర రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ హెచ్చరించారు. రోడ్లపైనే ధాన్యం ఆరబోసి ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.జిల్లా పోలీస్ కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో కొంతమంది రైతులు, వ్యాపారులు రహదారులపైనే ధాన్యం ఆరబోస్తుండటంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో రోడ్లపై ఆరబోసిన ధాన్యం కనిపించక వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉందన్నారు.రోడ్లపై ధాన్యం ఆరబోయడం వల్ల వాహనాల రాకపోకలకు అంతరాయం కలగడమే కాకుండా ప్రజల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతోం దన్నారు. ఈ నేపథ్యంలో రహదారులపై ధాన్యం ఆరబోసి ప్రమాదాలకు కారణమయ్యే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతులు తమ ధాన్యాన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన నిర్దిష్ట కల్లాల్లో లేదా వ్యవసాయ శాఖ సూచించిన ప్రదేశాల్లోనే ఆరబోసుకోవాలని సూచించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎస్పీ కోరారు.

# బండి సంజయ్‌ని కేంద్ర మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి

### నిందుతుని వెంటనే అరెస్టు చేయాలి - మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి డిమాండ్

**మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 11**

బండి సంజయ్ కుమారునిపై కేసు నమోదై 72 గంటలు గడుస్తున్నా నిందితున్ని అరెస్ట్ చేయకపోగా కనీసం విచారణ చేయకపోవడం దుర్మార్గం అని,నిందితుడి తండ్రితో ప్రధానమంత్రి అధికారిక కార్యక్రమంలో వేదిక పంచుకుని ప్రజలకు, బాధితులకు ఏం సందేశం ఇచ్చినట్లు అని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి.బండి సంజయ్ అమాయకుడు అయితే వ్యవస్థలను ఎవరు మేనేజ్ చేస్తున్నారు అని అన్నారు.ఎవరైనా సామాన్యులు ఈ కేసులో ఇరుక్కుంటే పోలీసులు ఇలాగే వ్యవహరిస్తారా ?హోంమంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న కేంద్ర మంత్రి కుమారుడిని అరెస్ట్ చేయమని చెప్పకుండా మీనమేషాలు ఎందుకు లెక్కిస్తున్నాడు? ఇచ్చిన హామీలను అమలుచేయాలని సోషల్ మీడియాలో పోస్టులు పెడితే బీఆర్ఎస్ నేతల మీద అక్రమ కేసులు పెట్టి, బెయిలు రాకుండా జైల్లో నిర్బంధిస్తున్నారు,మరి కేంద్ర మంత్రి కొడుకు మీద పోక్సో కేసు నమోదు అయినా తదుపరి విచారణ ఎందుకు చేయడం లేదు అని అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు బీజేపీ అధిష్టానానికి, బీజేపీ ఎంపీలు, మంత్రులు కాంగ్రెస్ సర్కారుకు లొంగి పోయారు .భేటీ బచావ్ అన్నది నినాదాలకే పరిమితం అయింది. బేటా బచావ్ అని బండి సంజయ్ బీజేపీ అధిష్టానానికి, రేవంత్ రెడ్డికి లొంగి పోయాడు.బండి సంజయ్ కుమారుడిని వెంటనే అరెస్టు చేయాలిబాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలని బండి సంజయ్ ని వెంటనే మంత్రి పదవి నుండి తొలగించాలని, బండి సంజయ్ కుమారుడి మీద నమోదైన పోక్సో కేసులో నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని సోమవారం నాడు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.



# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### కలెక్టర్ కె హరిత



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే11( మీడియా టుడే )**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ కె హరిత అన్నారు సోమవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదా యంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మట్ , ఎం. డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణుతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమములో వచ్చే ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు గత ప్రజావాణిలో అందిన దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం దరఖాస్తు దారుల నుండి అర్జీలు స్వీకరించారు కౌటాల మండలం ముత్యంపేట్ గ్రామానికి చెందిన రౌతు మనీషా తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని దరఖాస్తు సమర్పించారు దహెగాం మండలం బోర్లకుంటా గ్రామానికి చెందిన జుమ్మిడి శంకరమ్మ తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు గురించి దరఖాస్తు సమర్పించారు జిల్లా కేంద్రాములోని బజార్ వాడికి చెందిన వేముల మంజుల తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరి గురించి ధరఖాస్తు వాంకిడి మండలం వెల్గి గ్రామానికి చెందిన జుగ్నక బాదిరావు తనకు జీవనోపాధి కోసం ఆర్థిక చేయూత అందించగలరని దరఖాస్తు ఆసిఫాబాద్ మండలం సాలెగూడ గ్రామానికి చెందిన లోహాట్ పరాస్ తనకు ఉన్నత చదువుల కొరకు కుల ధృవీకరణ పత్రం జారీ చేయాలని దరఖాస్తు సమర్పించారు సిర్పూర్(టి) మండలం వేంపల్లి గ్రామానికి చెందిన కార్ సోర్వే అంజి తనకు కుల ధృవీకరణ పత్రం జారీ చేయాలని దరఖాస్తు సమర్పించారు. జిల్లా కేంద్రంలోని పైకాజి నగర్ కాలనీకి చెందిన పలువురు తమ కాలనీ సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించారుఈ ప్రజావాణి కార్యక్రమములో జిల్లా అధికారులు, అర్జిదారులు పాల్గొన్నారు.

# హెచ్‌విపి వాక్సిన్‌పై అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 11**

హెచ్‌విపి వాక్సిన్‌పై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్లో హెచ్ వి పి వాక్సిన్ పై, ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలపై, సి ఎస్ ఆర్ నిధులపై, ఉపాధి హామీ పథకం, జనగణన పై, సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని 14 నుంచి 15 మధ్య వయస్సు గల బాలికలందరికి హెచ్ వి పి వ్యాక్సిన్ ఇచ్చేలా ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. వ్యాక్సిన్ పై ముందుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, వ్యాక్సిన్ వల్ల ఉపయోగాలను వివరించాలన్నారు. ఈనెల 13 నుంచి 21 వరకు జరిగే ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. విద్యార్థులు పరీక్షలను ప్రశాంత వాతావరణంలో రాయడానికి కావలసిన ఏర్పాట్లు అన్ని పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. పరిశ్రమలు సి ఎస్ ఆర్ నిధులను సమాజ హితం కోసం అందించాలని పిలుపునిచ్చారు. ఐటిఐ, డిప్లమా, పాలిటెక్నిక్ విద్యార్థులు నేషనల్ అప్రెంటిషిప్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఉపాధి హామీ కార్మికుల సంఖ్యను మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. జాబు కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి వందరోజుల పని కల్పించి ఉపాధి కల్పించాలన్నారు. జనగణన లో ప్రజలందరి భాగస్వామ్యం చేయాల న్నారు. ఈరోజు నుంచి హౌస్ లిస్టింగ్ ప్రక్రియ ప్రారం భమైందని, దానిని సక్రమంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ , జెడ్పిసిఓ ఎల్లయ్య, డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్, జిల్లా వైద్యాధి కారి శ్రీరామ్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారిని మాధురి, మెడికల్ సూపరింటెంట్ సునీత దేవి, డి సి హెచ్ శివ దయాల్, తదితరులు పాల్గొన్నారు.




# ఎండాకాలం మండుతున్న చికెన్ ధరలు!





**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే ప్రతినిధి :-మే 11.**

చికెన్ ధరలు రోజు రోజుకు ప్రియం అవుతున్నాయి, వారం రోజుల నుంచి పరిశీలిస్తే ధరలు క్రమంగా పెరుగుతూ వస్తున్నాయి, ఈనెల 6న, స్కిన్ తో కిలో 260 ఉండగా.. ప్రస్తుతం 360 కి చేరింది, దీంతో కోడి మాంసం ప్రియులు చికెన్ కొనాలంటే జంకుతున్నారు. కిలో, రెండు కిలోలు తెచ్చుకుని తినేవారు అరకిలో తో సరిపెట్టు కుంటున్నారు. మటన్ తో పోలిస్తే మధ్య తరగతి కుటుంబాలు ఎక్కువ గా చికెన్ ను ఇష్టపడ తారు.ధరలు అందుబాటులో ఉం టాయన్న కారణంతో సామాన్యులు ఎక్కు వగా చికెన్ ను కొను గోలు చేసి తింటారు. ప్రస్తుత కాలంలో తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ధరలు ఆకాశన్నంటుతున్నాయి. ఎండలు.. పెళ్లిళ్ల సీజన్.. సరఫరా తగ్గుదల.. వెరసి చికెన్ ధరలు భారీగా పెరిగాయి. రోజురోజుకూ చికెన్, మటన్ ధరలు పెరుగు తుండటంతో సామా న్యులు కొనాలా? వద్దా? అన్న పరిస్థితి నెలకొంది. తాజా చికెన్ రేట్ల ప్రకారం.. ఫామ్ రేట్ లైవ్ బర్డ్ (కోడి కిలో) 170 నుంచి 180 ఉంది. డ్రెస్సెడ్ చికెన్ రూ.320 -330 వరకు అమ్ముతున్నా రు. స్కిన్ లెస్ రూ.350 నుంచి రూ.360 వరకు విక్రయిస్తున్నారు. గుడ్లు డజన్ రూ.72 నుంచి 75 వరకు విక్రయిస్తున్నారు. చికెన్ రేట్లు భారీగా పెరగడంతో మాంసం ప్రియులు కోడి మాంసం కొనాలంటే కొనలేని పరిస్థితి.ప్రస్తుతం ధరలు జూన్ నెలాఖరు వరకు ఇలానే ఉంటాయని వ్యాపారులు చెబుతు న్నారు.వేసవి తీవ్రత కారణంగా కోళ్ల మరణాలు పెరగడం, ఫారాల్లో ఉత్పత్తి తగ్గ దం వల్ల మార్కెట్‌లో సరఫరా తగ్గిందని, మరోవైపు పెళ్లిళ్లు, ఫంక్షన్లు, హోటళ్ల నుంచి డిమాండ్ పెరగడంతో ధరలు ఒక్కసారిగా పెరిగా యని చెబుతున్నారు.

# మానవత్వపు పరిమళాలు పరవళ్ళు తొక్కిన వేళ

## 2010లో నామకరణం నేటికీ 13 సంవత్సరాలు



**రామవరం : మే 11మీడియా టుడే**

పరిరక్షణ కమిటీ జానీ మియా రక్త దాన సమాచార సహాయక కేంద్రం సంయుక్తంగా మానవత్వపు పరిమళాలు అనే కార్యక్రమాన్ని నిర్వహించింది ఈ కార్యక్రమానికి పరిరక్షణ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముస్తఫా అధ్యక్షతన నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో నాగయ్య గడ్డ నివాసి అయిన వేల్పుల లక్ష్మీ గారికి సంస్థల తరపు దాతల నుండి 38000 విరాళంగా అందించడం ఆనందం ఈ కార్యక్రమంలో రామవరం పరిరక్షణ కమిటీ 2010 నుండి ప్రాంత అభివృద్ధికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుంది ప్రాంత అభివృద్ధిలో ప్రజలను భాగస్వాములు స్వచ్ఛందంగా అవుతున్నారు 2014లో ఉత్తర ఉద్యమం కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టింది ఉద్యమ కార్యక్రమ ఫలితాలు నేడు మనం చూస్తున్న జిల్లాస్థాయి కేంద్రాలే కానీ కేంద్ర స్థాయి కార్యాలయాలు ఈ ప్రాంతంలో వెలిశాయి ఈ ప్రాంత అభివృద్ధి కొరకు మరిన్ని అంశాలతో ముందుకు పోతున్న సంస్థకు తోడ్పాటు ఇవ్వవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు మాతృ దినోత్సవ సందర్భంగా జంజర్ల కృష్ణ మానవత్వపు పరిమళాలు కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులకు చీరల పంపిణీ చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు అతిథులుగా హాజరైన వక్తలు పారిశుద్ధ కార్మికులను విలువలను గుర్తించే విధంగా మంచి కార్యక్రమమని దిగ్విజయం చేశారు ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ కార్పొరేటర్ సుధాకర్ రాజు 17 డివిజన్ ఎరవెల్లి శంకర్ 18 వ డివిజన్ కార్పొరేటర్ హిమశ్రీ రాష్ట్ర ఆటో వర్కర్స్ యూనియన్ ఏ ఐ టి సి నాయకులు కంచర్ల జములయ్య అభ్యుదయ రచయిత తూముల శీను గారు ప్రపంచ పర్యావరణ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగెల భూపేష్ పర్యావరణ ప్రేమికులు మొక్కల వెంకటయ్య వర్తక సంఘ సభ్యులు జాకీర్ హుస్సేన్ కొయ్యడ వెంకటేశ్వర్లు లైన్స్ క్లబ్ మండల రాజు తదితరులు పాల్గొన్నారు

# పంటల కొనుగోలు పేరుతో దోపిడీ ప్రభుత్వం చూస్తూనే ఉందా

### కొనుగోలు లో జరుగుతున్న అవినీతి అక్రమాలను అరికట్టాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు

**కొత్తగూడెం : మే 11 మీడియా టుడే**

మొక్కజొన్న పంటల కొనుగోలు లో జరుగుతున్న అవినీతి అక్రమాలను అరికట్టాలని సిపిఎం భద్రాద్రి జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు, జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టర్ ఎదురుగా ధర్నా నిర్వహించారు, మాట్లాడుతూ రాష్ట్రంలో పంటల కొనుగోలు కేంద్రాలు అవినీతి అడ్డాలుగా మారిపోయాయనే తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైతుల చెమటతో పండించిన పంటకు సరైన ధర ఇవ్వాల్సిన ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రైతులు మండిపడుతున్నారు. కనీస మద్దతు ధర పేరుతో పెద్ద ఎత్తున మోసాలు జరుగుతున్నప్పటికీ, అధికార యంత్రాంగం కళ్ళు మూసుకుని కూర్చోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది .కొనుగోలు కేంద్రాల్లో తూకం తక్కువ చూపించడం, నాణ్యత పేరుతో అన్యాయంగా కోతలు విధించడం, దళారుల రాజ్యం నడవడం ఇవన్నీ రోజువారీ ఘటనలుగా మారిపోయాయి. రైతులు రోజులు తరబడి క్యూల్లో నిలబడినా వారి పంటలను పట్టించుకోకపోవడం, అదే సమయంలో మధ్యవర్తులు సులభంగా లావాదేవీలు పూర్తి చేసుకోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. 12 టన్నుల ధాన్యం అమ్మకానికి రైతులు తీసుకొస్తే కేవలం 360 టన్నులు మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేసిందని విమర్శించారు చెల్లింపుల విషయంలో కూడా పంటలు ఇచ్చిన తరువాత వారాల తరబడి డబ్బులు రాకపోవడంతో అప్పుల బారిన పడుతున్నామని రైతులు వాపోతున్నారు. ఈ పరిస్థితుల్లో రైతు జీవితం మరింత దయనీయంగా మారుతోంది.ఇన్ని అక్రమాలు బహిరంగంగా జరుగు తున్నప్పటికీ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం ఎందుకు విఫలమవుతోంది? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అవినీతి అధికారులకు అండగా నిలుస్తు న్నారా? లేక రాజకీయ ఒత్తిళ్లకు లోనవుతున్నారా? అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.రైతుల కష్టాన్ని దోచుకుంటున్న ఈ అక్రమాలపై ప్రభుత్వం వెంటనే స్పందించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. లేకపోతే రైతుల ఆగ్రహం భారీ ఉద్యమాలుగా మారే అవకాశముందని రైతు సంఘాలు హెచ్చరిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య లక్కి బాలరాజు రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు




# తుమ్మల రాజకీయ చరిత్ర 40 వసంతాలు

### నగరంలో ఘనంగా నిర్వహించిన 40 వసంతాల వేడుకలు

### తుమ్మల ఫోటోకు పాలాభిషేకం చేసిన నగర మేయర్ అనుకొల్లు నీరజ

### నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగబండ్ల దీపక్ చౌదరి



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : జిల్లా అభివృద్ధి ప్రదాత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి మే 14 వ తారీకు కు 40 సంవత్స రాలు పూర్తవుతున్న సందర్భంగా డిసిసి ఖమ్మం కార్పొరేషన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వారోత్సవాలు ను ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా నేడు 3 టౌన్ ప్రాంతంలో డిసిసి ఖమ్మం కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ఆధ్వర్యంలో స్థానిక వర్తక సంఘ భవనం వద్ద వందలాదిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ అభిమానుల నడుమ జెండా ఊపి కార్యక్రమాలను ప్రారంభించారు మొదటగా ఆనాటి కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో 2009 లో ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ ప్రకాష్ నగర్ వద్ద మున్నేరు నదిపై బ్రిడ్జిని ఏర్పాటు చేసి ప్రజల చిరకాల వాంఛను అవసరాలను తీర్చిన తుమ్మల శంకుస్థాపన శిలాఫలకం వద్ద తుమ్మల చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఖమ్మం పట్టణ జనాభా ను దృష్టిలో పెట్టుకుని పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా పట్టణాన్ని కూడా విస్తరించాలని లక్ష్యంతో ఖమ్మం పట్టణాన్ని నగరంగా ఆవిష్కరింపచేసి అందుకు తగినట్లుగా పోలీసు వ్యవస్థను కమిషనరేట్ పరిధిలోకి కమిషనరేట్ భవనాలను నిర్మించిన మహనీయుడు తుమ్మల శంకుస్థాపన చేసిన శిలాఫలకం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో పలువురు వక్తలు ఆనాటి స్మృతులను నెమరు వేసుకొని మాట్లాడడం జరిగింది. త్రీ టౌన్ ప్రాంతంలో ప్రధాన ఆదాయ వనరు అయినా వ్యవసాయ మార్కెట్ పై ఆ ప్రాంత వాసులు అందరూ ఆధారపడి బ్రతుకుతున్న సంగతి అందరికీ తెలిసిందే. వేగంగా పెరిగిన ఖమ్మం నగర జనాభా అదేవిధంగా పెరిగిన వ్యవసాయ ఉత్పత్తుల కారణంగా మార్కెట్ సరిపోక రోడ్లపైనే నిల్వ ఉంచుకున్న పరిస్థితుల్లో మార్కెట్ పైన ఆధారపడిన త్రీ టౌన్ ప్రాంత వ్యాపారులు ఒకవైపు మార్కెట్ సరిపోక అవస్థలు పడుతున్న జనం ఒకవైపు ఈ రెండింటికి ఒకటే మార్గంగా 150 కోట్ల రూపాయల వ్యయంతో ఆసియా లోనే రెండో అతిపెద్ద మార్కెట్ గా తీర్చిదిద్దుతున్న మహానుభావుడు తుమ్మల కలల ప్రాజెక్టు వ్యవసాయ మార్కెట్ వద్ద వారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్థానిక కాంగ్రెస్ నాయకులు లక్కీ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఖమ్మం 3 టౌన్ ప్రాంతం లో వారి ఆరాధ్య నాయకుల శిలాఫలకాలను ఏర్పాటు చేసుకొని ఆ ప్రాంతాన్నే మూడు బొమ్మల సెంటర్ గా వర్ధిల్లుతున్న ప్రాంతాన్ని ఆ మూడు బొమ్మలు తొలగించి వారి ఆత్మాభిమానాన్ని దెబ్బ కొట్టిన తరుణంలో అదే ప్రాంతంలో మరల మూడుబములు ఏర్పాటు చేసిన మహానుభావుడు తుమ్మల నాగేశ్వరావు రుణం తీర్చుకోవడం అనేది చాలా చిన్న విషయం గా భావించి వారి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. అదేవిధంగా మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు లక్కీ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. త్రీ టౌన్ ప్రాంతం లో పెరిగిన జనాభాకు వ్యాపారాలకు తరచూ విద్యుత్ అంతరాయాలు కలుగుతున్న విషయాన్ని గమనించి 2015 లో కొత్తగా ఆనాటి మంత్రిగా ఉన్న తుమ్మల విద్యుత్ సబ్ స్టేషన్ ను ఏర్పాటు చేశారు. దానివల్ల 3 టౌన్ ప్రాంతం కరెంటు కష్టాల నుంచి బయటపడింది. అవున అట్టి విద్యుత్ చేసిన వద్ద సంబరాలు నిర్వహించి ఆనందం పంచుకోవడం జరిగింది. కొన్ని వందల సంవత్సరాల క్రితం కాలవడ్డు ప్రాంతంలో మున్నేరు నదిపై నిర్మించిన వంతెన ఖిలావస్థకు చేరుకున్నదని అది ప్రమాదకరంగా మారింది అన్న విషయాన్ని గమనించి అక్కడ రెండు వందల కోట్ల రూపాయలతో అధునాతన సౌకర్యాలతో కూడిన మెట్రో నగరాల్లో ఉండేటటువంటి తీగల వంతెనను ఏర్పాటు చేయడం కొరకు దాదాపు 80 శాతం నిర్మాణం పూర్తయిన సందర్భంగా ఆ ప్రాంతంలో తుమ్మల చిత్రపటానికి పాలాభిషేకం చేసి దాని యొక్క విశిష్టతను నాయకులు తమ ఉపన్యాసంలో వివరించగా అక్కడికి విచ్చేసిన ప్రజలు హర్ష ధ్వనాలు తెలియజేశారు. వర్షాకాలం వస్తే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బ్రతుకుతున్న మున్నేరు పరివాహక ప్రాంత ప్రజల కష్టాలను పూర్తిగా తొలగించడానికి 8 కిలోమీటర్ల పాటు మున్నేరు నదీ పరివాహ ప్రాంతంలో కరకట్ట నిర్మాణాన్ని చేపట్టడానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించి పూర్తి అయ్యే దశలో ఉన్న నేపథ్యంలో కరకట్ట నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించి అక్కడి ప్రజలతో ఈ కరకట్ట నిర్మాణం వల్ల వారు పొందుతున్న ఆనందాన్ని వారి మాటల్లోనే వ్యక్తపరిచి తుమ్మల కి జీవితాంతం రుణపడి ఉంటామని వారు తెలియజేసిన సంగతి అతని నాయకులని కార్యకర్తలని అబ్బుర పరిచింది. పెరిగిన త్రీ టౌన్ ప్రాంత జనాభా ఆరోగ్య వ్యవస్థల దృష్టిలో ఉంచుకొని పబ్లిక్ హెల్త్ సెంటర్ ని ఈ మధ్యనే 3 కోట్ల 50 లక్షల రూపాయలు ఎంతో నూతనంగా నిర్మించిన సందర్భంగా ఆ ప్రాంతంలో తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటానికి పాలాభిషేకం చేసి ప్రజల ఆరోగ్యం పట్ల తుమ్మల చూపిస్తున్న శ్రద్ధ గురించి మాట్లాడడం జరిగింది. సారధి నగర్ మామిళ్లగూడెం ప్రజల చిరకాల కోరిక దశాబ్దాల కోరిక అయినటువంటి అండర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి ఇటు 3 టౌన్ ఇటు 2 టౌన్ ప్రాంత ప్రజల కష్టాలు నెరవేర్చిన గొప్ప దార్శనికుడు తుమ్మల చిత్రపటం వద్ద పాలాభిషేకం చేసి ఆ ప్రాంత ప్రజలు కృతజ్ఞత చాటుకున్నారు.త్రీ టౌన్ ప్రజలకు నాణ్యతతో కూడిన మంచినీటి నీ సరఫరా చేయాలనే సదుద్దేశంతో పంపింగ్ వెల్ రోడ్ లో ఫిల్టర్ బెడ్ ఏర్పాటు చేయడం జరిగింది. దాన్ని సందర్శించి దానివల్ల త్రీ టౌన్ ప్రాంతంలో ప్రజల మంచినీటి కష్టాలు తొలగిన ఆనందాన్ని పంచుకోవడం జరిగింది. అదేవిధంగా 1994 లో త్రీ టౌన్ ప్రాంత వాసులకు ఒక మంచి పార్క్ ఏర్పాటు చేయాలని ఏదైనా కార్యక్రమాలు చేసుకోవాలంటే వసూలు సౌకర్యంతో కూడిన మంచి గార్డెన్ అవసరమని గుర్తించి దానవాయిగూడెం వద్ద పార్కును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పార్కు వల్ల త్రీ టౌన్ ప్రాంతంలో పర్యాటక అభివృద్ధి జరిగింది. ఈ విధంగా ఈరోజు 3 టౌన్ ప్రాంతంలో తుమ్మల 40 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానంలో మహిళలుగా నిలిచిపోయే శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలను సందర్శించి వారి చిత్రపటానికి పాలాభిషేకం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ పునుకొల్లు నీరజ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా మాజీ కార్పొరేటర్లు వివిధ అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు జిల్లా నగర పార్టీ బాధ్యులు డివిజన్ అధ్యక్షులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వీధి కుక్క దాడిలో చిన్నారికి తీవ్ర గాయాలు

**మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 11**


మెదక్ పట్టణంలోని ఫతేనగర్ కాలనీలో సోమవారం ఉదయం విషాదం చోటుచేసుకుంది. ఇంటి బయట ఆడుకుంటున్న ఓ చిన్నారిపై పిచ్చి కుక్క దాడి చేయడంతో బాలికకు తీవ్ర గాయాలయ్యా యి. గమనించిన స్థానికులు కుక్కను కొట్టి చంపి, బాలికను ఆసుపత్రికి తరలించారు. కుక్కల బెడదపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇన్ని ఘటనలు జరుగుతున్న పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే



పిల్లలకు ప్రాణాప్రాయం ఏర్పడే పరిస్థితి వస్తుందని తల్లిదండ్రులు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు బయట ఆడుకో వాలంటే భయభ్రాంతులకు గురవు తున్నారని పిల్లలు బయటకు వెళ్లి ఇంటికి వచ్చేవరకు ఎక్కడి నుండి ఏ ప్రమాదం సంభవిస్తుందో అని భయభ్రాంతులతో బ్రతకాల్సిన పరిస్థితి ఏర్పడ్డదని ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్లు దీనిపై దృష్టి సారించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కొత్తగూడెంలో జిల్లా బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలు

### నాగా సీతారాములుకు ఆహ్వానం పలికిన కమిటీ సభ్యులు



**సుజాతనగర్ : మే 11 మీడియా టుడే**

ఈ నెల 23, 24 తేదీల్లో కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని హనుమాన్ బస్తీ, బాడ్మింటన్ క్లబ్ లో జిల్లా బాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరగనున్న జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు హాజరవ్వాలని కోరుతూ టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములును టోర్నీ నిర్వాహకులు సుజాతనగర్ తన స్వగృహంలో కలిసి ఆహ్వానం పలికారు.ఈ ఆహ్వాన కార్యక్రమంలో బాడ్మింటన్ అసోసియేషన్ ట్రెజరర్ కె రమేష్,ప్రోగామ్ చైర్మన్ గోనేల నాని, కమిటీ సభ్యులు ఎన్ హరీష్, సయ్యద్ యాకుబ్, పి ఉదయ్, పాండు నాయక్, టి హసన్ కుమార్, ఎన్ వంశీ సాగర్, టి రాజేష్, వి అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాలు ప్రారంభం

- దోస్త్ ప్రవేశాలపై విద్యార్థులకు అవగాహన
- ప్రభుత్వ కళాశాలల వైపు యువతను ఆహ్వానించిన ప్రజాప్రతినిధులు




**మణుగూరు,మే 11 ( మీడియా టుడే):**

ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాలు ఘనంగా ప్రారంభమ య్యాయి మొదటి రోజు కార్యక్రమానికి సమితిసింగారం గ్రామ ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు సభ్యురాలు మానస ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కళాశాల గోడ పత్రికలను ఆవిష్కరించి, దోస్త్ ద్వారా కళాశాలలో ప్రవేశాల కోసం రూపొందించిన కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ప్రస్తుతం ప్రభుత్వ కళాశాలల్లో కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా మౌలిక వసతులు, డిజిటల్ తరగతి గదులు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు.విద్యార్థులు ప్రైవేట్ కళాశాలలపై మాత్రమే ఆధారపడకుండా ప్రభుత్వ కళాశాలల్లో కూడా నాణ్యమైన విద్య లభిస్తోందని, దోస్త్ ద్వారా సులభంగా ప్రవేశాలు పొందవచ్చని అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు.కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ దొడ్డి భద్రయ్య మాట్లాడుతూ,విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కళాశాలలో ప్రత్యేక శిక్షణ, కెరీర్ గైడెన్స్, పోటీ పరీక్షల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.విద్యార్థులలో ప్రతిభను వెలికితీయడానికి అధ్యాపకులు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వాలియా, అధ్యాపకులు డాక్టర్ రమేష్, వీణ, భాస్కరరావు, సాంబమూర్తి, అశోక్, శివకుమార్, నాగిరెడ్డి, నవీన్ కుమార్, సతీష్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# టీజీ పాలిసెట్-2026' పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ఎస్ఎస్ అమలు పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**



ఖమ్మం : మే 13 వ తేదీ కమిషనరేట్ పరిధిలో తెలంగాణ రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించే 'టీజీ పాలిసెట్-2026' పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 3:30 గంటల వరకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# సమగ్ర, ఖచ్చితమైన గణాంకాల రూపకల్పనలో జనగణన కీలకం

**మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ - జనగణన ప్రక్రియలో అందరూ భాగస్వామ్యులు కావాలి**

**పోస్ట్ ఆఫీస్ సర్కిల్ నుండి . రాందాస్ చౌరస్తా వరకు మారథాన్ వాక్ కార్యక్రమాన్ని జెండాతో ప్రారంభించిన కలెక్టర్**

**జనగణన ట్యాబ్లు ఆవిష్కరించిన కలెక్టర్**




**మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 11**

జనగణన 2027లో భాగంగా సమగ్ర, ఖచ్చితమైన గణాంకాల రూపకల్పనలో జనగణన కీలకమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు సోమవారం ఉదయం జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తా నుండి పోస్ట్ ఆఫీస్ సర్కిల్ వరకు మొదటి దశ జనగణనపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి మారథాన్ వాక్ కార్యక్రమాన్ని పాల్గొని ఇంటింటి సందర్శనతో అవగాహన కల్పించారు. ప్రజల సహకారంతో కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం జనగణన ట్యాబ్లు ఆవిష్కరించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. చాలా సంవత్సరాల తర్వాత భారతదేశంలో జనగణన చేయడం జరుగుతుందని, 2021లో జనగణన జరగాల్సింది ఉంది కానీ కోవిడ్ కారణంగా జరగలేదని, స్వాతంత్రం వచ్చినప్పటి నుండి చేస్తున్న జనగణన ఇది 16వసారి, మన తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత ఇది మొదటి జనగణన అని, మొదటి సారి డిజిటల్ విధానంలో ఈ జనగణన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్వీయగణన అనే విధానం తొలిసారి ప్రవేశపెట్టి జనగణన ప్రక్రియలో నూతన అధ్యాయానికి నాంది పలకడం జరిగిందని పేర్కొన్నారు. మీ కుటుంబ వివరాలను స్వయంగా మీరే నమోదు చేసుకునే చేసుకునే అవకాశం స్వీయ గణన ద్వారా కల్పించారని, ఇందులో 34 ప్రశ్నలు ఉన్నాయని, కేవలం ఐదు నిమిషాల్లో స్వీయ గణన ప్రక్రియను పూర్తి చేయవచ్చని పేర్కొన్నారు. సోమవారం నుండి జనగణన ఎన్యూమరేటర్లు ఇంటింటికీ తిరిగి వివరాలను సేకరించడం జరుగుతుందని అన్నారు. అనుభవజ్ఞులైన సిబ్బందిని జనగణన సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లుగా నియమించి వారికి అవసరమైన శిక్షణ అందించడం జరిగిందని వెల్లడించారు. వారికి ప్రత్యేక ఐడీ కార్డులు కూడా జారీ చేశామని, ఇంటికి వచ్చినప్పుడు వారికి సహకరించాలని కోరారు. జనగణన పేరుతో ఎవరైనా అనుమానిత వ్యక్తులు మీ ఇంటికి వచ్చి వివరాలు అడిగే అవకాశం ఉంటుందని, అలాంటి వ్యక్తుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. జనగణనలో పాల్గొనే సిబ్బందికి జారీ చేసిన గుర్తింపు కార్డుల మీద క్యూ ఆర్ కోడ్ ఉంటుందని, దానిని స్కాన్ చేస్తే అధికారిక వెబ్ సైట్ లో పొంది ఉంచిన వారి పూర్తి వివరాలు వస్తాయని, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు. జనగణన ప్రక్రియ చాలా ముఖ్యమైనదని, జనగణనలో భాగస్వామ్యులు అయ్యే బాధ్యత ప్రతీ ఒక్కరికీ ఉంటుందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధికా భూపతి రాజు, మెదక్ ఆర్డీవో రమాదేవి, డీఎఫ్ఓ జోజి, జిల్లా పరిశ్రమల అధికారి ప్రకాష్ రావు, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, సంబంధిత జిల్లా అధికారులు వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు క్రీడాభిమానులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# నిరుపేద కుటుంబానికి గ్రామస్తుల అండ

**22,300 రూపాయల ఆర్థిక సాయం అందజేత**





**ములుగుమున్సిపాలిటీ మే11( మీడియా టుడే)**

ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని నిరూపించారు ములుగు మున్సిపాలిటీ పరిధిలోని బండారుపల్లి గ్రామస్తులు. ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందిన బస్వోజు భద్రయ్య కుమార్తె అక్షయ కుటుంబానికి గ్రామం మొత్తం ఏకమై ఆర్థిక భరోసానిచ్చింది.వివరాల్లోకి వెళ్తే:బండారుపల్లికి చెందిన బస్వోజు భద్రయ్య కుమార్తె అక్షయ కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. అత్యంత నిరుపేద స్థితిలో ఉండి, పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు గ్రామానికి చెందిన 37 మంది దాతలు ముందుకు వచ్చారు. వారంతా కలిసి సేకరించిన 22,300 రూపాయలను సిలువేరి రాజ్యలక్ష్మి గారి అకౌంట్ ద్వారా జమ చేసి, ఈరోజు భద్రయ్య, రజిత దంపతులకు నేరుగా అందజేశారు.ఈ సందర్భంగా 13వ వార్డు కౌన్సిలర్ సిలివేరు సాంబయ్య మాట్లాడుతూ.. ఒక చిన్నారిని కోల్పోయిన ఆ కుటుంబానికి జరిగిన లోటు ఎవరూ తీర్చలేనిదని, కానీ వారికి సామాజికంగా అండగా ఉండాలనే ఉద్దేశంతో గ్రామస్తులు ఈ సాయం అందించారని తెలిపారు. పేద కుటుంబానికి పెద్ద మనసుతో సాయం చేసిన ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ సిలివేరు సాంబయ్య, రాజ్యలక్ష్మి, గొల్లపల్లి ప్రసాద్ (కండక్టర్), చుంచు రాజు, పొన్నం భద్రయ్య తదితరులు పాల్గొన్నారు. తమవంతు సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్న దాతలను పలువురు అభినందిస్తున్నారు.

# మొదటి దఫా ఐటిఐ అడ్మిషన్లకు ఆహ్వానం

**- ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు - ఆగస్టు--2026 సెషన్‌కు ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం**




**భద్రాచలం,మే 11( మీడియా టుడే):**

ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐలు ,అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లలో (ఏటీసీ) ఆగస్టు--2026 సెషన్‌కు సంబంధించిన తొలి దఫా అడ్మిషన్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ ఆర్ఐటీఐ భద్రాచలం ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు తెలిపారు.ఎన్‌సీవీటీ ప్యాటర్న్ కింద వివిధ ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ ట్రేడ్లలో శిక్షణ పొందేందుకు అర్హులైన విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులను తెలంగాణ ఐటీఐ అధికారిక వెబ్‌సైట్ లో సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.మొదటి దఫా అడ్మిషన్లకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ మే 14, 2026 నుంచి జూన్ 8, 2026 వరకు కొనసాగుతుందని తెలిపారు. రోజువారీ ఆన్‌లైన్ మెరిట్ ప్రాతిపదికన సీట్లు కేటాయించబడతాయని వెల్లడించారు.ఎంపికైన అభ్యర్థులకు మొబైల్ ఫోన్‌కు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం అందజేయ బడుతుందని, అనంతరం సంబంధిత ఐటీఐలో ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని సూచించారు.అవసరమైన ధ్రువపత్రాలు:ఎస్ఎస్‌సీ మెమో,కుల ధ్రువీకరణ పత్రం,1 నుంచి 10వ తరగతి బోనాఫైడ్ సర్టిఫికెట్లు,టీసీ,రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు,ఒక సెట్ జిరాక్స్ కాపీలు,ఇతర సంబంధిత సర్టిఫికెట్లు...అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఐటీఐ కోర్సుల్లో ప్రవేశాలు పొందాలని ప్రిన్సిపాల్ కోరారు.

## ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల దోస్త్ అడ్మిషన్ పోస్టర్‌ను

# ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు

**ఎడ్యుకేషన్ వీక్‌ను ఘనంగా నిర్వహించాలి**



**ములుగు జిల్లా మే11(మీడియా టుడే)**

ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల దోస్త్ అడ్మిషన్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు ఆవిష్కరించారు.99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ఎడ్యుకేషన్ వీక్ లో భాగంగా ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల దోస్త్ అడ్మిషన్ పోస్టర్‌ను తమ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలిలో భాగంగా ఈ నెల 11వ తేదీ నుంచి 17వ తేదీ వరకు ఎడ్యుకేషన్ వీక్‌ను ఘనంగా నిర్వహించాలని ,కళాశాలలో అడ్మిషన్లు పెంచేందుకు ప్రతి అధ్యాపకుడు కృషి చేయాలని సూచించారు.ఎడ్యుకేషన్ వీక్‌లో భాగంగా నిర్వహించే వివిధ కార్యక్రమాలను ప్రిన్సిపల్ కలెక్టర్‌కు వివరించారు. మొదటి రోజు ప్రారంభ సమావేశంతో పాటు అడ్మిషన్ల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. కళాశాల వివిధ విద్యా సంస్థలతో చేసుకున్న ఎంఓయూలను ప్రదర్శించారు. వారం రోజులపాటు ప్రతిరోజు ఒక్కో కార్యక్రమం నిర్వహిస్తామని ప్రిన్సిపల్ తెలిపారు. పీజీ ఎంట్రన్స్ కోచింగ్, యోగా క్లాసులు, లైబ్రరీ డే, పుస్తక ప్రదర్శన, పేరెంట్–టీచర్ మీటింగ్, పూర్వ విద్యార్థుల మీటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటె లిజెన్స్ అవ గాహన కార్యక్రమం, సాం స్కృతిక కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు.ఈ విద్యా సంవ త్సరం నుంచి కళాశాలలో అప్రెంటిషిప్‌కు ప్రాధాన్యత ఇచ్చే బీ.Com (BFSI) కోర్సును ప్రారంభించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. కోర్సులో 60 సీట్లు ఉన్నాయి. మొదటి రెండేళ్లు కళాశాలలో విద్యతో పాటు పారిశ్రామికవేత్తల ద్వారా నైపుణ్య శిక్షణ ఇస్తారు.ఫైనల్ ఇయర్‌లో వివిధ సంస్థల్లో నెలకు కనీసం రూ. 7,000 స్టైఫండ్‌తో అప్రెంటిషిప్ ఉంటుంది. కోర్సు పూర్తయిన తర్వాత వివిధ ఆర్థిక సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ప్రిన్సిపల్ కొప్పుల మల్లేశం తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి. బాలయ్య, దోస్త్ కన్వీనర్ డాక్టర్ జై శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా ఉన్న నీళ్ల పంపులకు మోక్షం

**నీళ్ల పంపులను రిపేర్ చేయిస్తున్న మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్ - 10వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ పొడాలా సుస్మిత**



**ములుగు మున్సిపాలిటీ బండారుపల్లి మే11(మీడియా టుడే)**

ప్రజా ప్రయోజనాలే పరమావధిగా కాంగ్రెస్ పార్టీ సాగిస్తున్న ప్రజా ప్రగతి పాలన లో భాగంగా ములుగు మున్సిపాలిటీ బండారుపల్లిలో కీలక అడుగు పడింది.గత కొంతకాలంగా మౌలిక వసతుల లేమితో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఉపశమనం కలిగిస్తూ, 10వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ పొడాలా సుస్మిత గారు ప్రత్యేక చొరవ తీసుకున్నారు.వార్డులో గత కొంతకాలంగా నిరుపయోగంగా పడి ఉన్న చేతి పంపులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి కౌన్సిలర్ సుస్మిత గారు స్వయంగా రంగంలోకి దిగారు.నీటి కష్టాల పరిష్కారం: వేసవి దృష్ట్యా నీటి అవసరాలు పెరిగిన నేపథ్యంలో, ఈ పంపుల మరమ్మత్తులు పూర్తి చేసి ప్రజల నీటి కష్టాలను తీర్చడానికి ప్రాధాన్యతనిస్తున్నారు.తొలి అడుగులోనే ప్రజా సేవ మొదటిసారి కౌన్సిలర్‌గా ఎన్నికైనప్పటికీ, ప్రజల కనీస అవసరాలను గుర్తించి తక్షణమే స్పందించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ గారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తున్నామని, వార్డులోని ప్రతి సమస్యను క్రమంగా పరిష్కరించి బండారుపల్లిని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. అధికారులు, సిబ్బందితో కలిసి ఆమె పనులను పర్యవేక్షించారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా జిల్లాలో సాఫీగా ధాన్యం కొనుగోలు

**కొనుగోలుకు సంబంధించిన అన్ని సౌకర్యాలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్నాయి**

**రవాణాలో జాప్యం లేకుండా పటిష్ట చర్యలు**

**కొల్చారం మండల కేంద్రంలో ప్యాక్స్ వరి కొనుగోలు కేంద్రం, సత్య సాయి రైస్ మిల్ పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**




**మెదక్ జిల్లా (మీడియా టుడే) మే11**

రైతులకు ఇబ్బందులు లేకుండా జిల్లాలో సాఫీగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని కొను గోలుకు సంబంధించిన అన్ని సౌక ర్యాలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్నాయని రవాణాలో జాప్యం లేకుండా పటిష్ట చర్యలు తీసుకుంట ున్నట్లు, అన్లోడింగ్ లో సమస్యలు తలెత్తకుండా మిల్లర్లు సమన్వయంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు. సోమవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ కొల్చారం మండల కేంద్రంలోని ప్యాక్స్ కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ నగేష్, కొనుగోలు కేంద్ర నిర్వాహకులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ప్యాక్స్ కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటి వరకు జరిగిన ధాన్యం కొనుగోలు వివరాలు, గన్ని బ్యాగ్ లు సరిపడా పంపిస్తున్నారా లేదా?కేంద్రాలకు కేటాయించిన లారీలు వస్తున్నాయా? లేదా? అలాగే నమోదు అయిన ఓపీఎంఎస్ వివరాల గురించి కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామని కొల్చారం మండల కేంద్రంలో ప్యాక్స్ కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటివరకు 13 లారీల ధాన్యం ఈ సెంటర్ నుండి సత్య సాయి రైస్ మిల్లుకు తరలించడం జరిగిందని ఈ సెంటర్లో హమాలీల కొరత లేదని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో సివిల్ సప్లై అధికారులు కొనుగోలు కేంద్రాలను తరచూ సందర్శిస్తూ రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారంలో జలమయం

**భక్తులు, ప్రజలు అవస్థలు**




**ములుగు జిల్లా (ఏటూరునాగారం)మే 11(మీడియా టుడే)**

ఏటూరునాగారం గ్రామ పరిధిలోని అయ్యప్ప టెంపుల్ రోడ్డు ప్రాంతం నీట మునిగింది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న చిన్నపాటి వర్షాలకు కూడా రోడ్లు, ఖాళీ స్థలాలు చెరువులను తలపిస్తున్నాయి. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షపు నీరు ఎక్కడికక్కడే నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దోమల బెడద.. వ్యాధుల భయం:చాలా రోజులుగా నీరు నిల్వ ఉండటంతో ఆ ప్రాంతమంతా దుర్వాసన వెదజల్లుతోంది. మురుగు నీటిలో దోమలు విపరీతంగా పెరిగిపోయి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు బయటకు రావాలంటేనే జంకుతున్నారు. మురుగు నీటిలో పాములు, ఇతర క్రిమి కీటకాలు స్వైరవిహారం చేస్తున్నాయని వారు వాపోతున్నారు.భక్తులకు తప్పని తిప్పలు:అయ్యప్ప ఆలయానికి వెళ్లే ప్రధాన మార్గంలోనే నీరు నిలిచి ఉండటంతో భక్తులు నానా అవస్థలు పడుతున్నారు. వాహనాల రాకపోకలకు కూడా తీవ్ర అంతరాయం కలుగుతోంది. అధికారులు స్పందించి తక్షణమే ఈ మురుగు నీటిని తొలగించి, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. సమస్య పరిష్కారానికి గ్రామ సర్పంచ్ మరియు సంబంధిత అధికారులు చొరవ చూపాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు

# గోదావరిలో ఈతకు వెళ్లి యువ గ్రామీణ వైద్యుడు మృతి

**లక్ష్మీపురం గ్రామంలో విషాదచాయాలు**

**గ్రామీణ వైద్యని మృతి తో గ్రామం లో బోరున ఏడుస్తున్న ప్రజలు**





**ములుగు జిల్లా (కన్నాయిగూడెం), మే 11(మీడియా టుడే)**

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం లక్ష్మిపురం గ్రామానికి చెందిన యువ గ్రామీణ వైద్యుడు, వార్డు సభ్యుడు బొమ్మరాజు నరేష్ యాదవ్ గోదావరిలో ఆదివారం సరదాగా ఈతకు వెళ్లి గల్లంతు అయ్యాడు... స్థానికులు,గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం బొమ్మరాజు నరేష్ యాదవ్ తన అల్లుళ్లతో కలిసి సరదాగా గోదావరి నది వద్దకు ఈత కొరకు వెళ్లారని లోతు గమనించకుండా వెళ్లడంతో గోదావరి నది ప్రవాహంలో గల్లంతయ్యారని తెలిపారు. ముగ్గురు గల్లంతు కాగా చాకచక్యంగా సంపత్ అనే యువకులు ఒడ్డుకు చేరాడు.. గల్లంతు సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ వెంకటేష్ ఆధ్వర్యంలో గజ ఈతగాళ్ళ సహాయంతో సుమారుగా 2గంటల గాలింపు అనంతరం మృతదేహాలను వెతికి తీశారు.కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం ఏటూరునాగారం సామాజిక వైద్యశాలకు తరలించినట్టు ఎస్ఐ తెలిపారు.పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు.

# శ్రీ పోచమ్మ అమ్మవారి వార్షికోత్సవ పూజల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి.

**మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 11**



మెదక్ జిల్లాహవేలీఘన్పూర్ మండలంలోని శ్రీ పోచమ్మ అమ్మవారి తృతీయ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో సోమవారం మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని శ్రీ పోచమ్మ అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొల్పడంలో ఇలాంటి ఉత్సవాలు కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలకు ఆయురా రోగ్యాలు, శాంతి సౌభాగ్యాలు కలగాలని కోరుకున్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల సాయిలు, నాయకులు రామచంద్రారెడ్డి, శంకరంపేట్ ఆర్ మండల పార్టీ అధ్యక్షులు పట్లోరి. రాజు సీనియర్ నాయకుల లక్ష్మారెడ్డి,మల్లుపల్లి సర్పంచ్ ఇమ్మడి నరేష్, హవెలిఘనపూర్ గ్రామ పెద్దలు వెంకట్ రెడ్డి, కుర్మ పోచయ్య, గుండ.సత్యనారాయణ, శ్రీపాల్,నల్ల లక్ష్మీనారాయణ, నోముల శ్రీకాంత్, కమ్మరి ఆంజనేయులు, దొమ్మాట రవీందర్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫిర్యాదు ఇవ్వండి న్యాయం మేం చేస్తాం కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి హామీ

**కోదాడ,మే 11 (మీడియా టుడే)-:**



"ప్రజలకు ఎల్లప్పుడూ అందుబా టులో ఉంటాం" అని కోదాడ డివిజన్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం కోదాడ డివిజన్ పోలీస్ కార్యాలయంలో పోలీస్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి బాధితుల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వారితో నేరుగా మాట్లాడారు. బాధితులు విన్నవించిన సమస్యలపై సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేసి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం డివిజన్ స్థాయిలో పోలీస్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే మా లక్ష్యం. బాధితులు ఎలాంటి భయం లేకుండా నేరుగా వచ్చి ఫిర్యాదు చేయవచ్చు"అని అన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 11**



మెదక్ పట్టణంలో హనుమాన్ దేవాల యములో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని భక్తి శ్రద్ధలతో భజనలు హనుమాన్ చాలీసా పారాయణం తో జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ ల్దాస్ మల్లేష్ గౌడ్. ఓబిసి మోర్చా మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్. కిసాన్ మోర్చా మెదక్ జిల్లా అధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ. ఎండోమెంట్ కన్వీనర్ లోకేష్. జిల్లా ప్రధాన కార్యదర్శి రంజిత్ రెడ్డి నల్లాల విజయ్.సర్దన శ్రీనివాస్. మదూరి యాదన్న, మంగ లక్ష్మీనారాయణ గౌడ్, మంగా కిషన్ గౌడ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం

## ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలు ఓపికగా విన్న జిల్లా ఎస్పీ

### ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎస్.హెచ్.ఓలకు ఆదేశాలు :-జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్

**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే ప్రతినిధి, మే 11.**



ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఫిర్యాదుదారుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుల సమస్యలను ఓపికగా విని, సంబంధిత అంశాలపై ఎస్.హెచ్.ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు..జిల్లా ప్రజలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ, స్థానిక పోలీస్ స్టేషన్‌లలో సమస్యలు పరిష్కారం కాకపోతే ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా, మధ్యవర్తుల అవసరం లేకుండా నేరుగా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# పంచాయతీ ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సర్పంచి ముక్కర రామకృష్ణ రెడ్డి

**మీడియా టుడే ఎర్రుపాలెం:**




ఎర్రుపాలెం మండల పరిధిలోని తక్కెళ్ళపాడు గ్రామ సర్పంచి ముక్కర రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం చుట్టూ ప్రహరీ నిర్మాణం కొరకు సోమవారం సిబ్బంది సమక్షంలో శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ నిధులతో ఈ నిర్మాణాలు పనులు చేపట్టటం జరుగుతుందని, నాణ్యత ప్రమాణాలను దృష్టిలో పెట్టుకొని సకాలంలో పూర్తి చేస్తామని ఆయన తెలిపారు . కార్యక్రమంలో ఉపసర్పంచి కూరపాటి రమేష్,భద్రాచలం ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ ఐలూరి వెంకటేశ్వర్ రెడ్డి, శీలం చిన్న రామిరెడ్డి, వార్డ్ సభ్యులు కూరపాటి వరుణ్,తల్లప రెడ్డివెంకటేశ్వర్ రెడ్డి, తలుపులు విజయబాబు, మాజీ ఎంపీటీసీ ఎం లక్ష్మారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఐలూరి నాగిరెడ్డి, గ్రామ పంచాయతీ సెక్రెటరీ కృష్ణారావు, వేమిరెడ్డి కృష్ణారెడ్డి ,ముక్కర సూరి రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# గద్వాల మండలం వీరాపురం గ్రామంలో జాగృతి పథకం

## 2025లో భాగంగా బాలల హక్కులపై అవగాహన కార్యక్రమం



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 11)**

జోగులాంబ గద్వాలజిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాగృతి పథకం--2025 కింద సురక్షిత్ బచ్పన్ సురక్షిత్ భవిష్య అవగాహన కార్యక్రమం గద్వాల మండలం వీరాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించరు ఈ కార్యక్రమంలో పోక్సో చట్టం (గూజూూ చాష్) పై గ్రామ ప్రజలకు తల్లిదండ్రులకు యువతకు చిన్నారుల సంరక్షణకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ వి.రాజేందర్ బి.శ్రీనివాసులు డి.లక్ష్మణ స్వామి మాట్లాడుతూ చిన్నారులపై జరిగే లైంగిక దాడులు వేధింపులు మరియు బాలల హక్కుల ఉల్లంఘనలను అరికట్టేందుకు పోక్సో చట్టం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు పిల్లలపై ఎలాంటి అనుమానాస్పద ప్రవర్తన కనిపించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.పిల్లలకు సురక్షిత వాతావరణం కల్పించడం తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమాజం యొక్క సమిష్టి బాధ్యత అని సూచించారు చిన్నారులకు మంచి స్పర్శ -- చెడు స్పర్శ (Good Touch -- Bad Touch) గురించి తల్లిదండ్రులు అవగాహన కల్పించాలని పిల్లలు భయపడకుండా తమ సమస్యలను కుటుంబ సభ్యులతో పంచుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. పోక్సో చట్టం కింద నేరస్తులకు కఠినమైన శిక్షలు విధించబడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఈ. రోజారాణి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో చైతన్యం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గ్రామ పెద్దలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పోక్సో చట్టం బాలల హక్కులు మరియు చట్టపరమైన రక్షణపై అవగాహన పొందారు. కార్యక్రమం ద్వారా చిన్నారుల రక్షణ విద్య భద్రమైన భవిష్యత్తు నిర్మాణం కోసం సమాజం అప్రమత్తంగా ఉండాలనే సందేశం అందించడం జరిగింది

# గెలిచిన పందెం కోడికి పది గాయాలతో పగిలిన పొట్ట

**కోదాడ, మే 11 (మీడియా టుడే)-:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం యన్ టి ఆర్ జిల్లా జగ్గయ్యపేటలో జరిగిన పందెం కోళ్ల పోరులో ఓడిపోయిన పుంజు కి చిన్న గాయంతో బ్రతికి పోగా గెలిచిన పుంజులకు మాత్రం పది చోట్ల బలమైన లోతైన గాయాలతో పాటు ప్రత్యర్థి కోడిపుంజు కత్తి తగిలి పొట్ట పగిలి కార్జం, పేగులు బైటకు వెళ్లాయి . వేల రూపాయల విలువజేసే పుంజులు కావడం అందులోనూ గెలుపు రుచిమరిగినవి కావడంతో వాటిని ఎలాగైనా బ్రతికించుకోవాలని యజమాని వైద్యం కోసం నేడు ప్రాంతీయ పశు వైద్యశాలకు తీసుకువచ్చారు . పందెం కోళ్ల గాయాల తీవ్రతను పరిశీలించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య ,శస్త్ర చికిత్సలు నిర్వహించి కాలేయం పేగులు యథాస్థానంలో సరిచేసి పగిలిన పొట్టను అతికించి , మిగిలిన పదిగాయాలను అతికించి విజయవంతంగా శస్త్ర చికిత్స ముగించారు. అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ గతంలో కత్తులు తగిలి గాయాలయ్యేవి కానీ ఇలా పొట్టలు పగిలిన చరిత్ర లేదని , ప్రత్యర్థి పుంజు బలమైన దెబ్బ వేయడంతో విచక్షణ కోల్పోయిన పుంజు తాను చనిపోయినా ప్రత్యర్థిని వదలకూడదనే కసితో ఎడా పెడా కాలి కత్తితో దాడి చేయడంతో ఇలా పొట్ట పగిలి ఉంటుందని, ఇది అత్యంత అరుదైన ఘటన అని అన్నారు శస్త్ర చికిత్సలో సిబ్బంది రాజు చంద్రకళ పాల్గొన్నారు .



# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించడమే ప్రభుత్వ లక్ష్యం

## -గ్రామ సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్








**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే మే11:**

విద్యార్థులు చదువు తో పాటుగా అన్ని రంగాల్లో రాణించడమే ప్రజా పాలన ప్రభుత్వం లక్ష్యం అని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. సోమవారంరోజు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన విద్యవారోత్సవాలు మండల కేంద్రంలోని నీ ప్రభుత్వ పాఠశాలలో ఎంఈఓ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేసవి కాలంలో విద్యార్థులు ఆట పాటలతో పాటుగా కంప్యూటర్ శిక్షణ, స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, స్టచింగ్, ఇండోర్ గేమ్స్ మొదలగునవి ప్రత్యేక శిక్షణ శిబిరం లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇట్టి కార్యక్రమాన్ని విద్యార్థులు అందురు సద్వినియోగం చేసుకొని సమ్మర్ క్యాంపులు విజయవంతం చేయాలని కోరారు. విద్యార్థుల తల్లి దండ్రులు విద్యార్థులను ఈ శిబిరాలకు వచ్చేలా చూడాలని సూచించారు. అంతరం హరిజన వాడ లో భవిత సెంటర్ ను ప్రారంభించారు. మోడల్ స్కూల్ లో, జెడ్ పి హెచ్ఎస్ పాఠశాలలో, ప్రభుత్వ జూనియర్ కళాశాల లో విద్యా వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మొహమ్మద్ షన్ను, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ భానుప్రసాద్, జెడ్ పి హెచ్ ఎస్ హెచ్ఎం రాములు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మోడీ శేఖర్, వార్డ్ సభ్యులు అందే అరుణ్ కుమార్, మార్గం వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

## గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 13 ఫిర్యాదులు స్వీకరణ : జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, ఐపీఎస్.,

**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 11)**

జోగుళాంబ గద్వాల్ జిల్లా ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో డి.ఎస్పీలు సర్కిల్ అధికారుల సమక్షంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు ఐపీఎస్ తెలిపారు.గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 13 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని అన్నారు పోలీస్ అధికారులు సిబ్బంది పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి వారి వినతులు ఫిర్యాదులను స్వీకరించి అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు.తద్వారా ప్రజల్లో పోలీస్ శాఖపై భరోసా నమ్మకం పెరుగుతుందని అన్నారు.గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి వాటి పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం వల్ల వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. వచ్చిన ఫిర్యాదుల్లో భూ వివాదాలకు సంబంధించినవి 06 ప్లాట్ల ఆక్రమణకు సంబంధించినది 01 గొడవలకు సంబంధించినవి 02 బంగారు దొంగతనానికి సంబంధించినది 01 ఇతర అంశాలకు సంబంధించినవి 03 ఫిర్యాదులు ఉన్నాయి అని తెలిపారు



# ఖమ్మం సివిఆర్ ఫంక్షన్ హాల్‌లో మాదిగ ఉద్యోగుల సమాఖ్య విస్తృత స్థాయి సమావేశం



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ఖమ్మం సీవీఆర్ పంక్షన్ హాల్ లో జరిగిన మాదిగ విశ్రాంత ఉద్యోగుల సమాఖ్య మరియు జిల్లా మాదిగ ఉద్యోగుల సమాఖ్య సమావేశంలో రాష్ట్ర మరియు జిల్లా నాయకత్వాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, రాష్ట్ర అధ్యక్షుడు గా కొత్తపల్లి గురుప్రసాద్ ,, ప్రధాన కార్యదర్శి గా డాక్టర్ పి.ప్రసాద్ ,,గౌరవ అధ్యక్షులు గా డాక్టర్ పొట్టపింజర మోహన్ రావు , ట్రెజరర్ గా పాములప్రకాశ్ , మోదుగు మోహన్ రావు , హెచ్చు గోపయ్య, ఇనపనూరి ప్రదీప్ కుమార్ ,జిల్లా అధ్యక్షుడు గా మడుపల్లి బాబు , కార్యదర్శి గా చెరుకుపల్లి వెంకయ్య ,ట్రెజరర్ గా టేకుమట్ల వెంకయ్య ,పల్లె ఆదాం ,గొల్లమందల నర్సయ్య ,పొట్టపింజర వెంకటప్పారావు , ఇనపనూరి శివాజీ , ఇనపనూరి సాగర్ ,గట్టిగొండ దుర్గయ్య ,సగ్గుర్తి మోషే ,కోట నాగేశ్వరరావు బాధ్యతలు చేపట్టారు,జిల్లా మాదిగ ఉద్యోగుల సమాఖ్య గౌరవ అధ్యక్షుడు గా తెళ్ళపుట్ట జమలయ్య , అధ్యక్షుడు గా మేళ్ళచెర్వు బాబు , ప్రధాన కార్యదర్శి గా పొట్టపింజర రాము , వర్కింగ్ ప్రెసిడెంట్ గా జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు ,తేళ్ళూరి యాదగిరి , జిల్లా శంకర్ (ఏఈ) ,చెరుకుపల్లి మురళి, చిన్న లక్ష్మణ్ రావు , కార్యదర్శులు గా కారుమంచి దయాకర్ రావు , చిలుకూరి ఐజాక్ , అద్దంకి గోపాలకృష్ణ , ట్రెజరర్ గా దూరి జయరాజ్ , కిన్నెర ఆనంద్ , అసోసియేట్ అధ్యక్షులు గా బొడ్డు సంజీవరావు ,ఖమ్మం పాటి సుభాష్ బాబు ,తిప్పర్తి అశోక్ (ఆర్ఐ),కొలికపోగు శ్రీనివాస్ రావు (ఎచ్ ఎం ), శ్రీనివాస్ రావు (రెవెన్యూ)యాకోబు (ఆర్ ఐ ), కుటుంబ రావు (పి సి ) , వెంకటేశ్వరరావు (పీసీ ) కోట ఆదినారాయణ ,కోట వెంకట్ ,దారెల్లి వెంకయ్య ,గుర్రం రామారావు , మహిళా అధ్యక్షురాలు శ్రీమతి లతా, కార్యదర్శి గా ఝాన్సి లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు,ముఖ్య అతిథులు మరియు ఎన్నికల అధికారులుగా కోట రవికుమార్ (యంఆర్ఓ), మోదుగు వేద్రాద్రి (యస్ టి ఓ) , సైదులు (రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్) వ్యవహరించారు,ఈ సందర్భంగా సంఘనేతలు మాట్లాడుతూ రానున్న రోజుల్లో పద్మశ్రీ మందా క్రిష్ణ మాదిగ ని ముఖ్యమంత్రి గా చేయడానికి వారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం లో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు, జిల్లా మరియు రాష్ట్రం లో మాదిగ ఉద్యోగ సంఘం పటిష్టతకు అందరూ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు, ఈరోజు ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి 150 మంది ఉద్యోగులు హాజరైనారు,

# డిగ్రీ కళాశాలలో ఘనంగా విద్య వారోత్సవాలు నిర్వహణ

**అతిథుల చేతుల మీదుగా విద్యా వారోత్సవాల పోస్టర్ విడుదల**



**ములుగు జిల్లా ఏటూరునాగారం మే11(మీడియా టుడే)**

ములుగు జిల్లా ఏటూరునాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మే 11, 2026న 'విద్యా వారోత్సవాలు' ఘనంగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం మరియు కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' అనే 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈ ఏడు రోజుల ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. రేణుక ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ప్రారంబించారు.ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన పుర ప్రముఖులు శ్రీ పెండ్యాల ప్రభాకర్, వాసుదేవ్, రవి, కిరణ్, మధు, రవీంద్రనాథ్ ఠాగూర్ మరియు మహమ్మద్ హుస్సేన్‌లను కళాశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు.అధితుల చేతుల మీదుగా విద్యా వారోత్సవాల పోస్టర్‌తో పాటు, రాబోయే విద్యా సంవత్సరానికి సంబంధించిన కళాశాల అడ్మిషన్ కరపత్రాలను కూడా విడుదల చేశారు. విద్యా వారోత్సవాలషెడ్యూల్ రాష్ట్రవ్యాప్తంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో మే 11 నుండి మే 16, 2026 వరకు ఈ విద్యా సంబంధిత కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ డి. నవీన్, సిహెచ్. వెంకయ్య, డాక్టర్ పి. జ్యోతి, కనీస్ ఫాతిమా, సంపత్, జీవవేణి, భావన, భాస్కర్, శ్రీకాంత్, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.ప్రస్తుతం కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియ కూడా కొనసాగుతోంది. ఆసక్తి గల విద్యార్థులు (దోస్త్ పోర్టల్) ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలియజేశారు.

# సూర్యాపేట జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా గుండు రామాంజి గౌడ్ నియామకం

**మీడియా టుడే గరిడేపల్లి మే11:**



సూర్యాపేట జిల్లా సర్పంచుల ఫోరం నూతన అధ్యక్షుడిగా గరిడపల్లి మండలం, రాయినిగూడెం సర్పంచ్ గుండు రామాంజి గౌడ్ సోమవారం నియమితులయ్యారు. రాష్ట్ర భారీ నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కాయితి ఆశాదీప్ రెడ్డి నియామక పత్రం అందజేశారు?అంకితభావం?మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తగా రామాంజి గౌడ్ గుర్తింపు పొందారు. ?గరిడపల్లి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా..?జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్‌గా..వివిధ హోదాల్లో పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా, నమ్మకస్తుడిగా పేరున్న రామాంజి గౌడ్‌కు జిల్లా స్థాయి బాధ్యతలు అప్పగించడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.??తన నియామకంపై రామాంజి గౌడ్ స్పందిస్తూ.. తనపై నమ్మకముంచి జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ?కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డికి,?తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు కి ,?నాయకులు సర్వోత్తమ్ రెడ్డి, పటేల్ రమేష్ రెడ్డి, వేనారెడ్డి కి,?జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులకు, హుజూర్ నగర్ నియోజకవర్గ మరియు గరిడే పల్లి మండల నాయకులకు, సర్పంచులకు కృతజ్ఞతలు తెలియజేశారు.?జిల్లాలోని సర్పంచులందరినీ సమన్వయం చేసుకుంటూ, గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు నిరంతరం శ్రమిస్తానని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి, సర్పంచుల ఆత్మగౌరవాన్ని కాపాడడానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

**విద్యార్థులకు నాణ్యమైన విద్య, మౌలిక వసతుల కల్పనే ప్రాధాన్యం**

**విద్యా ప్రమాణాల మెరుగుదలకు అంకితభావంతో కృషి చేయాలి**

**కళాశాల అభివృద్ధికి పూర్తి సహకారం ఉంటుంది**

**కూనంనేని సాంబశివరావు,**



**కొత్తగూడెం: మే 11 మీడియా టుడే**

ప్రభుత్వ డిగ్రీ కళాశాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నియోజకవర్గంలోనే ఒక ఆదర్శవంతమైన విద్యాసంస్థగా తీర్చిదిద్దాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం కొత్తగూడెంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లక్ష్మీదేవిపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పేద విద్యార్థులకు ఉన్నత చదువులను చేరువ చేయడంలో ప్రభుత్వ కళాశాలల పాత్ర కీలకమని, విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి లోటు రాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. కళాశాలలో అకడమిక్ ప్రణాళికలు, విద్యార్థుల హాజరు శాతం, ల్యాబ్, లైబ్రరీ వసతులపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు. అధ్యాపకులు కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మార్గనిర్దేశకులుగా నిలవాలని కోరారు. కళాశాల భవన మరమ్మతులు, అదనపు గదుల, సిబ్బంది కొరత, విద్యా పరికరాలు వంటి అంశాలను తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. బాధ్యతాయుతమైన విద్యా బోధనతో కళాశాల ప్రతిష్టను పెంచాలని ఆయన సిబ్బందికి సూచించారు.

# ఆర్మూర్ అయ్యప్ప సేవా సమితి నూతన కార్యవర్గం ఎన్నిక



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 11:**

ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని జంబి హనుమాన్ ఆలయ ప్రాంగణంలో ఆర్మూర్ అయ్యప్ప సేవా సమితి నూతన కార్యవర్గాన్ని గురుస్వాముల సమక్షంలో సోమవారం నూతన అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకొని ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన అధ్యక్షునిగా పుట్టి మురళి, కార్యదర్శిగా మీసాల రవి, కోశాధికారిగా గాజరెడ్డి నర్సారెడ్డి, గౌరవ అధ్యక్షులుగా పెంట జలంధర్, సలహాదారులుగా జనార్ధన్ గౌడ్, రెడ్డి ప్రకాష్, పోల సుధాకర్, మసాలా సత్యనారాయణ, కాటిపల్లి వెంకటరెడ్డి(పెద్దకాటి), నూతుల శ్రీనివాస్, దత్తు ప్రభు, తిరుపతి రెడ్డి, కొట్టాల సుమన్, వందన లక్ష్మీనారాయణ, ఖందేష్ శ్రీనివాస్, గంట విప్లవ్, పూల నర్సయ్య, పూజ నరేందర్, ఉపాధ్యక్షులుగా బాలాజీ గంగామోహన్, కత్రాజీ ఉదయ్, నందు, దొడ్ల గోపాల్, గటడి గంగా మోహన్ (పెర్కిట్), మహేష్ మో.. మోటార్స్ మహేష్, సహాయకోశాధికారిగా షేర్ ఒడ్డేన్న, సంయుక్త కార్యదర్శిలుగా సియట్ అశోక్, పూల ప్రసాద్, ఏనుగు రాహుల్, బాశెట్టి రాజేందర్ (పెర్కిట్), రాజేందర్ (బాపు), భజన మండలి సాంస్కృతిక కార్యక్రమాల ఇన్చార్జిగా శ్రీహరి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా మగ్గిడి వెంకటేష్, నూతుల జైపాల్, జన్నెపల్లి రంజిత్, ధన్పాల్ శివ, శుభం, సభ్యులుగా గోల్డ్ కిషన్, కాసుల నవీన్, గంగాధర్ గౌడ్, గుజరాతి సాగర్, సర్జికల్ రాజేష్, తదితరులను నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ తనకు అప్పగించిన గురుత్వర బాధ్యతను శ్రద్ధతో, భక్తితో అయ్యప్ప సేవా సమితి అభివృద్ధి కోసం పాటుపడతానని, నూతన ఆలయ నిర్మాణానికి, అయ్యప్ప మాల ధారణ సమయంలో స్వాములకు మౌలిక వసతులు, మాస పూజ, అన్న వితరణ సమయంలో తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన, కృషి చేసిన గురు స్వాములు అందరికీ పాదాభివందనాలు తెలియజేశారు. ప్రతి అయ్యప్ప స్వామి భక్తులతో మమేకమై, గురు స్వాముల సలహా సూచనల మేరకు సేవ సమితి అభివృద్ధికి పాటుపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గ సభ్యులతోపాటు, కౌన్సిలర్లు సడక్ వినోద్, నర్మే నవీన్, సురేష్, నరేష్, అల్జాపూర్ మహేందర్, మీసాల రాజేశ్వర్, గిరీష్, సృజన్, గంగాధర్, మీసాల మహేష్, పూల నాగి తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు పారితోషకాల చెల్లింపులో ప్రభుత్వ తీరు బాధాకరం : సీఐటీయూ

**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా ప్రతినిధి( మే 11)**



ఆశ వర్కర్లకు పారితోషకాల చెల్లింపులో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు తీవ్ర బాధాకరమని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ అన్నారు.రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వృద్ధులు మహిళలు బాలింతలు వంటి వారికి సేవలు అందిస్తూ నిరంతరం ప్రజాసేవలో ఉన్న ఆశ వర్కర్లకు పారితోషకాల చెల్లింపులో ప్రభుత్వ అనుసరిస్తున్న తీరు తీవ్ర బాధాకరమని అన్నారు. ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయల సంక్షేమ పథకాల ప్రకటిస్తూ పనిచేస్తున్న ఆశాలకు పారితోషకాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయడం సరైనది కాదన్నారు.పనిచేసినప్పటికీ నెల నెల పారితోషకాలు సక్రమంగా ఇవ్వాలని అధికారులు ప్రభుత్వం . చుట్టూ తిరగాల్సిన దయనీయ స్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వైద్యశాఖ జారీ చేసిన అన్ని రకాల విధులు నిర్వహిస్తున్నప్పటికీ నెలనెలా సక్రమంగా పారితోషకాలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్(సిఐటియు అనుబంధం) జిల్లా కార్యదర్శి సునీత మాట్లాడుతూ ఆశ వర్కర్లకు ఏప్రిల్ నెల పారితోషకము ఇవ్వలేదని తక్షణమే పెండింగ్ లో ఉన్న పారితోషకాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న పారితోషకాలు ఇవ్వాలని ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయాలని తాము దశలవారీగా ఆందోళన చేస్తున్నామని అందులో భాగంగా ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్లకు వినతిపత్రం సమర్పిస్తున్నామని తెలియజేశారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి ఫిక్స్డ్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం పెంచిన 1500 పారితోషకం వెంటనే అమలు చేయాలని ఎగ్జామ్ డ్యూటీలకు అదనపు పారితోకాన్ని ప్రభుత్వం నిర్ణయించాలని 50 లక్షల ఇన్సూరెన్స్ 50 వేల మట్టి ఖర్చులకు వెంటనే జీవో విడుదల చేయాలని తమకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేని పక్షంలో దీర్ఘకాల ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు కాంతమ్మ రేణుక శ్రీదేవి నాగప్రమీల జయమ్మ ఏసమ్మ తెలుగు పద్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

**- కలెక్టర్ అంకిత్ - పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు**

**- వేసవి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచన**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే11(మీడియా టుడే):**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక – – 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలు సోమవారం జిల్లాలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ అంకిత్ జూలూరుపాడు మండలంలో విస్తృతంగా పర్యటించి పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు.దండు తండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సుమారు రూ.2 లక్షల వ్యయంతో చేపట్టనున్న బాలుర మరుగుదొడ్ల నిర్మాణ పనులకు కలెక్టర్ శంకుస్థాపన చేశారు. పాఠశాలల్లో పరిశుభ్రత, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.అనంతరం పాపకొల్లు పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి ఇంకుడు గుంతల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అక్కడ నిర్వహిస్తున్న వేసవి శిబిరాన్ని పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులు శిబిరాల్లో చురుకుగా పాల్గొని కొత్త విషయాలు నేర్చుకోవాలని ప్రోత్సహించారు.పదో తరగతి ఫలితాల్లో మండల స్థాయిలో మొదటి స్థానం సాధించిన విద్యార్థిని పూజితను అభినందించిన కలెక్టర్, క్రమశిక్షణతో చదివితే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని అన్నారు.జూలూరుపాడు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, కళాశాలలో నిర్వహిస్తున్న వేసవి శిబిరాన్ని ప్రారంభించిన కలెక్టర్, మ్యూజిక్, డాన్స్, పెయింటింగ్, కంప్యూటర్ స్కిల్స్, బేసిక్ కోడింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, స్పీడ్ మాథ్స్, యోగా వంటి అంశాల్లో శిక్షణ అందిస్తున్న విధానాన్ని పరిశీలించారు.విద్యార్థులతో మాట్లాడి వారికి అందిస్తున్న సదుపాయాలపై ఆరా తీశారు. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుని సృజనాత్మకతను పెంపొందించుకోవాలని సూచించారు. విద్యతో పాటు కళలు, క్రీడలు, సాంకేతిక నైపుణ్యాలపై కూడా దృష్టి పెట్టాలని తెలిపారు.పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల ప్రతిభా వికాసం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని, విద్యా వారోత్సవాల ద్వారా బోధనా ప్రమాణాలు, మౌలిక వసతులు మరింత మెరుగుపడతాయని జిల్లా కలెక్టర్ అంకిత్ పేర్కొన్నారు.ఈ ఈ కార్యక్రమాలలో కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, తాసిల్దార్ శ్రీనివాస్, ఎంఈఓ, సర్పంచులు, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు ప్రధానోపాధ్యాయులు ఎస్కే మీరా సాహెబ్ సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ హైదరాబాద్ పర్యటన వల్ల తెలంగాణ బీసీలకు ఒరిగింది ఏమిటి

**బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు సూటి ప్రశ్న**

**హైదరాబాద్ మే 12(మీడియా టుడే):**

ప్రధాని నరేంద్ర మోడీ హైదరాబాద్ పర్యటన వల్ల తెలంగాణలోని బీసీలకు ఒరిగింది ఏమిటి అని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు బిజెపి శ్రేణులను సూటిగా ప్రశ్నించారు.సోమవారం ఆయన హైదరాబాదులోని హిమాయత్ నగర్ లో గల బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో బీసీ ముఖ్య నాయకులు కలిసి పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ గంటకు పైగా సాగిన ఆయన ప్రసంగంలో నస తప్ప పసలేదని తెలంగాణ రాష్ట్ర శాసనసభలో బీసీలకు స్థానిక సంస్థల్లో 42% రాజకీయ రిజర్వేషన్ బిల్లుకు ఇక్కడ బిజెపి పార్టీ వారు మద్దతు తెలిపారని తీరా కేంద్రానికి పంపాక సంవత్సరకాలం గడిచిన ఎందుకు పెండింగ్లో ఉంచారో తెలంగాణ ప్రజలకు తెలియచెప్పితే బాగుండేదని బీసీల పట్ల ఎందుకు ఇంత కఠిన వైఖరి అవలంబిస్తున్నారో ఎందుకు జన గణనలో కుల గణన చేయకుండా కక్ష సాధిస్తున్నారో ఎందుకు తప్పించి తిరుగుతున్నారని ఆయన ప్రశ్నించారు.ఇప్పుడు గాని కుల గణన చేపట్టకపోతే బీసీలు మరో 10 ఏళ్లపాటు వెనుకబాటుతనానికి గురవుతారని ఈ విషయం బిజెపి పెద్దలకు తెలియదా అని రాష్ట్ర బిజెపి నేతలు మౌనం వీడి కేంద్రానికి చెందిన బిజెపి నేతలను ఒప్పించి కులగణను చేపట్టి తెలంగాణలో రానున్న ఎంపిటిసి ఎలక్షన్లో 42% రిజర్వేషన్ బిల్లు అమలు చేయించాకే ఈ రాష్ట్రంలో తిరగాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బాపురాజు తదితరులు పాల్గొన్నారు.



# జనగణన ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

**- కలెక్టర్ అంకిత్ - జూన్ 9 వరకు గృహ గణన ఆన్‌లైన్ నమోదు తప్పనిసరి**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే11(మీడియా టుడే):**



జనగణన కార్యక్రమంలో భాగంగా ప్రారంభమైన ఇంటింటి సర్వేను సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. సోమవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో సర్వే నిర్వహణపై దిశానిర్దేశం చేశారు.గృహ గణన ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని సూచించిన కలెక్టర్, ప్రత్యేక చార్జ్ అధికారులు, సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. సర్వే పూర్తైన అనంతరం ప్రతిరోజూ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి అప్లోడ్ చేయాలని సూచించారు.సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యూమరేటర్ కిట్లు అందుబాటులో ఉన్నాయని, అవసరమైతే అదనపు కిట్లు కూడా సమకూరుస్తామని తెలిపారు. సోమవారం ప్రారంభమైన గృహ గణన ప్రక్రియ జూన్ 9 వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రతి ఇంటిని సందర్శించి ఇంటి నంబర్, గదుల సంఖ్య, కుటుంబ సభ్యుల వివరాలు, తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు, వాహనాలు, మొబైల్ నంబర్ తదితర సమాచారాన్ని సేకరిస్తారని వివరించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల రూపకల్పన, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఈ గణాంకాలు కీలకమని పేర్కొన్న కలెక్టర్, అధికారులు సమన్వయంతో పనిచేసి జనగణన సర్వేను విజయవంతం చేయాలని సూచించారు.

# ఆరోగ్య కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యం సహించం

**- డీఎంహెచ్‌వో డా. తుకారం రాథోడ్**

**ఫీల్డ్ స్థాయిలో నిరంతర పర్యవేక్షణకు ఆదేశాలు**

**టీకా కేంద్రాల్లో ఏఈఎఫ్ఐ కిట్ తప్పనిసరి**

**స్టాక్ రిజిస్టర్లు, ఆర్టీఐ డేటా అప్‌డేట్‌పై ప్రత్యేక దృష్టి**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే11(మీడియా టుడే):** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ ప్రోగ్రాం ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో అమలవుతున్న అన్ని ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.ప్రతి కార్యక్రమంపై ఫీల్డ్ వైజ్ సూపర్వైజర్లు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, ప్రోగ్రాం ఆఫీసర్లు కూడా ఆరోగ్య సెషన్లను ప్రత్యక్షంగా పరిశీలించాలని ఆదేశించారు. ప్రతి ఇమ్యునైజేషన్ సెషన్‌లో టీకాల అనంతరం సంభవించే అవాంఛనీయ ఘటనలను ఎదుర్కొనేందుకు అవసరమైన ఏ ఈ ఎఫ్ ఐ కిట్‌ను ప్రతి వ్యాక్సినేషన్ కేంద్రంలో తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని తెలిపారు.జిల్లాలోని సూపర్వైజర్లు తమ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఫిక్స్‌డ్ టూర్ ప్రోగ్రామ్ సిద్ధం చేసి జిల్లా కార్యాలయానికి సమర్పించాలని సూచించారు. ఆదేశాలను పాటించని సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ఇంక్రిమెంట్లు నిలిపివేస్తామని హెచ్చరించారు.అదేవిధంగా ఆరోగ్య కేంద్రాల్లో స్టాక్ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించి, అందుబాటులో ఉన్న మందులు, సామగ్రి వివరాలను డిస్ప్లే బోర్డులపై నమోదు చేయాలని ఆదేశించారు. ఆర్టీఐ డేటాను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని తెలిపారు.వీక్లీ ఐరన్ ఫోలిక్ యాసిడ్ సప్లిమెంటేషన్కార్యక్రమాన్ని ప్రోగ్రాం ఆఫీసర్లు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. అలాగే ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే స్నేహ మీటింగ్‌లలో బాల్య వివాహాలు, రక్తహీనత, బాల కార్మిక వ్యవస్థ వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున సంబంధిత మండలాల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ ప్రతాప్, డాక్టర్ రాందాస్, డాక్టర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జడ్పీటీసీ పెండెం శ్రీనివాస్ గౌడ్



**మీడియా టుడే గరిడేపల్లి మే11:** గరిడేపల్లి మండలంలోని కీతవారిగూడెం కు చెందిన అమరగాని బక్కయ్య గౌడ్ కూతురు వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం ఆనందంగా ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతో జనగణనా విజయవంతం చేద్దాం

**సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్**



**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే మే11:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకశీ గా చేపట్టిన జనగణన ను ప్రజల సహకారం తో విజయవంతం చేసుకుందాం అని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. సోమవారం రోజు మండల కేంద్రంలోని జీపీ వద్ద ఎన్యూమీరేట్ల ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రజల వివరాలను సవివరంగా నమోదు చేయాలని అన్ని గృహాలను తప్పక సందర్శించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జీపీ కార్యదర్శి ఆంజనేయులు ఉపసర్పంచ్ ఎండీ షన్న, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పన కోసం 40 లక్షల రూపాయల పనులకు శంకుస్థాపన



**మీడియా టుడే గరిడేపల్లి మే11:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం గరిడేపల్లి నందు విద్యా వారోత్సవాలలో భాగంగా మౌలిక వసతుల కల్పనలో భాగంగా 40 లక్షల రూపాయల పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్ సరోజ , మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ , శ్రీమతి మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్ సర్పంచి , ప్రత్యేక అధికారి వై శైలజ , ఎం పి ఓ ఇబ్రహీం , ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు జె సాయిల్ , ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, సిఆర్పిలు వెంకటేశ్వర్లు గౌడ్, రాములు గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**నిజమైన ఓటరు ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలి**

**రాజకీయ పార్టీలతో సమీక్ష సమావేశాలు నిర్వహించాలి**

**తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**




**ములుగు జిల్లా మే11(మీడియా టుడే)** ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా తాజా ఓటరు జాబితాను ఎస్ఐఆర్ జాబితాతో మ్యాపింగ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం తెలంగాణ చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ములుగు జిల్లా నుంచి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో రాబోయే 15 రోజుల్లో కనీసం 90 శాతం మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచించారు. స్టేషన్ ఘన్‌పూర్, అశ్వారావుపేట వంటి నియోజకవర్గాలు ఇప్పటికే 80 శాతానికి పైగా మ్యాపింగ్ పూర్తి చేశాయని తెలిపారు. ఒడిశా రాష్ట్రం ఇప్పటికే 90 శాతం, కర్ణాటక 81 శాతం, మహారాష్ట్ర 68 శాతం మ్యాపింగ్ పూర్తి చేశాయని, తెలంగాణ ఇంకా వెనుకబడి ఉందని పేర్కొన్నారు.జిల్లా ఎన్నికల అధికారులు తమ బృందాలను ప్రోత్సహించి మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. మ్యాపింగ్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధుల పాత్ర కేవలం ఇళ్ల గుర్తింపు, వ్యక్తుల గుర్తింపుకు మాత్రమే పరిమితం కావాలని స్పష్టం చేశారు. ప్రైవేట్ వ్యక్తులు ఎస్ఐఆర్ మ్యాపింగ్ నిర్వహిస్తున్నారనే భావన ప్రజల్లో కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఎస్ఐఆర్ ప్రక్రియ కోసం అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లను అన్ని వనరుల నుంచి గుర్తించి నియమించుకోవాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రారంభమైన తర్వాత ప్రతిరోజూ ఫారాల పంపిణీ, సేకరణపై సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు.ప్రజలకు తమ ప్రాంతంలోని బీఎల్ఓ ఎవరో తెలిసేలా చర్యలు తీసుకోవాలని, నిజమైన ఓటరు తన ఓటు హక్కు కోల్పోకుండా చూడాలని ఆదేశించారు.మ్యాపింగ్ పురోగతిని పెంచేందుకు రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళల సహకారాన్ని కూడా వినియోగించుకోవాలని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. బీఎల్ఓల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ లక్ష్యాలకు అనుగుణంగా మ్యాపింగ్ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించి నియమిస్తున్నామని, రాజకీయ పార్టీలతో సమన్వయం చేసుకుంటూ పారదర్శకంగా ప్రక్రియ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రతి అర్హ ఓటరు పేరు సక్రమంగా మ్యాపింగ్ అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, ఎలక్షన్ సూపరింటెండెంట్ ఎండి సలీం,డిప్యూటీ తహసిల్దార్ నితీష్ కుమార్,సీనియర్ అసిస్టెంట్ మనోహర్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు

# అర్ధరాత్రి తవ్వకాలతో 800 ఏళ్ల కాకతీయ శివాలయం ధ్వంసం

**గుప్త నిధుల కోసమే కుట్ర జరిగిందన్న హరీశ్ రావు**

**ఇంటిగ్రేటెడ్ స్కూల్ టెండర్లలో రూ.500 కోట్ల కుంభకోణం ఆరోపణలు**



**వరంగల్ జిల్లా బ్యూరో మే 11,మీడియా టుడే.** నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం పేరుతో ధ్వంసమైన 800 ఏళ్ల చారిత్రక కాకతీయుల నాటి మట్టికోట శివాలయాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు సందర్శించారు. కూల్చివేతకు గురైన ఆలయ ప్రాంగణంలో స్థానికులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, శంకర్ నాయక్, వినయ్ భాస్కర్, ఆరూరి రమేష్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.రేవంత్ రెడ్డి పాలనలో బడులు మాత్రమే కాదు, గుడుల విధ్వంసం కూడా జరుగుతోందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన "మన ఊరు-మన బడి" కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు.అశోక్ నగర్‌లో కాకతీయ గణపతి దేవుడు నిర్మించిన 800 ఏళ్ల చారిత్రక శివాలయాన్ని ఉద్దేశపూర్వకంగానే కూల్చివేశారని ఆరోపించారు. ఆలయ రక్షణ కోసం ఉన్న భారీ మట్టి ఆనకట్టను తొలగిస్తూ గర్భగుడి వరకు వెళ్లి ధ్వంసం చేశారని అన్నారు. రాత్రి 12 గంటల నుంచి 1 గంట మధ్య గర్భగుడి కింద 24 అడుగుల లోతులో భారీ తవ్వకాలు నిర్వహించారని, ఇది గుప్త నిధుల వేట కోసమే జరిగిందని ఆరోపించారు."స్కూల్ కట్టే పనైతే పగలు చేయొచ్చు.. అర్ధరాత్రి ఎందుకు తవ్వకాలు చేశారు?" అంటూ ప్రశ్నించారు. పురావస్తు శాఖ జిల్లా అధికారి ఈ నెల 7న కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని, మిషనరీ సీజ్ చేయలేదని మండిపడ్డారు. దీని వెనుక ప్రభుత్వ పెద్దల హస్తం ఉందని ఆరోపించారు.బీఆర్ఎస్ హయాంలో దేవాలయ భూమిగా నమోదైన స్థలం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ భూమిగా ఎలా మారిందని ప్రశ్నించారు. గుడి చుట్టూ చాలినంత స్థలం ఉన్నప్పటికీ ఆలయాన్నే ఎందుకు కూల్చారని నిలదీశారు. 1958 పురావస్తు చట్టం ప్రకారం వందేళ్లు దాటిన కట్టడాలను ఆర్కియాలజీ శాఖ పరిధిలోకి తీసుకోవాలని, ఈ చారిత్రక ఆలయాన్ని యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ఇక ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల టెండర్లలో భారీ కుంభకోణం జరిగిందని హరీశ్ రావు ఆరోపించారు. రాష్ట్రంలోని 76 స్కూళ్ల టెండర్లన్నీ 4.86 శాతం నుంచి 4.99 శాతం ఎక్సెస్‌తోనే కేటాయించారని, దీని ద్వారా సుమారు రూ.494 కోట్ల ప్రజాధనం లూటీ అయ్యిందన్నారు. నర్సంపేట ప్యాకేజ్-8లో రూ.136 కోట్ల పనిని రూ.142 కోట్లకు అప్పగించారని తెలిపారు.రిటైర్డ్ అధికారిని చీఫ్ ఇంజనీర్‌గా నియమించి టెండర్ల వ్యవహారాన్ని నడిపించారని ఆరోపించారు. "కాంట్రాక్టర్లు నా మనుషులే అయితే వెంటనే టెండర్లు రద్దు చేయండి" అంటూ సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో 5 శాతం కంటే ఎక్కువ ఎక్సెస్ టెండర్లు ఇవ్వలేదని పేర్కొంటూ, మొబిలైజేషన్ అడ్వాన్స్ రద్దు చేసి ప్రజాధనం దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు లక్ష్యాలను ప్రతి శాఖ పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**-ప్రతి శాఖకు నోడల్ అధికారిని నియమించి ఉద్యోగులను సభ్యత్వ నమోదుకు ప్రోత్సహించాలి.**


**-200 మందికి పైగా ఉద్యోగులు ఉన్న శాఖలు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు లక్ష్యాలను ప్రతి శాఖ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమం అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యత్వంపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి జిల్లా అధికారులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదుకు అధికారులు పూర్తి సహకారం అందించాలని, ప్రతి శాఖలోని ఉద్యోగులను సభ్యత్వం నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి శాఖకు ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి సభ్యత్వ నమోదు ప్రక్రియను పర్యవేక్షించాలని, ప్రతి శాఖకు లక్ష్యాలను నిర్ధారించి వాటిని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి అధికారి స్వయంగా సభ్యత్వం నమోదు చేసుకోవాలని సూచించారు.అత్యవసర సమయాల్లో రెడ్ క్రాస్ సొసైటీ సేవలు ఎంతో ఉపయోగపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల నుంచి కనీసం సుమారు వెయ్యి సభ్యత్వాలు నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకోవాలని తెలిపారు. ముఖ్యంగా రెవెన్యూ, విద్య, వైద్య ఆరోగ్య, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, ఆర్ అండ్ బి తదితర శాఖలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. 200 మందికి పైగా ఉద్యోగులు ఉన్న శాఖలు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వాల నమోదుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# శాతవాహన ఫార్మసీ కళాశాలలో అనిమల్ హౌస్ (జంతు శాల) ప్రారంభోత్సవము

**ఫార్మసీ ప్రయోగాల కలల ప్రాజెక్ట్ - ఆచార్య ఉమేశ్**




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 11:** కరీంనగర్ లోని మానేరు డామ్ పక్కన శాతవాహన ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ వారోత్సవాల సందర్భంగా "యానిమల్ హౌస్" ఉపకులపతి ఆచార్య యు ఉమేష్ కుమార్ ప్రారంభోత్సవం చేస్తూ ఈ జంతు ప్రయోగశాల, జంతువులకు ఆశ్రయం కల్పించి వాటిని సంరక్షించడానికి, ప్రీ క్లినికల్ రీసెర్చ్ చేయడానికి, విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందిస్తూ, కొత్త ఔషధ ఆవిష్కరణలలో భద్రత, సమర్థతను నిర్ధారించడానికి బి ఫార్మసీ, ఎం ఫార్మసీలలో కొత్త ఆవిష్కరణలను చేయడానికి కొత్త పరిశోధనలను చేసి అంతర్జాతీయ స్థాయిలో సదస్సులలో పాల్గొనడానికి అధ్యాపకులకు ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ జంతు శాల ద్వారా ఏదైనా కొత్త ఔషధాన్ని కనుగొనినప్పుడు మనుషులలో ఉపయోగించడానికి ముందు దాని భద్రతను జంతువులలో పరీక్షించి నిర్వహించడానికి విద్యార్థులకు ఔషధ నిర్వహణ జీవ సంబంధమైన యంత్రాంగాల విషయాలను నేర్చుకోవడానికి వీలు కల్పిస్తుందన్నారు.రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ మాట్లాడుతూ పరిశోధనలో భాగంగా ఫార్మకాలజీకి ఈ జంతు శాల వెన్నెముక వంటిదని జీవ వ్యవస్థలో మనం వేసుకునే మందులు ఎలా తయారు చేయబడతాయి ఎలా పంపిణీ చేయబడతాయి అవి మానవ శరీరంపై ఏ రకంగా పనిచేస్తాయో తెలియజేయడానికి ముందుగా జంతువులపై ప్రయోగాలు చేసిన తర్వాత ప్రచారంలోకి వస్తాయని, ఈ జంతుశాల వల్ల ఫార్మసీ పరిశోధనలలో మరింత ముందుకు వెళ్లడానికి ఆస్కారం ఉంటుందని తెలియజేశారు.కళాశాల ప్రిన్సిపాల్ డా.శ్రీశైలం, సీడీసీ డీన్ డా. జాఫర్, డా. శ్రీవాణి, డా. నజీముద్దీన్ మున్వర్, అధ్యాపకులు డా. క్రాంతి, డా. అనిల్ డా.భాగ్యలక్ష్మి, డాక్టర్ శ్రీవిద్య, డా. అశ్విని, డా. అర్చన, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మీడియా టుడే

మంగళవారం, మే 12, 2026

# తెలంగాణ గడ్డపై గెలిచేది బీజేపీయే

**మోదీ సభతో స్పష్టమైన సంకేతాలు అందాయి**

**రాష్ట్రం అప్పుల ఊబి నుంచి బయటపడాలంటే బీజేపీ రావాల్సిందే**

**.. ఎంపీ ఈటల రాజేందర్ ధీమా**



మీడియా టుడే,?మేడ్చల్ జిల్లా ప్రతినిధి (మే 11): రాబోయే ఎన్నికల్లో తెలంగాణ గడ్డపై భారతీయ జనతా పార్టీ విజయం సాధించబోతోందని, ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభ ద్వారా ఆ సంకేతాలు స్పష్టంగా అందాయని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని సభ దిగ్విజయమైన సందర్భంగా సోమవారం కంటోన్మెంట్‌లోని గాయత్రి గార్డెన్స్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత పది రోజులుగా సభ విజయవంతానికి సహకరించిన మీడియా ప్రతినిధులకు, పార్టీ శ్రేణులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**కనీవినీ ఎరుగని రీతిలో జనసందోహం**

ప్రధాని సభకు ఊహించని రీతిలో ప్రజలు తరలివచ్చారని ఈటల పేర్కొన్నారు. "సభా ప్రాంగణంలో ఎంత మంది ఉన్నారో, బయట కూడా అంతే సంఖ్యలో ప్రజలు వేచి చూశారు. ముఖ్యంగా మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గ ప్రజలు ఈ సభకు భారీగా హాజరయ్యారు. ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, నార్త్ ఇండియన్ సమాజం, అపార్ట్‌మెంట్ అసోసియేషన్ల సహకారంతోనే ఈ విజయం సాధ్యమైంది" అని ఆయన కొనియాడారు.

**ప్రజా సమస్యలపై బీజేపీ పోరు**

రాష్ట్రంలో ప్రజా సమస్యలను పట్టించుకునే ఏకైక పార్టీ బీజేపీయేనని, తాను 365 రోజులు ప్రజలకు అందుబాటులో ఉంటానని ఈటల స్పష్టం చేశారు. త్వరలోనే నియోజకవర్గ స్థాయిల్లో కార్యకర్తల సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రం అప్పుల ఊబి నుంచి బయటపడాలన్నా, రైతు, విద్యార్థి సమస్యలు తీరాలన్నా బీజేపీ అధికారంలోకి రావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు.

**హామీల అమలులో ప్రభుత్వం విఫలం**

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఈటల విమర్శించారు. "కేంద్రం నుంచి వస్తున్న నిధుల వల్లే ఇక్కడ ప్రభుత్వం నడుస్తోంది. అధికారంలో ఉన్నప్పుడు మాటలు జాగ్రత్తగా మాట్లాడాలి. గతంలో కేసీఆర్ కూడా ప్రధాని వచ్చినప్పుడు 'మీ ప్రేమ చాలు' అని, వెళ్ళగానే 'ఏం ముఖం పెట్టుకుని వస్తారు' అని విమర్శించారు. ఆ మాటల వల్ల ఆయనకు పట్టిన గతి అందరికీ తెలిసిందే" అని ఎద్దేవా చేశారు.

**స్వదేశీ ఉత్పత్తులనే వాడదాం..**

ప్రపంచవ్యాప్తంగా యుద్ధ వాతావరణం వల్ల ఆర్థిక పరిస్థితులు భారంగా ఉన్నాయని, పెట్రోల్, గ్యాస్ ధరలు అమెరికాలో కూడా పెరిగాయని ఈటల గుర్తు చేశారు. ప్రధాని మోదీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ స్వదేశీ ఉత్పత్తులనే (మేక్ ఇన్ ఇండియా ) వాడాలని, విదేశీ మారక ద్రవ్యం వృథా కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. మీరు మెచ్చే పాలన అందిస్తామని, బీజేపీని ఆశీర్వదించాలని ఆయన కోరారు.

# ప్రభుత్వ భూముల్లో కబ్జాల పర్వం

**ప్రోత్సహిస్తున్న అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**ప్రజావాణిలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేశ్ ఫిర్యాదు**

**నిష్పక్షపాత విచారణ జరిపించాలని కలెక్టర్‌కు వినతి**




మీడియా టుడే,?మేడ్చల్ జిల్లా ప్రతినిధి (మే, 11): కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని ప్రభుత్వ భూముల్లో మళ్లీ కబ్జాలు పెరిగిపోతున్నాయని, కబ్జాదారులకు సహకరిస్తున్న అధికారులను వెంటనే బదిలీ చేయాలని సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమామహేశ్ డిమాండ్ చేశారు.

సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో ఆయన సీపీఐ నాయకులతో కలిసి అధికారులకు వినతిపత్రం అందజేశారు. హైడ్రా చర్యల తర్వాత మళ్లీ అక్రమ కట్టడాలు.. ఈ సందర్భంగా ఉమామహేశ్ మాట్లాడుతూ.. గాజులరామారంలోని సర్వే నంబర్లు 329, 342, 326, 307తో పాటు జగద్గిరిగుట్టలోని 348/1లో గల ప్రభుత్వ భూముల్లో గతంలో 'హైడ్రా' అధికారులు అక్రమ కట్టడాలను కూల్చివేశారని గుర్తు చేశారు. ఆ సమయంలో తగ్గుముఖం పట్టిన కబ్జాలు.. ఇటీవల మళ్లీ పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఇక్కడ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన అధికారి, ప్రస్తుతం డిప్యూటీ తాసిల్దార్‌గా తిరిగి రావడంతోనే కబ్జాలు పెరిగాయని ఆరోపణలు వస్తున్నాయని పేర్కొన్నారు. అధికారులే కబ్జాదారులకు సహకరిస్తే పేద ప్రజలు మోసపోయే ప్రమాదం ఉందని, తద్వారా ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని ఆయన హితవు పలికారు.

**?ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తాం..**

ప్రభుత్వ భూములను కాపాడడంలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ కబ్జాల వెనుక ఉన్న వారిపై నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపించాలని కోరారు. ఇదే అంశంపై ప్రజాభవన్‌లో ముఖ్యమంత్రికి కూడా ఫిర్యాదు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దామోదర్ రెడ్డి, శంకర్, రవికిషన్, ధర్మేంద్ర, సత్య ప్రసాద్, మండల కార్యదర్శి నరేంద్ర ప్రసాద్, అమరావతి బాబు, ప్రజానాట్య మండలి అధ్యక్షులు బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా ను కలిసిన రైతులు



మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 11 ఆర్మూర్ మండలంలోని రాంపూర్ గ్రామ రైతులందరూ ఆర్మూర్ పిఎసిఎస్ వచ్చి ఇక్కడి నుండి. కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూతుల శ్రీనివాస్ రెడ్డి తో కలిసి సబ్ కలెక్టర్ వద్దకు వచ్చి రాంపూర్ గ్రామ రైతుల పరిస్థితి వివరించడం జరిగింది. లారీలు ఇబంది లేకుండా చూడాలని అట్లాగే తమరు కూడా ఈ డివిజన్ పరిధిలో పూర్తిగా ఇదే సమస్య ఉందని సబ్ కలెక్టర్ కి చెప్పడం జరిగింది. మీరు కూడా క్షేత్రస్థాయిలో కొనుగోలు సెంటర్లని సందర్శించవలసిందిగా సబ్ కలెక్టర్ ని కోరడం జరిగింది. వారు వెంటనే రాంపురం గ్రామానికి వడ్లకు ఏడు లారీలు పంపిస్తాం వెంటనే అని సబ్ కలెక్టర్ చెప్పడం జరిగింది. అదేవిధంగా డివిజన్లో కూడా ఇలాంటి రైతులకు ఇబ్బంది లేకుండా తరుగు లేకుండా చూడాలని సబ్ కలెక్టర్ ని కోరడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతుల శ్రీనివాస్ రెడ్డి తో పాటు రాంపూర్ గ్రామ రైతులందరూ పాల్గొనడం జరిగింది.

# మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన

# బండి సాయి భగీరథ్‌ను తక్షణమే అరెస్టు చేయాలి

**-బాధిత యువతి కుటుంబానికి రక్షణ కల్పించాలి.**

**-కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ డిమాండ్.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి**

17 ఏళ్ల మైనర్ బాలికకు మద్యం తాగించి అత్యాచారానికి పాల్పడిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కెవిపిఎస్ జిల్లా కమిటీ తరఫున ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చట్టం ముందు అందరూ సమానులే అనేవిదంగా రాజ్యాంగబద్ధంగా పోలీసులు వ్యవహరించాలని చెప్పారు. బండి సాయి భగీరథ తన తండ్రి కేంద్ర హోంశాఖ మంత్రిగా ఉన్నాడనే అండదండతో తాను చదువుకున్న విద్యాసంస్థలలో ర్యాగింగ్ కు, భౌతిక దాడులకు పాల్పడటం, మద్యం మత్తులో సహా విద్యార్థులపై అరాచకాలు చేయడం పరిపాటిగా మారిందన్నారు. మైనర్ బాలికపై అత్యాచారం చేయడమే కాకుండా తమను హనీ ట్రాప్ చేశారని కేసులు తప్పుదోవ పట్టించడానికి కుట్రలు కుతంత్రాలు చేస్తున్నారని విమర్శించారు. బాధిత 17 ఏళ్ల యువతీ.. తన నిండు భవిష్యత్తును పాడు చేస్తున్నాడని, మొయినాబాద్ ఫామ్ హౌస్ లో తనకు మద్యం తాగించి మద్యం మత్తులో తనను నానా రకాల ఇబ్బందులు పెట్టారని తన తల్లితో కలిసి బెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుకి వస్తే పోలీసులు గంటల తరబడి నిరీక్షింపజేసి ఫిర్యాదు స్వీకరించారని చెప్పారు. రాష్ట్ర పోలీస్ యంత్రాంగం తక్షణమే స్పందించి మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన సాయి భగీరథ పై ఫోక్సో కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. బేటి బచావో బేటి పడావో వంటి అనేక నినాదాలు ఇస్తున్న బిజెపి సంస్కారం.. రేపిస్టులకు సత్కారాలు చేయటం.. అత్యాచారాలు చేయడంతో వారి మహిళల పట్ల చిత్తశుద్ధి చాటుకుంటున్నారని చెప్పారు. దేశం కోసం ధర్మం కోసం అంటూ దేశ ప్రజలను బుకాయిస్తున్నటువంటి మతోన్మాదులు మహిళల జీవితాలతో చలగాటమాడుతున్న స్థితిని ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. కేంద్ర హోం మంత్రి రాష్ట్ర ప్రభుత్వ నేతలను, పోలీసులను ప్రభావితం చేయడమే కాకుండా బాధిత యువతి కుటుంబాన్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని చెప్పారు. ఆ యువతికి ప్రాణహాని పొంచి ఉందని తక్షణమే సాయి భగీరథను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ డిమాండ్ చేస్తుందన్నారు. సాయి భగీరథను అరెస్ట్ చేయకపోతే సామాజిక, ప్రజాసంఘాలు, విద్యార్థి, యువజన సంఘాలు, మహిళా సంఘాలను కలుపుకొని జిల్లావ్యాప్త ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు.

# బేటీ బచావో మాటలకే పరిమితం!

**బండి సంజయ్ పదవికి వెంటనే రాజీనామా చేయాలి**

**ఫోక్సో కేసుపై నిష్పక్షపాత దర్యాప్తు జరగాల్సిందే**

**మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ డిమాండ్**



**మీడియా టుడే,?మేడ్చల్ జిల్లా ప్రతినిధి (మే 11):**

ఆడపిల్లల రక్షణ కోసం పెద్ద పెద్ద ఉపన్యాసాలు చేసే బీజేపీ నాయకుల తీరు 'చెప్పేవి శ్రీరంగనీతులు.. చేసేవి అపచారాలు' అన్న చందంగా ఉందని మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ విమర్శించారు. సోమవారం బోడుప్పల్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ సర్కార్ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రధాని నరేంద్ర మోదీ ఒకవైపు 'బేటీ పడావో - బేటీ బచావో' అంటూ నినాదాలు ఇస్తూ ఓట్లు అడుగుతుంటే, క్షేత్రస్థాయిలో మాత్రం అదే పార్టీ నాయకుల వల్ల ఆడపిల్లలకు రక్షణ కరువవుతోందని మండిపడ్డారు.

**పలుకుబడితో కేసు నీరుగార్చే ప్రమాదముంది..**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్‌పై ఒక మైనర్ బాలిక ఫిర్యాదు మేరకు ఫోక్సో కేసు నమోదు కావడం దారుణమని వజ్రేష్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కేసులో విచారణ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలంటే బండి సంజయ్ తక్షణమే తన కేంద్ర మంత్రి పదవితో పాటు ఎంపీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉంటూ అధికార పలుకుబడిని ఉపయోగిస్తే కేసు నీరుగారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

**?బీజేపీ మౌనం వెనుక ఆంతర్యమేమిటి?**

నిత్యం దేశం, ధర్మం అంటూ సిద్ధాంతాలు వల్లించే బీజేపీ నేతలు.. ఒక మైనర్ బాలికకు జరిగిన అన్యాయంపై ఎందుకు నోరు మెదపడం లేదని వజ్రేష్ యాదవ్ ప్రశ్నించారు. రాజకీయాలకు అతీతంగా బాధితురాలికి న్యాయం జరగాలని, ధర్మం పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే బండి సంజయ్ వెంటనే రాజీనామా చేసి విచారణకు సహకరించాలని ఆయన స్పష్టం చేశారు.

# జప్రభుత్వ పాఠశాలను బలోపితం చేయటమే ప్రభుత్వ లక్ష్యం

**గరిడేపల్లి మండల విద్యాధికారి పాను గోతు చత్రు నాయక్**




**మీడియా టుడే గరిడేపల్లి మే11:** ప్రభుత్వ పాఠశాలను బలోపితం చేసే దిశలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని గరిడేపల్లి మండల విద్యాశాఖ అధికారి పానుగోత్ చత్రు నాయక్ అన్నారు శనివారం తెలంగాణ విద్యాశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఎడ్యుకేషన్ వీక్ కార్యక్రమాన్ని నిర్వహించే భాగంగా ఈనెల 11 వ తారీకు నుండి 17వ తారీకు వరకు ఘనంగా నిర్వహించబడుతున్నాయి మండల విద్యాశాఖ అధికారి పాను గోతు చత్రునాయక్ పేర్కొన్నారు, అందులో భాగంగా గరిడేపల్లి మండలం లో ప్రభుత్వ పాఠశాలలో విద్యా కార్యక్రమాలు ప్రజాప్రతినిధులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థుల బాలస్వామ్యంతో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారి పేర్కొన్నారు, కార్యక్రమాల వివరాలు మొదటి రోజు 11 వ తారీఖున పాఠశాల భవనాలు అదనపు తరగతి గదులు ల్యాబ్లు టాయిలెట్లు ప్రారంభోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది, సమ్మర్ క్యాంప్ 11 నుండి 25 తారీకు వరకు పిఎంఎస్ హెచ్ ఆర్ ఐ కేజీబీవీ పాఠశాలలో కోడింగ్ యోగ క్రీడలు కలలు వ్యక్తిగత వికాసం తదితరంశాలపై క్యాంపులు నిర్వహించబడతాయి రెండవ రోజు 12 తారీకు పదో తరగతి రిమీడియల్ క్యాంపు సప్లమెంటరీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ శిబిరాలను ఏర్పాటు, చేయబడుతున్నాయి మూడవరోజు 13వ తారీకు సర్పంచులు మరియు ప్రజా ప్రతినిధులు విద్యాభివృద్ధిపై వర్క్ షాపులు నిర్వహించడం జరుగుతున్నాయని వివరించార, నాలుగో రోజు 14 వ తారీకు బడిబాట మరియు పిటిఎం కార్యక్రమాల ద్వారా ఇంటింటి సమీక్ష తల్లిదండ్రుల సమావేశాలు మిడ్ డే మీల్స్ తదితర విషయాలపై చర్చలు చేస్తామన్నారు ఐదవ రోజు 15వ తారీకు లైబ్రరీ హాట్ ఆఫ్ నాలెడ్జి కార్యక్రమాల్లో పుస్తక ప్రదర్శనలు బుక్ టాక్స్ డిజిటల్ టాక్స్ ప్రారంభం జరుగుతున్నాయని అన్నారు, ఆరవ రోజు 16 తారీకు కళావిభవం పేరుతో ఆర్ట్ క్యాఫ్ట్ కల్చరల్ డే కార్యక్రమాన్ని జానపద కళలు సంగీతం పెయింటింగ్ ప్రదర్శన నిర్వహించబడుతుందని అన్నారు, ఏడవ రోజు 17 తారీకు విద్యా విజయోత్సవాలు కార్యక్రమాలు పదో తరగతి మరియు ఇంటర్ స్టోర్ స్టాప్స్ సన్మానాలు జరుగుతున్నాయని అన్నారు అదేవిధంగా శిథిలావస్థలో ఉన్న అదనపు తరగతులన్నీ వెంటనే మూసివేసి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విద్యాశాఖ అధికారి చత్రు నాయక్ పేర్కొన్నారు

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**అధికారులకు అదనపు కలెక్టర్ల ఆదేశం - బాధితుల నమ్మకాన్ని నిలబెట్టాలి**

**జిల్లా కలెక్టరేట్‌లో 134 దరఖాస్తుల స్వీకరణ**



**మీడియా టుడే,?మేడ్చల్ జిల్లా ప్రతినిధి(మే 11):**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు ఏమాత్రం జాప్యం లేకుండా పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజావాణి'లో జిల్లా రెవెన్యూ అధికారి చంద్రావతితో కలిసి వారు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లావ్యాప్తంగా మొత్తం 134 దరఖాస్తులు అందాయి.

**అర్జీదారులకు వివరణ ఇవ్వాలి**

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ.. ప్రజలు ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి, తమ సమస్యలు తీరుతాయనే నమ్మకంతో కలెక్టరేట్‌కు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గుర్తు చేశారు. దరఖాస్తుల పరిశీలనలో నిర్లక్ష్యం వహించకూడదని, ఒకవేళ ఏదైనా అర్జీని తిరస్కరించాల్సి వస్తే అందుకు గల కారణాలను అర్జీదారులకు తప్పనిసరిగా వివరంగా తెలియజేయాలని సూచించారు.

**ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు..**

స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థా యిలో సమస్యలను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు ఊరట కలిగించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ జిల్లా పౌరసరపరాధికారి నిత్యానంద్

**మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 11:**



మెదక్ జిల్లాలో ధాన్యం కొనుగోలు ముమ్మరంగా సాగుతుందని. జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానంద్. సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద మాట్లాడుతూ..533 కొనుగోలు కేంద్రాల ద్వారాజిల్లాలో 19206 రైతుల నుండి 90 వేల 685 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని8326 మంది రైతులకు 96.42 కోట్లు అకౌంట్లో జమ చేసినట్లు వివరించారు. జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియ వేగం పుంజుకునేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు రవాణా సంబంధిత విషయాలలో ప్రణాళిక బద్దంగా వ్యవహరించి ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నట్లు తెలిపారు.

## చిలుకనగర్ ప్రభుత్వ పాఠశాల టాపర్లకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అభినందనలు

**పాఠశాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామన్న ఎమ్మెల్యే**

**ఉప్పల్, మే 6 (మీడియా టుడే ప్రతినిధి):**



చిలుకనగర్ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందించారు. మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శాలువాలతో సత్కరించి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల విజయానికి కృషి చేసిన ప్రిన్సిపాల్ అంజిరెడ్డి, ఉపాధ్యాయులను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి రాజీ ఉండదని, నూతన భవనం నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మాజీ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల ప్రత్యేక శ్రద్ధ వల్లే ఈ ఏడాది మెరుగైన ఫలితాలు వచ్చాయని పేర్కొన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చిలుకనగర్, బీరప్పగడ్డ డివిజన్లలో రూ.1.48 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**సీసీ రోడ్లు, డ్రైనేజ్, స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వెల్లడి**



**ఉప్పల్, మే 6 (మీడియా టుడే ప్రతినిధి):**

ఉప్పల్ నియోజకవర్గంలోని చిలుకనగర్, బీరప్పగడ్డ డివిజన్లలో రూ.1.48 కోట్ల వ్యయంతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. మాజీ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్‌తో కలిసి సీసీ రోడ్లు, స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పైప్‌లైన్లు, సీవరేజ్ లైన్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిలుకనగర్ డివిజన్ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ దశలవారీగా మౌలిక సదుపాయాల పనులు చేపడుతున్నామని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పైప్‌లైన్లు, వర్షపు నీటి పారుదల కోసం స్టార్మ్ వాటర్ డ్రెయిన్ ట్రంక్ లైన్లు, సీసీ రోడ్ల నిర్మాణం వేగంగా కొనసాగుతోందన్నారు. డివిజన్ అభివృద్ధికి మాజీ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నారని అభినందించారు. బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ బ్యాంక్ కాలనీలో ఆటోస్టాండ్ నుంచి ఫణి మెడికల్ షాప్ వరకు స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పైప్‌లైన్, ఆటోస్టాండ్ నుంచి వార్డు కార్యాలయం వరకు సీసీ రోడ్డు పనులు చేపడుతున్నామని తెలిపారు. సాయిరాం నగర్, కళ్యాణ్‌పురి కాలనీల్లో డ్రైనేజ్ పైప్‌లైన్ పనులను ఎమ్మెల్యే చొరవతో ప్రారంభించామని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ డివిజన్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, మహిళలు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు చేయడం లేదని రైతుల ధర్నా



**మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 11**

మెదక్ జిల్లా హవేలిఘనపూర్ కొనుగోలు కేంద్రానికి లారీల ను పంపించాలని మెదక్-బోధన్ రహదారిపై ట్రాక్టర్, ధాన్యం బస్తాను అడ్డుగా వేసి రైతులు ధర్నా చేపట్టారు... విషయం తెలుసుకున్న హవేలీఘన్పూర్ ఎస్సై ఎమ్మార్వో సింధు రేణుక సంఘటన స్థలానికి చేరుకోగా తూకం వేసిన ధాన్యం బస్తాలు కొనుగోలు కేంద్రాల్లో ఉంటున్నాయని. కొనుగోలు కేంద్రాల్లోని పడిగాపులు కాస్తున్నామని .లారీలు రావడంలేదని ఎమ్మార్వో సింధు రేణుకతో రైతులు వాగ్వాదానికి దిగారు... లారీలు పంపిస్తామని ఎమ్మార్వో రైతులకునచ్చచెప్పడంతో రైతులు ధర్నా విరమించారు ధర్నా కారణంగా అరగంట పాటు ట్రాఫిక్ స్తంభించింది..

# అక్రమ జంతు రవాణాపై కఠిన చర్యలు

**ఎస్పీ రోహిత్ రాజు -బక్రీద్ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు**

**- 5 చెక్‌పోస్టుల్లో 24 గంటల నిఘా..**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే11(మీడియా టుడే):**

బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతలను కట్టుదిట్టం చేసేందుకు అక్రమ జంతు రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. చట్టవిరుద్ధంగా జంతువులను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సోమవారం విడుదల చేసిన ప్రకటనలో హెచ్చరించారు. ఇతర శాఖల అధికారులతో సమన్వయంతో అక్రమ జంతు రవాణాను అరికట్టడానికి పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు చేపడుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పశువుల సంతలు,బక్రీద్ పండుగ దృష్ట్యా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల పనితీరు తదితర విషయాలపై అధికారులకు ఖచ్చితమైన ఆదేశాలను జారీ చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా చట్ట విరుద్ధంగా ఆవులు,దూడలను అక్రమంగా రవాణా చేసి,వధించడం పూర్తిగా నిషేధమని,అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాలు,జిల్లాల నుండి జంతువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు 02 అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులు,03అంతర్ జిల్లా చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి,మొత్తం 05 చెక్‌పోస్టుల వద్ద 24/7 నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**రవాణా సమయంలో చట్టాలు,నిబంధనలు పాటించాలి - ఎస్పీ.**

జంతువుల రవాణా సమయంలో సంబంధిత చట్టాలు,నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. చెల్లుబాటు అయ్యే పత్రాలు లేకుండా పశువులను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి రాజీ ఉండదని హెచ్చరించారు. అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని,వ్యక్తిగత దాడులు,గుంపులుగా దాడులు చేయడం కూడా శిక్షార్హమైన నేరాలని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు. ముఖ్యంగా యువత ఆవేశానికి లోనవకుండా బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని,మత పెద్దలు యువతకు శాంతి,సామరస్యాలపై అవగాహన కల్పించాలని సూచించారు.

**సోషల్ మీడియాలో విద్వేష ప్రచారాలపై హెచ్చరిక.**

సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్,ఫేస్‌బుక్ వంటి వాటిలో పశువుల అక్రమ రవాణాకు సంబంధించి విద్వేషాలను రెచ్చగొట్టేలా మార్ఫింగ్ ఫోటోలు,అసత్య ప్రచారాలు,ప్రేరేపిత పోస్టులు పెట్టినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందుకోసం జిల్లా పోలీస్ మీడియా మానిటరింగ్ సెల్ నిరంతర నిఘా ఉంచిందని తెలిపారు. ప్రజల్లో భయాందోళనలు కలిగించే రూమర్లు వ్యాప్తి చేసిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు పరస్పరం మతాలను గౌరవించుకుంటూ,శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు. జిల్లాలో శాంతి భద్రతలను కాపాడటానికి ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి

**డీఎస్పీ సతీష్ కుమార్ - 300 ఇళ్లలో సోదాలు**

**పత్రాలు లేని 72 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలు సీజ్.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే11(మీడియా టుడే):**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమం నిర్వహించారు. వనమా కాలనీ, తెలంగాణ నగర్, జయమ్మ కాలనీ, వికలాంగుల కాలనీల్లో మూడు గంటల పాటు కొనసాగిన ఈ కార్యక్రమంలో సుమారు 300 ఇళ్లలో సోదాలు చేపట్టారు. సరిగా పత్రాలు,నంబర్ ప్లేట్స్ లేని 72 ద్విచక్ర వాహనాలను,04 ఆటోలను,సీజ్ చేశారు. అనంతరం స్థానికులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి డిఎస్పీ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట,వ్యతిరేక,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. మట్కా,జూదం,కోడిపందాలు,బెట్టింగ్,గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైనదన్నారు. కొత్తగా ఎవరైనా వ్యక్తులు అద్దెకు వస్తే,ఇంటి యజమానులు వారి ఆధార్ కార్డు,చిరునామాలను సేకరించి పెట్టుకోవాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసాం ఁ.ఆపదలో దయల్ 100 కు ఫోన్ చేసి పోలీస్ సేవలను పొందాలని సూచించారు .సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నేరాల నియంత్రణ కొరకు తమ నివాస ప్రాంతాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర ́మంలో పాల్వంచ ఇన్స్పెక్టర్ సతీష్,పాల్వంచ టౌన్ ఎస్సైలు నాగరాజు,జీవన్,కళ్యాణి రూరల్ ఎస్సై సురేష్,ములకలపల్లి ఎస్సై మధు ప్రసాద్,బూర్గంపాడు ఎస్సై ప్రసాద్,సిబ్బంది తో పాటు,స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.



# సార్, యునాని హాస్పిటల్‌కు వైద్యులను పంపించారు




మహబూబ్‌నగర్. మే11(మీడియా టుడే):-

మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ యునాని వైద్యశాల మెడికల్ ఆఫీసర్ పోస్ట్ ఉన్న హైదరాబాద్ డిప్టేషన్ పై వెళ్లారు. గత రెండు సంవత్సరాల నుంచి పోస్టు ఖాళీగానే ఉంది. ఆయుష్మాన్ వైద్యంపై ప్రజలకు మక్కువ ఉన్న వైద్యం అందని పరిస్థితి నెలకొంది. అనునిత్యం రద్దీగా ఉండే యునానీ వైద్యశాల ఆరోగ్య కేంద్రంలో మెడిసిన్ ఇవ్వవలసిన అధికారులు అందుబాటులో ఉండరు. మెడిసిన్ కూడా కొరత పడింది. గత రెండు సంవత్సరాలుగా ఆయుష్మాన్ మందులను వాడుకుంటూ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకునే ప్రజలు డాక్టర్ మరియు మందుల కొరతతో యునాని వైద్యశాల వైపు రావడమే మర్చిపోతున్నారు. కావున జిల్లా వైద్యాధికారులు సకాలంలో స్పందించి యునాని వైద్యాధికారి పోస్టు పై అధికారులను పంపించి మెడిసిన్ అందుబాటులోకి వచ్చినట్లయితే యునాని వైద్యం మెరుగుపడుతుందని ప్రజలు కోరుతున్నారు. గతంలో సుజాత అనే మెడికల్ ఆఫీసర్ అందుబాటులో ఉండేవారు. అప్పుడు అనునిత్యం రద్దీగా ఉండే వైద్యంపై ప్రత్యేక చొరవ తీసుకొని ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి చికిత్సలు అందించేవారు. అప్పటి నుంచి ప్రజలకు ఇలానే వైద్యంపై మక్కువ చూపిస్తూ అనునిత్యం రద్దీగా ఉండేవారు. గత రెండు సంవత్సరాల నుంచి మెడికల్ పోస్ట్ ఖాళీగా ఉండడం తో జిల్లా అధికారుల వైఖరినికి రెండు సంవత్సరాల వైద్య పోస్ట్ కాలి పెట్టడం నిలువెత్తు నిదర్శనం అని ప్రజలు వాపోతున్నారు. వైద్యశాలలో మెడికల్ ఆఫీసర్ లేక కాంపౌండర్ ఏం చేయలేని పరిస్థితిలో రోజు రావడం. వచ్చిన రోగులకు పాత మందుల రిసిప్ట్ చూసి మందులు ఇవ్వడం తప్ప చేసేదేమీ లేకుండా పోయింది. కొత్తగా వచ్చిన రోగులకు మందులు ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. అనునిత్యం వైద్యం అందించే వైద్యులు అందుబాటులో లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. అందుకే తక్షణమే జిల్లా అధికారులు స్పందించి గండేడ్ మండలానికి మెడికల్ ఆఫీసర్ పంపించగలరని ప్రజలు కోరుతున్నారు

# చిలకేశ్వర గుట్టపై అభయాంజనేయ స్వామి జన్మదిన మహోత్సవాలు వైభవంగా నిర్వహణ

**ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్, మే 6 (మీడియా టుడే ప్రతినిధి):**

చిలకేశ్వర గుట్టపై వెలసిన అభయాంజనేయ స్వామి ఆలయంలో స్వామివారి జన్మదిన మహోత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఆలయ ధర్మకర్త గుడి స్వర్ణ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వేడుకలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలు నిర్వహించగా ఆలయం విద్యుద్దీపాలతో ప్రకాశవంతంగా అలరించింది. భజనలు, మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన ఉత్సవాలు భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించాయి. మహోత్సవాలకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జి రాగిడి లక్ష్మారెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో చిలుకనగర్ ప్రాంత ప్రజలు, మహిళలు, యువత, నాయకులు, అభయాంజనేయ సేవా సమితి సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం, ప్రసాద వితరణ నిర్వహించారు. "జై శ్రీరామ్.. జై హనుమాన్" నినాదాలతో ఆలయ పరిసరాలు మారుమోగాయి.



# హాలియా మున్సిపాలిటీ ద్వారా మూడు చలివేంద్ర కేంద్రాలను ప్రారంభించిన హాలియా మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి



**11.05.20226 హాలియా టౌన్ నల్లగొండ జిల్లా, మీడియా టుడే**

హాలియా మున్సిపాలిటీలో ఎండాకాలం దృశ్య హాలియా మున్సిపాలిటి ద్వారా 3 చలివేంద్రం కేంద్రాలను ప్రారంభం చేసిన హాలియా మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి,1.పేరూరు రోడ్డు నందు,2. సాగర్ రోడ్డు తారకరామ కాంప్లెక్స్ ముందర 3. హాలియా మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్‌చంద్రారెడ్డి మాట్లాడుతూ హాలియా మున్సిపాలిటీ రహదారుల వెంట నడిచే మరియు వాహనదారులు ఇట్టి చలివేంద్ర కేంద్రాలను వినియోగించుకోవాల్సిందిగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ మున్సిపల్ కమిషనర్ కే రవీందర్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ 6 వ వార్డు కౌన్సిలర్ బొంగరాల యేసురాజు ,2 వ కౌన్సిలర్ సలహాదారు నకిరేకంటి సైదులు,5 వ వార్డ్ కౌన్సిలర్ సలహాదారు చిట్టిపోలు కరుణాసాగర్, 8 వ వార్డు కౌన్సిలర్ సలహాదారు మజార్ మొయినుద్దీన్,12 వ వార్డు కౌన్సిలర్ సలహాదారు ఎడవల్లి రంజిత్, కో ఆప్షన్ సభ్యులు, ఎండి రషీద్, పుర ప్రజలు పాల్గొనడం జరిగింది.

# “బెల్ట్ షాపుల వెనుక బార్ సిండికేట్ గుట్టు రట్టు!

## మద్యం మాఫియాతో అబ్కారీ శాఖకు మైత్రి బంధమా?

## గోదాముల నుంచే బెల్ట్ షాపులకు మద్యం సరఫరా?

## మామూళ్ల మత్తులో అధికారులు...గల్లీల్లో మద్యం వరద!

**భద్రాద్రి కొత్తగూడెం : మే 11 మీడియా టుడే**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అక్రమ మద్యం దందా రోజురోజుకూ విస్తరిస్తూ బెల్ట్ షాపుల మాఫియా అధికార వ్యవస్థనే శాసిస్తున్నట్టుగా పరిస్థితులు మారిపోయాయి. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ బహిరంగంగానే మద్యం విక్రయాలు సాగుతున్నా అబ్కారీ శాఖ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలోని పలు ప్రాంతాల్లో బెల్ట్ షాపులు అడ్డగోలుగా పెరిగిపోతుండగా, వాటి వెనుక వైన్ షాపులు -- బార్ అండ్ రెస్టారెంట్ల సిండికేట్ వ్యవస్థ పనిచేస్తోందన్న ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా కొత్తగూడెం, పాల్వంచ ,సుజాతనగర్ మండలాలలోని గ్రామాలలో రాత్రింబవళ్లు మద్యం విక్రయాలు జరుగుతుండటం ప్రజలను కలవరపెడుతోంది.

**గోదాముల నుంచే బల్క్ సరఫరా?**

సాధారణంగా వైన్ షాపుల ద్వారా మాత్రమే రిటైల్ విక్రయాలు జరగాల్సి ఉండగా, ప్రస్తుతం గోదాముల నుంచే భారీ మొత్తాల్లో మద్యం బాటిళ్లు నేరుగా బెల్ట్ షాపుల నిర్వాహకులకు చేరుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కోసారి కార్లలో, ఆటోల్లో, ద్విచక్ర వాహనాల్లో కేసుల కొద్దీ మద్యం తరలింపులు జరుగుతున్నా ఎక్కడా తనిఖీలు కనిపించడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఈ వ్యవహారం మొత్తం అబ్కారీ శాఖలోని కొందరు అధికారుల కనుసన్నల్లోనే సాగుతోందన్న ప్రచారం బలంగా వినిపిస్తోంది. ప్రతి నెల వైన్ షాపులు, బార్‌ల నుంచి “ఫిక్స్‌డ్ సెటిల్‌మెంట్” పేరుతో భారీ మొత్తాలు చేతులు మారుతున్నాయనే విశ్వసనీయ సమాచారం బయటకు వస్తోంది.

**ఎంఆర్‌పీపై బహిరంగ దోపిడీ**

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మద్యం అమ్మకాలు జరగాల్సి ఉండగా, బెల్ట్ షాపుల్లో మాత్రం వినియోగదారులపై అదనపు భారం మోపుతున్నారు. రూ.180 ఎమ్మార్పీ ఉన్న బీరు బాటిల్‌ను ముందుగా సిండికేట్ సభ్యులు రూ.210కు బెల్ట్ షాపులకు అందజేసి, అక్కడి నుంచి రూ.250 వరకు విక్రయిస్తున్నట్లు సమాచారం. ఈ అదనపు వసూళ్ల ద్వారా ప్రతిరోజూ లక్షల రూపాయలు అక్రమంగా చేతులు మారుతున్నాయనే ప్రచారం జరుగుతోంది. “మందుబాబుల బలహీనతే మాఫియాకు బలంగా మారింది” అని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు.

**పట్టుబడిన మద్యం మళ్లీ మార్కెట్‌లోకేనా?**

ఇటీవల బెల్ట్ షాపులపై నిర్వహించిన దాడుల్లో స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళు



అధికారిక రికార్డుల్లో కనిపించకుండా మళ్లీ మార్కెట్‌లోకి చేరుతున్నాయన్న ఆరోపణలు సంచలనం రేపుతున్నాయి. ధ్వంసం చేయాల్సిన మద్యం ఎలా తిరిగి వైన్ షాపులకు చేరుతోందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కొంతమంది అధికారులు పట్టుబడిన మద్యం బాటిళ్లను తిరిగి ఎమ్మార్పీ ధరలకు విక్రయించి అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారన్న ప్రచారం జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది.

**బార్ సిండికేట్ కనుసన్నల్లో బెల్ట్ దందా?**

కొత్తగూడెంలోని కొందరు బార్ అండ్ రెస్టారెంట్ యజమానులే ఈ మొత్తం బెల్ట్ షాపుల వ్యవస్థకు ప్రధాన సూత్రధారులన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారే మద్యం సరఫరా నుంచి పంపిణీ వరకు నెట్‌వర్క్ నడిపిస్తూ కోట్ల రూపాయల అక్రమ వ్యాపారం చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. అక్రమ సంపాదనతో కార్లు, విలాసవంతమైన ఇళ్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారాల్లో పెట్టుబడులు పెడుతూ “మద్యం సామ్రాజ్యం” నిర్మించుకున్నారనే చర్చ సాగుతోంది.

**మహిళల ఆవేదన... యువత భవిష్యత్తు అంధకారం.**

గల్లీ గల్లీలో మద్యం అందుబాటులో ఉండటంతో యువత మత్తుకు బానిసవుతోందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజువారీ కూలీలు సంపాదించిన డబ్బంతా మద్యానికే ఖర్చవుతుండటంతో కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయని వాపోతున్నారు. పాఠశాలలు, దేవాలయాలు, నివాస ప్రాంతాల సమీపంలోనే బెల్ట్ షాపులు కొనసాగుతుండటంతో మహిళలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు.

**ఏసీబీ - విజిలెన్స్ దృష్టి సారించాలన్న డిమాండ్.**

జిల్లాలో సాగుతున్న ఈ అక్రమ మద్యం దందాపై వెంటనే విజిలెన్స్, ఏసీబీ అధికారులు దృష్టి సారించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. బెల్ట్ షాపులకు అండగా నిలుస్తున్న అధికారుల ఆస్తులపై విచారణ జరిపి అక్రమ సంపాదనను వెలికితీయాలని కోరుతున్నారు. “మద్యం మాఫియాపై ఉక్కుపాదం మోపకపోతే భవిష్యత్తులో పరిస్థితులు మరింత ప్రమాదకరంగా మారతాయి” అని ప్రజా సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

# ఆత్మవిశ్వాసంతో వైకల్యాన్ని జయించాలి

## జిల్లా కలెక్టర్ ఖుష్బు గుప్తా




**మహబూబ్‌నగర్. మే.11(మీడియా టుడే):-**

ఆత్మవిశ్వాసం ఉంటే వైకల్యాన్ని కూడా జయించవచ్చని జిల్లా కలెక్టర్ ఖుష్బు గుప్తా సోమవారం అన్నారు. మహబూబ్ నగర్ అర్బన్ భవిత కేంద్రంలో జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష అలింకో ఆధ్వర్యంలో జిల్లాలోని దివ్యాంగులకు వివిధ రకాల ఉపకారణాలు 172 మంది విద్యార్థులకు వీల్ చైర్స్, ట్రైసైకిల్స్ , రోలెటర్స్, సీపీ చైర్స్, వినికిడి యంత్రాలు, టి.ఎల్.ఎం. కిట్లు, బ్రెయిలీ కిట్లు, తదితరుల ఉపకారణాలను అందజేస్తు ప్రసంగించారు. వైకల్యం అనేది శరీరానికి తప్ప మేధస్సు కు కాదని,ఎంతోమంది వైకల్యం కలిగి ఉన్నప్పటికీ ఆత్మవిశ్వాసంతో అద్భుత విజయాలు సాధించారని గుర్తు చేశారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల తల్లిదండ్రులు వైకల్యం కలిగిన పిల్లలను ప్రోత్సహించి వారు కూడా సాదారణ పిల్లలవలే చదువుకునేలా చూడాలని అన్నారు. భవిత కేంద్రానికి వచ్చే ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ట్రాన్స్పోర్ట్ అలవెన్స్, సాధారణ పాఠశాలకు వచ్చే వైకల్యం కలిగిన బాలికలకు గర్ల్స్ స్టైఫండ్, ఇతరుల సహాయం తో బడికి వచ్చే వారికి ఎస్కార్ట్ అలవెన్స్, కంటిచూపు తక్కువగా ఉన్న విద్యార్థులకు రీడర్ అలవెన్స్ ఇచ్చి వారు కూడా చదువుకునేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని చెప్పారు. పూర్తిగా బడికి రాలేని వారికి ఇంటివద్దనే విద్య అందిస్తున్నట్లు చెప్పారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ఉచితంగా ఉపకారణాలను అందిస్తూ వారిని రోజు వారి కార్యక్రమాలు చేసుకునేలా ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఉపకారణాలను సరిగ్గా వాడాలని సూచించారు. భవిత కేంద్రానికి వచ్చే విద్యార్థులకు ప్రత్యేకంగా సదరం క్యాంపులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సదరం సర్టిఫికెట్ రినివల్ ఉన్నవారు వెంటనే చేసుకోవాలని లేకుంటే ప్రభుత్వ పథకాలు ఆగిపోతాయని తెలిపారు. భవిత కేంద్రాల్లో నిర్వహిస్తున్న ఫిజియో తెరపి ద్వారా వైకల్యం నయం చేసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా విద్యా శాఖధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలను భవిత కేంద్రాలకు క్రమం తప్ప కుండా పంపాలని అన్నారు. దివ్యంగా విద్యార్థులను ప్రోత్సహిస్తే సాధారణ పిల్లల వలే అన్ని రంగాల్లో రానిస్తారని తెలిపారు. వారిపై వివక్ష చూపరాదనీ తల్లిదండ్రులకు సూచించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, మరియు వారి తల్లిదండ్రులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకొని లబ్ధి పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత,జిల్లా విలీన విద్య సమన్వయ కర్త సి.ఎం .ఓ సుధాకర్ రెడ్డి, అకాడమిక్ మానిటరింగ్ అధికారి దుంకుడు శ్రీనివాస్,మహబూబ్ నగర్ అర్బన్ మండల విద్యాధికారి లక్ష్మీణ్ సింగ్,వెంకటేశ్వర కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి,ప్రత్యేక ఉపాధ్యాయులు శ్రీనివాసులు,రఘుబాబు,శివశంకర్, మైబన్న,నందన్, మాన్యమయ్య, సంగీత, విజయలక్ష్మి, సునీత,అనురాధ మరియు ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాజకీయ విలువలను మరిచిన పాలకులు

## ప్రజా సంక్షేమం పేరుతో అవినీతి అక్రమాలు -ఓంకార్ ఆశయ సాధనకై పోరాడుదాం

## ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

**వరంగల్ జిల్లా బ్యూరో మే 11,మీడియా టుడే.**

రాజకీయ విలువలను విస్మరించి ప్రజా సంక్షేమం పేరుతో అవినీతి అక్రమాలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాలన కొనసాగిస్తున్నారని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. ఓంకార్ ఆశయ సాధనతో ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆ దిశలో కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నర్సంపేట లోని ఓంకార్ భవన్ లో పార్టీ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గాదగోని రవి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం పేరుతో హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చి లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి ఆచరణలో హామీలను అమలు చేయకుండా తమ ఇష్టానుసారంగా పాలన కొనసాగిస్తూ అవినీతిని అక్రమాలను పెంచి పోషిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడుతున్న కనీస అవసరాలు తీరక పేద మధ్యతరగతి ప్రజలు పెరిగిన ధరలతో అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని మరోవైపు పండించిన పంటలకు కనీసం మద్దతు ధర రాక రైతులు నిండా మునుగుతున్నారని ఇలాంటి పరిస్థితుల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి నీతిగా నిజాయితీగా ప్రజల పక్షాన పోరాడి కష్టజీవుల రాజ్యం కోసం పరితపించి జీవితాన్ని సర్వస్వం ధారపోసి అశువులు బాసిన అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ అడుగుజాడల్లో ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయడమే కష్టజీవుల రాజ్యానికి మార్గం సులువు అవుతుందని అందులో భాగంగానే ఓంకార్ గారి ఆదర్శ లను త్యాగాలను నెమరు




వేసుకునేందుకు ఆయన శతజయంతి వార్షికోత్సవ కార్యక్రమాలను సంవత్సరం మొత్తం నిర్వహించినట్లు చివరగా ముగింపు బహిరంగ సభను ఈనెల 12న నర్సంపేట సిటిజన్ క్లబ్ ఆవరణలలో నిర్వహిస్తున్నట్లు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కన్నం వెంకన్న రాష్ట్ర కమిటీ సభ్యులు వంగల రాగసుధ డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ఏఐఎఫ్డిఎస్ జిల్లా అధ్యక్షుడు జన్ను రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కోదండ రాముడికి వెండి పాదుకలు

**రాయికల్-మీడియా టుడే-మే 11:**



రాయికల్ మండలం అయోధ్య ఉప్పుమడుగు శ్రీ కోదండ రాముడికి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తిశేషులు సాగి రాజేశ్వరరావు-ఆండాలమ్మల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు సోమవారం వెండి పాదుకలు అందజేశారు. ఇట్టి పాదుకలను హనుమాన్ దేవాలయం నుండి మంగళ హారతులతో ఎదుర్కొని ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాలయానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు జీవన్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆదిత్య, కోశాధికారి సురేష్, ప్రధానకార్యదర్శి రవీందర్, కార్యదర్శి గంగామల్లు, అయోధ్య-ఉప్పు మడుగు సర్పంచులు సిరిపురం లక్ష్మి, కొత్తకొండ రోజా, ఉపసర్పంచులు తాలూక రాజేశం, అల్లపు గంగాధర్, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

**రాయికల్-మీడియా టుడే-మే 11:**




రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో మెడల్స్ సాధించి త్వరలో మధ్యప్రదేశ్ లో జరిగే జాతీయ స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రావు తెలిపారు. ఈ నెల 9,10తేదీలలో రంగారెడ్డిలో జరిగిన రాష్ట్రస్థాయిలో కిక్ బాక్సింగ్ పోటీలలో పాయింట్ ఫైట్ విభాగంలో బి.రుత్విక్ గోల్డ్ మెడల్, ఎం.హర్షవర్ధన్ బ్రాంజ్ మెడల్ సాధించారు. పాయింట్ ఫైట్ విభాగంలో ఆర్ అక్షయ్ గోల్డ్ మెడల్, జి మనోజ్, పి కృష్ణ సిల్వర్ మెడల్ సాధించారు. ఈ విద్యార్థులు జూన్ 17న మధ్యప్రదేశ్ లో జరిగే నేషనల్ లెవెల్ కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ తిరుపతి రావు, ప్రిన్సిపల్ వేణుగోపాల రావు, కోచ్ సంతోష్ తదితరులు అభినందించారు.

# వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

**రాయికల్-మీడియా టుడే-మే 11:**




రాయికల్ మండలం ఇటిక్యాల పిఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ లో సోమవారం ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సోమవారం నుంచి ఈ నెల 25వరకు శిక్షణ శిబిరం నిర్వహించబడునని... విద్యార్థులు శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, ఏఏపిసి చైర్ పర్సన్ వనిత, ప్రిన్సిపాల్ పూదరి నర్సయ్య, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కల సాకారం చేస్తాం

**రాయికల్-మీడియా టుడే-మే 11:**



ఇందిరమ్మ ఇండ్లతో సొంతింటి కల సాకారం చేస్తామని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలం ధర్మాజీపేట గాంధీ తండాకు చెందిన గుగ్లవత్ చాందిని రెడ్డి, ఉప్పుమడుగు గ్రామానికి చెందిన పల్లికొండ నర్సమ్మ శంకర్ ల ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించి చీర కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి సొంతింటి కల సాకారం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి, సర్పంచ్ ప్రసాద్, మల్లేష్, గంగారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్రావు, ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, మాజీ ఎంపీపీ సంధ్యారాణి, సీనియర్ నాయకులు సామల్ల వేణు, రమేష్, హరీష్, చంద్రశేఖర్, సురేందర్ నాయక్, వెంకటేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ విండో చైర్మన్‌గా బగ్గారి నరసింహా రెడ్డి బాధ్యతల స్వీకారం

**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి మే 11**





చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సింగిల్ విండో) చైర్మన్‌గా బగ్గారి నరసింహా రెడ్డి మరోసారి బాధ్యతలు స్వీకరించారు. సింగిల్ విండో సీఈఓ నాగరాజు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకుని సోమవారం ఉదయం కార్యాలయంలో అధికారికంగా పదవీ బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన పాలకవర్గాల నియామకం పూర్తయ్యే వరకు ప్రస్తుత పాలకవర్గాలనే కొనసాగించాలని హైకోర్టు ఇటీవల తీర్పు వెలువరించిన నేపథ్యంలో ఈ బాధ్యతల స్వీకారం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో రైతులు, సహకార సంఘ సభ్యులు, నాయకులు, అభిమానుల సమక్షంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన బగ్గారి నరసింహా రెడ్డి.. రైతు సంక్షేమం, సహకార వ్యవస్థ బలోపేతం తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గత పాలకవర్గ హయాంలో రైతుల సహకారంతో ప్యాక్స్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని తెలిపారు. రైతులకు అవసరమైన రుణాలు, ఎరువులు, విత్తనాలు సమయానికి అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పాలకవర్గ సభ్యుల సమిష్టి సహకారంతో విజయవంతంగా అమలు చేస్తామని, సహకార సంఘాన్ని రైతులకు మరింత చేరువ చేసే దిశగా పనిచేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన రైతులు, సహకార సంఘ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103

# విద్యా వారోత్సవాలు ప్రారంభం

**ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా వారంరోజుల ప్రత్యేక కార్యక్రమాలు.**

**లైబ్రరీ ఉన్నతీకరణ, పోటీ పరీక్షల కోచింగ్ కార్యక్రమాలకు శ్రీకారం.**



**భద్రాచలం,మే 11( మీడియా టుడే):** ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలంలో విద్యా వారోత్స వాలను ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. జాన్ మిల్టన్ తెలిపారు.సోమవారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో వారం రోజుల పాటు నిర్వహించనున్న వివిధ కార్యక్రమాలకు సంబంధించిన ప్రత్యేక బ్రోచర్‌ను ఆయన ఆవిష్కరించారు. మొదటి రోజు కార్యక్రమాల్లో భాగంగా లైబ్రరీ ఉన్నతీకరణ,ఏఈడిపి కోర్సుల ఎంపిక ప్రక్రియ, వివిధ పోటీ పరీక్షలపై కోచింగ్ కార్యక్రమాలను ప్రారంభించినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికపై మాట్లాడిన ప్రిన్సిపాల్, విద్యా వ్యవస్థ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు. ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి, పోటీ పరీక్షల శిక్షణ వంటి అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి దోహదపడతాయని అన్నారు.విద్యార్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపక బృందం, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి మండల టాపర్‌కు రవీంద్రభారతిలో ప్రతిభా అవార్డు అందజేత:-

**నడిగూడెం, మే 11(మీడియా టుడే):-**



నడిగూడెం మండలం సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బొమ్మిడి మైథిలి ఇటీవల పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మండల స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించారు.ఈ సందర్భంగా సోమవారం రవీంద్రభారతిలో బీసీటీఏ తెలంగాణ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాపూలే ప్రతిభా పురస్కారం ప్రదానం చేశారు. అలాగే పాఠశాల గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులు డ్రా ఉపేందర్ ను శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య,ఎంపీ మల్లు రవి, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వారోత్సవాలు ప్రారంభం

**నడిగూడెం, మే 11(మీడియా టుడే):-**



సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం లో విద్యా వారోత్సవాల్లో భాగంగా ఈరోజు వల్లాపురం గ్రామంలో మండల విద్యాధికారి వనం సత్యనారాయణ బడిబాట కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరిగి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేరాలని వాటిలో నాణ్యమైన భోజనమును చదువును బోధిస్తున్నారు మరియు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, దుస్తులు, ఇస్తున్నారని కంప్యూటర్ విద్య ఐ ఎఫ్ పి ప్యా నల్స్ తో డిజిటల్ తరగతులు బోధిస్తున్నారు కావున గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసి నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి శంకర్ సుబ్బారావు రాజశేఖర్ శ్రీ లక్ష్మీ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.మరియు మండలంలోని అన్ని గ్రామాలలో ప్రాథమిక జిల్లా పరిషత్ పాఠశాలల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యా వారోత్సవాల్లో పాల్గొని ప్రజలను కలిసి ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థిని విద్యార్థులను పంపించాలని ప్రచారం చేశారు

## దివ్యాంగుడికి బ్యాటరీ వీల్ చైర్ అందజేసిన కలెక్టర్ అంకిత్.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే11(మీడియా టుడే):** జిల్లా సమీకృత కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్ దివ్యాంగుడికి బ్యాటరీ వీల్ చైర్ అందజేశారు .టీజీఓబీఎంఎంఎస్ వెబ్‌సైట్ ద్వారా దివ్యాంగుల సహాయ ఉపకరణాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని జిల్లా సెలెక్షన్ కమిటీ ద్వారా ఎంపికైన బూర్గంపాడు మండలం రెడ్డిపాలెం గ్రామానికి చెందిన చిలకాల నరేష్‌కు బ్యాటరీ వీల్ చైర్‌ను కలెక్టర్ అందించారు.ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్ డి. వేణుగోపాల్, జిల్లా సంక్షేమ అధికారిణి జె.ఎమ్. స్వర్ణలత లెనీనా తదితరులు పాల్గొన్నారు.

# అద్దె బస్సు డ్రైవర్ హఠాత్తు మరణం

**మహబూబ్‌నగర్. మే11(మీడియా టుడే):**



మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోని దోమ వెంకటరెడ్డి దాదాపు (48) ఆర్టీసీ అద్దె బస్సుల డ్రైవర్గా పనిచేస్తూ ఆదివారం రాత్రి హఠాత్ మరణం చెందారు. దానితో గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. అందరితో కలిసి మెలిసి ఉండే ఆయన మృతి చెందడంతో గ్రామంలో ఒక్కసారి విషాదం చోటుచేసుకుంది.విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఆర్మూర్ లో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 11:**

ఆర్మూర్ పట్టణంలో పోలీస్ స్టేషన్ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఆర్మూర్ టౌన్ లో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ ఎన్ఫోర్స్మెంట్ నిర్వహించి డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన నలుగురు వ్యక్తులకు కోర్టులో హాజరు పరచగా నలుగురికి ఒక్కొక్కరికి పదివేల చొప్పున 40 వేల రూపాయలు జరిమానా జెఎఫ్ సి ఎం మేజిస్ట్రేట్ సరళ రాణి విధించినారు. 1. వాహనదారులు తమ వాహనాలకు మద్యం సేవించి వాహనాలు నడపరాదు 2. వాహనదారులకు మోటార్ వెహికల్ నూతన చట్ట ప్రకారం భారీగా జరిమాణాలు అదేవిధంగా జైలుశిక్షల పెంచారు. 3. వాహనాల యొక్క ధ్రువపత్రాలు తమ దగ్గర ఉంచుకోవాలని ఆర్మూర్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపారు.

# బండి సంజయ్ కుమారుడి వ్యవహారంపై బీజేపీ స్పందించాలి

## డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క



**ఆసిఫాబాద్ మీడియా టుడే (మే11)** దేశం కోసం, ధర్మం కోసం అంటూ పెద్ద పెద్ద మాటలు చెప్పే బీజేపీ నాయకులు... కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథపై వచ్చిన ఆరోపణల విషయంలో ఎందుకు మౌనం పాటిస్తున్నారని కుమురంభీమ్ ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ప్రశ్నించారు.డీసీసీ కార్యాలయంలో సోమవారం మీడియాతో మాట్లాడిన ఆమె...బండి సంజయ్ కుమారుడు ఒక మైనర్ బాలికను స్నేహం పేరుతో పలుమార్లు ఫామ్ హౌస్‌కు రప్పించుకొని, కూల్‌డ్రింక్స్‌లో మత్తు పదార్థాలు కలిపి అత్యాచారానికి పాల్పడ్డారనే ఆరోపణలు అత్యంత తీవ్రమైనవని అన్నారు. ఇలాంటి ఘటనపై బీజేపీ నాయకత్వం ఇంకా స్పందించకపోవడం దురదృష్టకరమని విమర్శించారు.హిందూ బాలికకు అన్యాయం జరిగినప్పటికీ బీజేపీ నాయకులు మౌనం పాటించడం ఏమి సూచిస్తోందని ప్రశ్నించిన సుగుణక్క.. కంచే చేను మేసిన చందంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ కుమారుడు ఈ విధంగా ఆరోపణలు ఎదుర్కొంటుండటం బాధాకరమన్నారు. ఈ వ్యవహారంలో బండి సంజయ్ నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.బీజేపీ పార్టీకి, కేంద్ర ప్రభుత్వానికి సమాజం పట్ల బాధ్యత ఉంటే వెంటనే బండి సంజయ్‌ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కోరారు. అలాగే బండి సంజయ్‌కు నీతి, నిజాయితీ ఉంటే కేసు విచారణ పూర్తయ్యే వరకు ఎంపీ, మంత్రి పదవులకు రాజీనామా చేసి విచారణ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా సహ కరించాలని సూచించారు.దేశం కోసం, ధర్మం కోసం రాజకీయాలు చేస్తున్నామని చెప్పుకునే బీజేపీ నాయకులు... ఈ ఘటనలో తమ వైఖరిని స్పష్టంగా వెల్లడించాలని సుగుణక్క డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డీసీసీ వైస్ ప్రెసిడెంట్ లు ఉబెద్ బిన్ యాహియా (తారిఖ్ )కాట్కార్ భీమ్ రావ్, ప్రధాన కార్యదర్శి బుద్దే విజయ్ కుమార్, మాజీ ఎంపీటీసీ సిడాం తిరుపతి, ప్యాక్స్ డైరెక్టర్ దుర్గే కాంతారావు, కాంగ్రెస్ నాయకులు సుజాయిత్ ఖాన్, షేక్ మహమ్మద్, అదే దిలీప్, మనే సంతోష్ కుమార్, సోనులే రమేష్,బొమ్మకంటి కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్యూమరేటర్లకు ప్రజల సహకరించాలి

**తాహసిల్దార్ సూరయ్య - జనగణన సర్వేను ప్రారంభించిన : సర్పంచ్ దున్నా శ్రీనివాస్**

**నడిగూడెం, మే 11(మీడియా టుడే)**




కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న 2027 జనాభా లెక్కలో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా ఈ నెల 11 నుండి జూన్ 9వ వరకు మొదటి విడతలో చేపడుతున్న ఇంటింటి సర్వేకు ప్రజలు సహకరించాలని తహసిల్దార్ సోమపంగ సూరయ్య కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 51 మంది ఎన్యూమరేటర్లు,9 మంది సూపర్వైజర్లు విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సోమవారం నడిగూడెం మండల కేంద్రంలో ఎన్యూమా రేటర్లు చేపట్టిన జనగణన సర్వేను గ్రామ సర్పంచి దున్నా శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ మండల కేంద్రంలో ఆరుగురు ఎన్యూమారే టర్లు, ఒక సూపర్వైజర్ విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసినవారు వచ్చిన ఎన్యూమరేటర్ కు తమ ఐడి నెంబర్ తెలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఉపసర్పంచ్ ఎలుగూరి నాగరాజు,వార్డ్ వార్డు సభ్యులు దున్న లింగయ్య, కాసాని మాధవి గోపీనాథ్, షేక్ నాజీయా రియాజ్, జిపిఓ కోటయ్య, సూపర్వైజర్ ఉపేందర్ , ఎన్యూమరేటర్లు తదితరులు పాల్గొన్నారు

# బండి సంజయ్ కొడుకుపై లుక్ అవుట్ నోటీసులు,రివార్డు ప్రకటించాలి

**అమిత్ షా, మోడీతో మాట్లాడి బండి సంజయ్ ను భర్తరఫ్ చేయాలి**

**ముఖ్యమంత్రి,హోం మంత్రిగా రేవంత్ రెడ్డి అట్టర్ ఫ్లాప్**

**బండి సంజయ్ ఎ2,సంగప్ప ఎ3 గా ఎఫ్ఐఆర్ లో యాడ్ చేయాలి**



**ఆసిఫాబాద్ (మీడియా టుడే) మే11**

డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,బిఆర్ఎస్.కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కొడుకుపై లుక్ అవుట్ నోటీసులు జారీ చేయాలని, అవసరమైతే అన్ని విమానాశ్రయాలు,నౌకాశ్రయాలకు నోటీసులు పంపాలని సాయి భగీరథ్ ఎక్కడ కనిపించినా అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకోవాలని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. సాయి భగీరథ్ ఆచూకీ తెలిపిన వారికి బహుమతి ఇస్తామని తెలుపుతూ,సైబరాబాద్ పోలీసులు రివార్డు ప్రకటించాలన్నారు. సాయి భగీరథ్ పై కేసు నమోదై మూడు రోజులు గడుస్తున్నా ఇంకా ఎందుకు అరెస్ట్ చేయలేదని నిలదీశారు.బాధిత కుటుంబాన్ని బెదిరించి,కేసు వాపస్ తీసుకోవాలని భయపెట్టడానికి పోలీసులే కావాలని అరెస్ట్ చేయడం లేదని, నిందితునికే పోలీసులు సహకరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బాధిత అమ్మాయి తల్లి పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టడానికి వెళ్తే పేట్ బషీరాబాద్ పోలీసులు 5 గంటల పాటు ఎందుకు పట్టించుకోలేదు? బండి సాయి భగీరథ్ అమ్మాయిపై ఫిర్యాదు చేసిన 2 నిమిషాల్లోనే ఎలా ఎఫ్ఐఆర్ చేశారో పోలీసులు సమాధానం చెప్పాలి. నిర్లక్ష్యం వహించిన ఇన్స్పెక్టర్ ఎసిపిలను బాధ్యులైన పోలీసు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని రాష్ట్ర డిజిపిని కోరారు. పోలీసులు సాయి భగీరథ్ పై ఉద్దేశ్యపూర్వకంగా సెక్షన్ 11,12 ప్రకారం చిన్న చిన్న కేసులు నమోదైన,దు చేశారన్నారు.వాస్తవానికి సెక్షన్ 7,8 ప్రకారం అతనిపై కనీసం 20 ఏళ్ల జైలు శిక్ష పడేలా కేసులు పెట్టాలన్నారు. నిందితునిపై సెక్షన్ 6 ప్రకారం కూడా కేసు పెట్టాలన్నారు.సైబరాబాద్ పరిధిలో ఉన్న ఎస్ఓటి,టాస్క్ ఫోర్స్ పోలీసులు ఏం చేస్తున్నారని,నిందితున్ని ఎందుకు పట్టుకోవడంలేదన్నారు.బాలల హక్కుల కమీషన్,మానవ హక్కుల సంస్థలు స్పందించి రాష్ట్ర ఛీఫ్ సెక్రటరీ,రాష్ట్ర డిజిపిలకు లేఖలు రాసి నిందితుడిని అరెస్ట్ చేయించాలన్నారు. బండి సంజయ్ కూడా బాధిత కుటుంబాన్ని బెదిరించారని,ఆయన కేంద్ర హోం శాఖ మంత్రిగా ఉంటే కేసును ప్రభావితం చేస్తారని,బాధిత కుటుంబాన్ని బెదిరిస్తారని అందుకే దేశ హోం మంత్రి అమిత్ షా, ప్రధాని మోడీతో మాట్లాడి బండి సంజయ్ ని మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో వి6 రిపోర్టర్ గా పనిచేసి,ఇపుడు బిజెపి అధికార ప్రతినిధిగా ఉన్న సంగప్ప కూడా బాధితులను తీసుకొచ్చి బండి సంజయ్ తో కలిపించి బెదిరింపులకు పాల్పడ్డారన్నారు.అందుకే బండి సంజయ్ ఏ2, సంగప్ప ఏ3 గా ఎఫ్ఐఆర్ లో చేర్చాలన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్నటి ప్రధాని కార్యక్రమంలో బండి సంజయ్ తమ ప్రియ మిత్రుడని చెప్పుకున్నారని, అందుకే బండి సంజయ్ కొడుకును అరెస్ట్ చేయడం లేదన్నారు. హైదరాబాద్ లో మాజీ డిజిపి భార్యను హత్య చేసినా అడిగే నాధుడే లేదని,తెలంగాణలో శాంతి భద్రతలు ప్రమాదంలో ఉన్నాయన్నారు.రేవంత్ రెడ్డి హోం శాఖ మంత్రిగా ,ముఖ్యమంత్రిగా విఫలమయ్యారన్నారు. రేవంత్ రెడ్డి కింద లక్ష మంది పోలీసులు,క్లూస్ టీం,డాగ్ స్క్వాడ్ వంటివి ఉన్నాయని, ఘటన జరిగినప్పటి నుండి ఇప్పటివరకు ఎందుకు ఆధారాలు సేకరించలేదని,అత్యాచారానికి పాల్పడిన ప్రాంతాలను ఎందుకు విజిట్ చేయలేదని అడిగారు.బండి సంజయ్ కొడుకును కింద కోసం,రేవంత్ రెడ్డి అటెన్షన్ డైవర్షన్ లో భాగంగా ఫోన్ ట్యాపింగ్,ఫార్ములా ఈ రేస్ కేసులు బయటకు తీయాలని చూస్తున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై ఈడీ కేసులు,సిబిఐ కేసులు ఉన్నాయని కేంద్ర ప్రభుత్వానికి భయపడి ఒక మైనర్ అమ్మాయికి అన్యాయం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. గృహ లక్ష్మి, మహా లక్ష్మి పేరుతో పథకాలు పెట్టి మహిళల గురించి గొప్పలు చెప్పుకున్న కాంగ్రెస్ నాయకులు మైనర్ అమ్మాయికి ఎందుకు న్యాయం చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మంత్రులు,మహిళా నాయకురాల్లు ఎందుకు పోక్సో కేసు గురించి మాట్లాడడం లేదని ప్రశ్నించారు.శాంతి భద్రతలు రాష్ట్ర పరిధిలోకి వస్తాయని,బాధిత అమ్మాయికి న్యాయం చేయాల్సిన బాధ్యత రాష్ట్ర హోం మంత్రి రేవంత్ రెడ్డిపైనే ఉందన్నారు.కాంగ్రెస్ నాయకులు,సోషల్ మీడియా కార్యకర్తలు ఈ విషయం తెలుసుకోవాలన్నారు. బిజెపి సోషల్ మీడియాలో అమ్మాయి గురించి తప్పుడు ప్రచారం చేస్తూ,బాధిత కుటుంబం గురించి దుష్ప్రచారం చేస్తున్న వారిపై పోలీసులు ఎందుకు కేసులు పెట్టడం లేదని ప్రశ్నించారు. గతంలో జర్నలిస్ట్ రేవతిని అర్ధరాత్రి 2 గంటలకు అరెస్ట్ చేసినట్టు,క్రిశాంక్ పై 35 కేసులు పెట్టినట్టు బిజెపి కార్యకర్తలపై ఎందుకు పెట్టడం లేదన్నారు? సాయిభగీరథ్ పై బిఆర్ఎస్ పార్టీ నాయకులే కేసులు పెట్టించారని బిజెపి నాయకులు మాట్లాడడం విడ్డూరంగా ఉందని, నిందితుడు మైనర్ అమ్మాయిపై కరీంనగర్ 2 టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టిన తర్వాతనే మాకు తెలిసిందని స్పష్టం చేశారు. అసత్య ఆరోపణలు చేయడం మారాలని,వాట్సాప్ యూనివర్సిటీ తెలిపి చూపించకూడదని సూచించారు. బిజెపి అగ్రనాయకత్వం భేటీ బచావో అని చెప్పి, కేంద్ర మంత్రి బేటా బచావో అమలు చేస్తుందని విమర్శించారు. మైనర్ అమ్మాయిని వేధించిన మంత్రిని మోడీ తన పక్కన కూర్చోబెట్టుకున్నందుకు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. మహిళలకు మోడీ ఇచ్చే గౌరవం ఇదేనా అంటూ విమర్శించారు. బండి సంజయ్ నిన్నటి సభలో నేను ఎబివిపి,యువ మోర్చా, బిజెపిలో పని చేశానని కన్నీరు పెట్టుకుంటూ డ్రామాలు చేస్తున్నారని.. తన కుమారుడు ఎలాంటి తప్పు చేయకపోతే పోలీసులకు అప్పగించి విచారణకు సహకరించాలన్నారు. గత మూడు రోజులుగా పోలీసుల మౌనం అనేక అనుమానాలు కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మైనర్ అమ్మాయికి వ్యతిరేకంగా కుల సంఘాలు మాట్లాడడం,బండి సంజయ్ ని కాపాడుకుంటామనడం దారుణమన్నారు. అమ్మాయి కూడా బండి సంజయ్ సామాజిక వర్గానికి చెందిన అమ్మాయేనని, కుల సంఘాల నాయకులు అమ్మాయికి ఎందుకు అన్యాయం చేయాలని చూస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సామాజిక ఉద్యమకారులు మందకృష్ణ మాదిగ గారు,ఇతర ప్రజా సంఘాల నాయకులు యువత కూడా స్పందించి మైనర్ అమ్మాయికి న్యాయం జరిగేలా చూడాలని, పార్టీలకు రాజకీయాలకు అతీతంగా అమ్మాయికి న్యాయం చేయాలని పిలుపునిచ్చారు. కాగజ్ నగర్ లోని తమ నివాసం ప్రాణ హిత నిలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో మాట్లాడారు. మహిళా కన్వీనర్ లలిత,మాజీ సిర్పూర్ ఎంపిపి మాలతీ,మహిళా నాయకురాలు వరలక్ష్మి,కవిత తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ పై చర్యలేవి

**బీజేపీ తీరుపై డిసిసి అధ్యక్షులు నూతి ఫైర్**

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : దేశం కోసం ధర్మం కోసం అంటూ అనేక ప్రగల్బాలు పలికే బీజేపీ నాయకులు కేంద్ర హోమ్ శాఖ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ విషయంలో ఎందుకు స్పందించడం లేదని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మండిపడ్డారు. సోమవారం స్థానికంగా మాట్లాడుతూ...బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ ఒక మైనర్ బాలిక ను పలు సార్లు స్నేహం పేరుతో ఫామ్ హౌస్ కు రప్పించుకొని కూల్ డ్రింక్స్ లో మత్తు మందు కలిపి అత్యాచారానికి పాల్పడ్డ సంఘటనపై బీజేపీ ఇంకా ఎందుకు మౌనంగా ఉంది అని ప్రశ్నించారు. ఇక్కడ హిందు బాలికకు అన్యాయం చేసిన బండి భగీరత పై చర్యలు తీసుకోవడం లో బీజేపీ మౌనాన్ని ఏమనాలి అని అన్నారు. కంచే చేను మేసిన




చందంగా కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ కొడుకు బరితెగించి చేసిన ఈ వికృత క్రీడలో బండి సంజయ్ కు బాధ్యత లేదా అని అన్నారు. బీజేపీ పార్టీ కి, కేంద్ర ప్రభుత్వానికి సమాజం పట్ల బాధ్యత ఉంటే వెంటనే బండి సంజయ్ ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి అని డిమాండ్ చేశారు. బండి సంజయ్ కు నీతి, నిజాయితీ ఉంటే ఈ కేసు కొనసాగుతున్నంత కాలం ఆయన ఎంపీ,, మంత్రి పదవికి రాజీనామా చేసి కేసు విచారణ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగే విదంగా సహకరించాలి అని సవాల్ విసిరారు.బీజేపీ దేశం కోసం, ధర్మం కోసం చేసే రాజకీయాలు ఈ విషయంలో నిరూపించుకోవాలి అని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ భూములు కాపాడాలని. ఆర్డీవోకు

## వినతి పత్రం సమర్పించిన. సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ



**మునగాల మే 11 (మీడియా టుడే)**
మునగాల మండల పరిధిలోని నరసింహాపురం గ్రామ పంచాయతి సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ. కోదాడ ఆర్డీవో కార్యాలయంలో. నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా. ఆర్డీవో సూర్యనారాయణకు వినతి పత్రం సమర్పించినట్లు. సర్పంచ్ సత్యనారాయణ తెలిపారు తదుపరి ఆయన మాట్లాడుతూ గ్రామంలో గతంలో ఇందిరమ్మ ఇళ్ల స్థలాలకు కేటాయించిన భూమిలో గతంలో లబ్ధిదారులకు కేటాయించిన ప్లాట్లలో మిగిలిన ఖాళీ స్థలాన్ని. మరియు మిగిలిన ప్లాట్లను కొందరు ఆక్రమించుకొని అన్యాక్రాంతానికి పాల్పడుతున్నారని. కావున అట్టి భూమిని. సర్వే చేయించి హద్దు రాళ్లను ఏర్పాటు చేసి. కాపాడాలని. రాబోయే రోజుల్లో అర్హులైన వారికి. కనీసం ఇళ్ల స్థలాలు లేని వారికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఉపయోగించవచ్చని అలాగే గ్రామంలో ముస్లిం మతస్తులకు సంబంధించిన కబరస్తాన్ స్థలాన్ని కూడా సర్వే చేయించి హద్దురాళ్లను ఏర్పాటు చేసి ఆక్రమణకు గురికాకుండా కాపాడాలని. ఇదే విషయమై పలుమార్లు గతంలో సంబంధిత ఎమ్మార్వో కు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని. రెవెన్యూ అధికారుల. అలసత్వం అసమర్థత వల్లే. ఇలా యదేచ్ఛగా ఆక్రమణలకు. పాల్పడుతున్నారని. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అలసత్వం వీడి . త్వరితగతిన సమస్యను పరిష్కరించకపోతే తహసిల్దార్ కార్యాలయం ముందు దీక్ష చేస్తానని. అక్కడే ఉన్న తహసిల్దార్ ముందే. ఆర్డీవో సూర్యనారాయణ దృష్టికి తీసుకెళ్లినట్లు సత్యనారాయణ తెలిపారు. స్పందించిన ఆర్డిఓ త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు

# మొక్కజొన్న బస్తాలను గోడౌన్లకు తరలించేందుకుఅనుమతించాలి

**సమస్యపరిష్కరించకుంటేరైతులను సమీకరించి ఆందోళన ఉధృతం చేస్తాం**

**తెలంగాణ రైతు సంఘంరాష్ట్ర నాయకుడు - గుడవర్తినాగేశ్వరరావు హెచ్చరిక**



**నేలకొండపల్లి మే11 మీడియా టుడే**
నేలకొండపల్లి మండల పరిధిలోని మోటాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో కాంటాలు వేసిన బస్తాలను స్థానిక వ్యవసాయ మార్కెట్ గోడౌన్లకు తరలించేందుకు అధికారులు అనుమతించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోటాపురం కొనుగోలు కేంద్రంలో మొక్కజొన్నలను కాంటావేసి నెల రోజులకు పైగా గడుస్తున్నా గోడౌన్లకు తరలించడంలో అధికారులు, సంబంధిత నిర్వాహకులు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు. గత కొద్దిరోజులు క్రితం మండలంలో ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో నిర్వహించిన ప్రజాదర్బారులో సాక్షాత్తు రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కారం కాకపోవడం వారి అసమర్థకు అద్దం పడుతుందన్నారు. రైతాంగ సమస్యపై మంత్రికి చెప్పి వారం రోజులు గడుస్తున్న అధికారులు స్పందించకపోవడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రం నుండి స్థానిక వ్యవసాయ మార్కెట్ గోడౌన్లకు తరలించాలని చెప్పడంతో రైతులు తమ సొంత ట్రాక్టర్లతో పాటు అద్దెకు తెచ్చిన ట్రాక్టర్లతో తమ మొక్కజొన్న బస్తాలను స్థానిక వ్యవసాయ మార్కెట్ కు తరలించారన్నారు. కాంట వేసిన బస్తాలను మార్కెట్కు తీసుకొచ్చి నాలుగు రోజులు గడిచిన గోడౌన్ల లకు తరలించేందుకు అధికారులు ఎందుకు జాప్యం చేస్తున్నారంటూ ప్రశ్నించారు. వ్యవసాయ సీజన్ తరుముకొస్తున్న తరుణంలో కాంటాలు వేసిన బస్తాలతో ట్రాక్టర్లన్నీ వ్యవసాయ మార్కెట్లో రోజుల తరబడి నిలిచిపోయా యన్నారు. ట్రాక్టర్లతో దుక్కులు దున్నుకోలేక, అద్దెకు తెచ్చిన ట్రాక్టర్లతో కిరాయిలు భరించలేక రైతులు నరకం చూస్తున్నారన్నారు. ఆరుగాలం అనేక వ్యయ ప్రయాసల కోర్చి పంటలు సాగు చేసిన అమ్ముకునే సమయంలో కూడా ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రభుత్వం తక్షణమే స్పందించి కొనుగోలు కేంద్రాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, కాంటాలు వేసిన బస్తాలను తక్షణమే ఎగుమతి చేసి సంబంధిత గోడౌన్లకు తరలించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. స్పందించిన తహసిల్దార్ రామ్మోహన్రావు సోమవారం సాయంత్రం వరకు అధికారుల నుండి మొక్కజొన్న బస్తాలను గోడౌన్లకు తరలించేందుకు అనుమతించేలా చూస్తానని హామీ ఇచ్చారు. తహసిల్దారును కలిసిన వారిలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఇంటూరి అశోక్, రచ్చ నరసింహారావు, సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, నాయకులు మారుతి కొండలరావు, ఎడ్ల తిరుపతిరావు, దేగల వెంకటేశ్వరరావు, రాసాల నవీన్, పెద్దిరాజు నరసయ్య, గుగులోతు వీరు నాయక్ రైతులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్లోఇచ్చినసమస్యలను వెంటనే పరిష్కరించాలి

**సిపిఐ(ఎం)పాలేరుడివిజన్ కార్యదర్శి బండిరమేష్ డిమాండ్**



**నేలకొండపల్లి మే11 మీడియా టుడే**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రజాదర్బార్ లో పాలేరు డివిజన్ వ్యాప్తంగా వేలాది సంఖ్యలో ప్రజలు నుంచి దరఖాస్తుల రూపంలో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఇచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఐ(ఎం) పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో పార్టీ మండల కమిటీ సమావేశం పగిడికత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న ప్రజా సమస్యలను పరిష్కరించడంలో, ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. గత రెండేళ్ల క్రితం ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలనలో ప్రజల నుంచి వేలాది సంఖ్యలో దరఖాస్తులు ఇచ్చిన ఏ ఒక్కటి పరిష్కరించని ప్రభుత్వం నేడు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక, ప్రజాదర్బార్ అంటూ హడావుడి చేస్తూ సమస్యల నుండి ప్రజలను తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నిస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన రైతు రుణమాఫీని సంపూర్ణంగా అమలు చేయకపోగా వడ్లకు బోనస్ అంటూ ఒక్కసారి మురిపించి రైతులను పక్కదారి పట్టించిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పేరుతో పేదల సొంతింటి కల నెరవేరుస్తామంటూ ప్రగల్భాలు పలుకుతూ అనర్హులకు, పార్టీ కండువాలు కప్పుకున్న వారికే ఇండ్లు కేటాయిస్తూ నిజమైన లబ్ధిదారులకు మొండి చేయి చూపిస్తున్నారన్నారు. ధరణి మోసం అంటూ భూభారతి తెచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసింది శూన్యం అన్నారు. సిపిఐ(ఎం) తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనలు పోరాటాలతో రైతులు పండించిన ధాన్యం మొక్కజొన్న పంటలను అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన ప్రభుత్వం కొనుగోళ్లలో అధికారులు నిర్వాహకులు చేస్తున్న జాప్యంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పాలేరు డివిజన్ వ్యాప్తంగా ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలలో కాంటాలు వేసి నెల రోజులకు పైగా గడిచిన రవాణా చేయకపోవడంతో రైతులు అవస్థలు పడుతున్నారన్నారు. నేలకొండపల్లి మండలంలోని మోటాపురం మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో కాంటావేసిన బస్తాలను స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయానికి తరలించి నాలుగు రోజులు గడుస్తున్న గోడౌన్లలో నిలువు చేసుకునేందుకు సంబంధిత అధికారులు నేటికీ అనుమతించకపోవడంతో రైతులు తమ మొక్కజొన్న బస్తాల వద్ద పడికాపులు కాయలేక నరకం చూస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం స్పందించి కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన మొక్కజొన్న, ధాన్యం రాశులను తక్షణమే కాంటాలు వేయాలని, కాంటాలు వేసిన బస్తాలను ఎగుమతి చేసి సంబంధిత గోడౌన్లకు తరలించాలని డిమాండ్ చేశారు. ప్రజాదర్బార్ లో ప్రజలు ఇచ్చిన సమస్యలలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని, పెన్షన్లు, రేషన్ కార్డులు, నిరుద్యోగ భృతి, వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12 వేల రూపాయలు వంటి సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజలను చైతన్యవంతం చేసి ఉద్యమాలను ఉధృతం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, నాయకులు రచ్చ నరసింహారావు, బెల్లం లక్ష్మి, మారుతి కొండలరావు, దండా సూర్యనారాయణ, మందడపు మురళీకృష్ణ, యడ్ల తిరుపతిరావు, ఎరదేశి నరసింహారావు, దేగల వెంకటేశ్వరరావు, దుగ్గి నరసింహారావు, రాసాల నవీన్, పెద్దిరాజు నరసయ్య, బొడ్డు మధు, గుగులోతు వీరు నాయక్ పాల్గొన్నారు.

# పార్టీకికార్యకర్తలేప్రాణం

**క్షేత్రస్థాయిలో సీపీఐని బలోపేతం చేయాలి**

**ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరుకు సిద్ధం కావాలి**

**సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్నాటి భానుప్రసాద్ పిలుపు**



**నేలకొండపల్లి మే 11 మీడియా టుడే**
పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని, ప్రజా సమస్యలపై ఎర్రజెండా అండగా ఉంటుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్నాటి భానుప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం నేలకొండపల్లి మండల కేంద్రంలోని కర్నాటి కృష్ణయ్య భవనం లో జిల్లా సమితి సభ్యులు కనకబండి సీతారాములు అధ్యక్షతన నిర్వహించిన సీపీఐ మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల సామాన్యుడి బతుకు భారమైందని మండిపడ్డారు. పాలకుల వైఫల్యాలను ఎండగట్టడంలో కార్యకర్తలు చురుకైన పాత్ర పోషించాలని సూచించారు.పార్టీని గ్రామ గ్రామాన పటిష్టం చేయాలని, ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు నిత్యావసర ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటి అంశాలపై ప్రజలను చైతన్యపరిచి, వారి పక్షాన నిలబడి అధికారులను నిలదీయాలని పేర్కొన్నారు. శ్రమజీవుల హక్కుల కోసం, అణగారిన వర్గాల సంక్షేమం కోసం సీపీఐ ఎప్పుడూ ముందుంటుందని, రాబోయే రోజుల్లో పోరాట పంథాను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, జిల్లా సమితి సభ్యులు పాల్తియ శ్రీనివాసరావు, మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, మండల కార్యవర్గ సభ్యులు కర్నాటి నళిని రాణి, రాయల మాధవరావు, పాలపాటి అశోక్.మండల కౌన్సిల్ సభ్యులు బాలిన కృష్ణంరాజు, గూగులోతు వేంకటేశ్వరరావు, కాశబోయిన అయోధ్య,భూక్యా వేంకటేశ్వర్లు, అనంతు పుల్లయ్య, తేజవత్ రూప్లా తదితరులు పాల్గొన్నారు

# బండి భాగీరథను వెంటనే అరెస్టు చేయాలి

**ఆర్ ఎస్ ఆధ్వర్యం పెద్ద ఎత్తున తహసిల్ చౌరస్తా వద్ద ధర్నా**

**బండి సంజయ్ ని కేంద్ర మంత్రి పదవి నుంచి బర్త్ రఫ్ చేయాలి అని డిమాండ్ చేశారు**

**"ఫోక్సో కేసు లో24 గంటల్లోనే అరెస్టు చేయాలి కానీ మూడు రోజులైనా కూడా ఎందుకు అరెస్టు చేయలేదు**

**ముఖ్యమంత్రి దగ్గరే హోంశాఖ - మాజీ ఐపీఎస్ అధికారి భార్య హత్య కేసు ఇప్పటికీ పురోగతి లేదు**

**జగిత్యాల మీడియా టుడే- మే 11**
లి బండి భగీరథ్ వెంటనే అరెస్టు చేసి మైనర్ బాలికకు న్యాయం చేయాలని లేకుంటే బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, ఫోక్సో చట్టం కింద కేసు నమోదు అయినా ఇంకా ఎందుకు అరెస్టు చేయడం లేదని, గతంలో మాజీ ఐపీఎస్ అధికారి భారీ హత్య కేసు విషయంలో కూడా ఇప్పటికీ ఎలాంటి పురోగతి లేదని, బండి సంజయ్ వెంటనే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి పదవికి రాజీనామా చేయాలి, ముఖ్యమంత్రి వద్ద హోం శాఖ ఉంది శాంతి భద్రతలు పర్యవేక్షించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది.. బాధిత బాలిక కు బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు..ఈ కార్యక్రమం లో నాయకులు కౌన్సిలర్ లు దేవేందర్ నాయక్ సమల్లారాజశేఖర్, హరీష్,దుర్గయ్య,శీలం ప్రవీణ్,వెంకటేశ్వర రావు,ఐల్నేని ఆనంద్ రావు,గంగాధర్,అల్లల ఆనంద్ రావు,శ్రీరాములగంగాధర్,నరేష్ గౌడ్,నేహాల్,నక్క జీవన్,కిషోర్ ,నీలి ప్రతాప్,కచ్చు హరీష్,గుండా మధు,కమల్,వసీం,సావన్,రమేష్ ,సందీప్,సన్నిత్ రావు,హరీష్ కల్లూరి,భలేచందు, గంగారెడ్డి,కస్తూరి గంగాధర్,బొంగని పవన్,అజయ్,వంశీ,శశి,సాయిమరియు నాయకులు పాల్గొన్నారు



# ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు దళిత సంఘాల ఘన సన్మానం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే11(మీడియా టుడే):**
పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు దళిత సంఘాల ఆధ్వర్యంలో సోమవారం కొత్తగూడెం బూడిదగడ్డ బస్తీలో ఘన సన్మానం నిర్వహించారు. బెజ్జంకి సత్యనారాయణ నివాసంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు పూల బొకేలు, పట్టు శాలువాలతో సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు బెజ్జంకి సత్యనారాయణ, సముద్రాల గాయత్రి మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి అత్యున్నత ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అందిస్తున్న స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.10వ తరగతిలో మెరుగు భాస్కర్ కుమార్తె కృతిక 600 మార్కులకు 565 మార్కులు, ఇనగంటి వీరభద్రం కుమార్తె శ్రీనిజ 534 మార్కులు, కొమ్ము రాఘవయ్య కుమార్తె భువనేశ్వరి 491 మార్కులు సాధించగా, బెజ్జంకి సత్యనారాయణ కుమారుడు వర్షిక్ రుద్ర 347 మార్కులు సాధించారు.ప్రభుత్వ పాఠశాలల్లో కూడా నాణ్యమైన విద్య అందుతోందని, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంచుకోవాలని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సముద్రాల గాయత్రి, వీరభద్రం, ముంత మల్ల విగ్నేష్, బి. జయలక్ష్మి, శిరీష, లావణ్య, శివలక్ష్మి, ఇనగంటి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ టిఆర్ఎస్ నాయకులు ధర్నా అరెస్టు చేసిన పోలీసులు

**రోడ్డు వ్యవస్థను తొందరగా పూర్తి చేయండి**

**ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు**



**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి మే 11**
రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు ధర్నా చేపట్టారు. శంషాబాద్ నుండి షాబాద్ వరకు రోడ్డు వెడల్పు పనులు నిలిచిపోవడంతో స్థానికులకు ఇబ్బందులు కలుగుతున్నాయనే నేపంతో ధర్నా చేపట్టారు. గతంలో ఉన్న ప్రభుత్వం రోడ్డు వెడల్పు పనులకు నిధులు కేటాయిస్తే ఇప్పటి ప్రభుత్వం ఎందుకు చేపట్టడం లేదని ప్రశ్నించారు. శంషాబాద్ ఆర్టీసీ బస్ స్టాండ్ నుండి షాబాద్ వరకు వేస్తున్న రోడ్డుకు రెండు పక్కల రోడ్డు వెడల్పు పనులకోసం కూల్చివేతలు చేపట్టిన ఆధికారులు ఎందుకు అలసత్వం వహిస్తున్నారని అన్నారు. అర్ధాంతరంగా కూల్చివేతలు చేపట్టి వదిలేసిన రోడ్డుపై నుండి దుమ్ము, దూలితో స్థానికులు ఇబ్బందులు పడుతుంటే ఆధికారులు మాత్రం స్పందించడం లేదని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగడంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. బిఆర్ఎస్ నాయకులు చేపట్టిన ధర్నాతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఆందోళన చేస్తున్న బిఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు పిఎస్‌కు తరలించారు.


# ఉపాధి కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేసిన కొప్పునూర్ సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న

**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి మే 11**



చిన్నంబావి మండలం కొప్పునూర్ గ్రామంలో సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న ఉపాధిహామీ పథకం కూలీల దగ్గరకు వెళ్ళి జూరాల కాలువల వెంబడి ఉపాధి పనినీ పరిశీలించి వారికి కేటాయించిన దగ్గరనే పని చేస్తూ ఉండాలని అక్కడే ఉండి నాలుగు గంటల తర్వాత ఫోటో దిగిన వారికి మాత్రమే మరుసటిరోజు ఉపాధి కల్పిస్తామని చూచించారు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో సరైన నీళ్ళ వసతి సౌకర్యాలు కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్ కు సూచించారు. చేసిన పనికి డబ్బులు సకాలంలో వస్తున్నది లేనిది కూలీలను అడిగి తెలుసుకున్నారు ఎటువంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సర్పంచ్ చూచించారు ఉపాధి హామీ కూలీలందరికి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందజేసారు ఈ కార్యక్రమంలో వడ్డేమాన్ బిచ్చన్న. వడ్డేమాన్ సురేష్. హరిశ్చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వికసించిన మే పుష్పం



**మణుగూరు,మే 11( మీడియా టుడే):**
మణుగూరు పట్టణంలోని ఎక్సలెంట్ విద్యాసంస్థల అధినేత యూసఫ్ షరీఫ్ నివాస ఆవరణలో వికసించిన మే పుష్పం స్థానికులను విశేషంగా ఆకట్టుకుంటోంది. మండుతున్న ఎండల మధ్య ప్రకృతి అందాలను వెదజల్లుతున్న ఈ పుష్పం అందరి దృష్టిని తనవైపు తిప్పుకుంటోంది .వర్షాకాలం రాకకు సంకేతంగా భావించే ఈ మే ఫ్లవర్ ప్రతి ఏడాది ఈ సీజన్‌లో మాత్రమే వికసించడం ప్రత్యేకత. కొద్ది రోజుల పాటు మాత్రమే కనిపించే ఈ అరుదైన పుష్పం తన ఆకర్షణీయమైన రంగులతో పరిసరాలను మరింత ఆహ్లాదకరంగా మార్చింది.ప్రకృతి ప్రేమికులు, స్థానికులు ఈ అందాలను ఆస్వాదిస్తూ పుష్పాన్ని తిలకించేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఎండ తీవ్రతలోనూ ప్రకృతి తన అందాలను చాటుతుందనే భావనను ఈ మే పుష్పం మరోసారి గుర్తు చేస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు.

# నూతన ఎస్ఐ కురుమూర్తి కి ఘన స్వాగతం - కల్వకుర్తి సగర సంఘం ఆధ్వర్యంలో

**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి మే 11**



కల్వకుర్తి పట్టణంలో బదిలీపై కల్వకుర్తి ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కల్వకుర్తి సగర సంఘం ఆధ్వర్యంలో సోమవారం వారం కల్వకుర్తి ఎస్ఐ కురుమూర్తి నీ ఘనంగా సన్మానించి సగర భగీరథ మహర్షి మెమొంటును అందజేశారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ...శాంతి,భద్రతలకు భంగం కలగకుండా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి సగర సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కాంట్రాక్టర్లకు అన్యాయం చేస్తే సహించం

**జీవో నెంబర్ 17 వెంటనే రద్దు చేయాలి బీఆర్ఎస్ నాయకుడు భూక్య జంపన్న డిమాండ్**



**ములుగు జిల్లా బ్యూరో 11, మీడియా టుడే.**
రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 17 కారణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కాంట్రాక్టర్లకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, ఈ జీవోను తక్షణమే రద్దు చేయాలని బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకుడు భూక్య జంపన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్‌కు మెమోరాండం అందజేశారు.రాబోయే 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాలు మరియు వసతి గృహాల కాంట్రాక్టు వ్యవస్థలో తీసుకొచ్చిన మార్పులు సామాజిక వర్గాల కాంట్రాక్టర్లను పూర్తిగా దూరం చేసే విధంగా ఉన్నాయని ఆయన ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అమలులో ఉన్న పాత టెండర్ విధానాన్ని కొనసాగించాలని కోరారు.ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ.. టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి ఎస్సీలకు 18 శాతం, ఎస్టీలకు 12 శాతం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కాంట్రాక్టుల్లో కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను విస్మరించి పేద, వెనుకబడిన వర్గాల కాంట్రాక్టర్లను కక్షపూరితంగా లక్ష్యంగా చేసుకుంటున్నారని విమర్శించారు.గురుకులాలు, వసతి గృహాల్లో పనిచేసే ఎస్సీ, ఎస్టీ, బీసీ కాంట్రాక్టర్లు బిల్లులు ఆలస్యంగా వచ్చినా నష్టాలను భరిస్తూ విద్యార్థులకు సేవలు అందిస్తున్నారని తెలిపారు. అలాంటి వారిని పక్కనపెట్టి, సంపన్న వర్గాల వారికి అనుకూలంగా "ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్" పేరుతో కొత్త విధానాన్ని తీసుకురావడం వెనుక కుట్ర దాగి ఉందన్నారు.డిపిసి వ్యవస్థను పక్కనపెట్టి సిండికేట్ కాంట్రాక్టు వ్యవస్థను ప్రోత్సహించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించిన ఆయన, జీవో నెంబర్ 17ను వెంటనే రద్దు చేసి పాత టెండర్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఒకవేళ ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాలతో కలిసి దశలవారీగా ఆందోళనలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. పేద మరియు వెనుకబడిన వర్గాల కాంట్రాక్టర్లకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బరిగెలపల్లి సర్పంచ్ వీరబోయిన రాజేందర్, శ్రీనగర్ మాజీ సర్పంచ్ గుగులోత్ రామాల నాయక్, జాకారం ఉపసర్పంచ్ బొట్ల కార్తీక్, బీఆర్ఎస్ నాయకులు పార్థ్య కుమార్, స్వేరో నెట్వర్క్ జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల గణేష్, జిల్లా ఈసీ సభ్యులు పైడి, ఈర్ల కవిరాజ్, నేరెళ్ల శ్రీకాంత్, శ్రీరాముల శ్రీనివాస్, రాజబోయిన సాంబయ్య, దొంత రాకేష్, నరేందర్, శంకర్ నాయక్, వంశీ, బిక్షపతి, రామచందర్, ప్రశాంత్, మునుపాక రఘుపతి, ఆరేపల్లి శ్రావణ్ కుమార్, గడ్డం శ్యాంబాబు, బలుగూరి జయంత్, కలువాల మోక్షజ్ఞ, వినోద్ కుమార్, బాలాజీ, పశువుల కార్తీక్, రాజు యాదవ్, రాజు గంగపుత్ర, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103